ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నిషేదిక

(పన్నెండవ సమావేశము: ఇరవై నాల్గవ రోజు).

మంగళవారము, 22 మార్చి, 1994.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- క్వ. నెం. 9379.

(ప్రతిపక్ష సభ్యులు అందరూ తమస్థానాల నుంచి లేచి గందరగోళంగా మాట్లాడ సాగారు)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రోజుకో హత్య ప్రభుత్వానికి సిగ్గులేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర:- క్వొశ్చన్ అవర్ లేకుండా మనం ఏది అంటే అది మాట్లాడుకోవచ్చా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ప్రభుత్వం ఎక్కడికి దారి తీస్తుందని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- క్వొశ్చన్ అవర్ తరువాత అడగండి. ఏమైనా చెబుతారు. On thing I can tell. There shall be a Question Hour. Otherwise, I shall ask them to take action.

(అంతరాయం)

వివరణ నిమిత్తం కోరిన అంశం:
వాయిదా తీర్మాణం మూడ్ శాసనసభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఏమి క్వొశ్చన్ అవర్, శాంతి భద్రతలు లేకుండా?

* An asterisk before the name indicates confirmation by the Members.

You don't even understand the sentiments. I thought you will ask for Adjournment Motion. మీరు మాకు అనుమతి ఇచ్చి మూవ్ చేయమంటారు అనుకొన్నాను·

మిస్టర్ స్పీకర్:- మీరు ఇష్టం వచ్చినట్లు ఏది లేకుండా మంది మీద అభాపాలు మోపుతారు· మీరు దాని మీద ఏమి అన్నది, మిమ్మలను మాట్లాడమంటే అభాపాలేదు· మిమ్మలను మాట్లాడమనీ కాదు· మీరు ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చారు· అది ఏమైనది? క్వొశ్చన్ అవరీ తరువాత ఎలా చేస్తాను·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, వాస్తవ పరిస్థితులు గమనించి మీరు మూవ్ చేయమని అడుగుతారని అనుకొన్నాను· రాత్రి జి·టి·వి·లో కర్నూలు జిల్లా ఇంటర్వ్యూ వచ్చింది· మూస్తే వెంటనే ప్రభుత్వం రాజీనామా చేయాలి· వీళ్ళు భారతదేశంలో కాదు ప్రపంచ వ్యాప్తంగా కర్నూలు గురించి జి·టి·వి·లో వచ్చింది· మీరు ఎవర్నైనా చూశారో లేదో!

మిస్టర్ స్పీకర్:- తీవ్రమైన సమస్యగా ఇంకో రూపకంగా వస్తే ఎలా చేస్తాను· ఎడ్జెర్నమెంటు మోషన్ ఎలా చేయడంకన్నా·····

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా! రాత్రి జి·టి·వి·లో దారుణకాండ జరగడం రెండు సరిపోయినాయి ఈ ప్రభుత్వానికి·

(అంతరాయం)

అధ్యక్షా! I only appeal to all the Members of this House through you Sir, that unless and until we cross the barriers of the Parties.... రాజకీయ పార్టీలకు అతీతంగా, మనం మానవులుగా, బాధ్యతగల వ్యక్తులలాగా ఈసమస్యను చర్చించాల్సిన అవసరం ఉంది· I appeal to all the Members that let us forget the parties barriers to solve this case. It is a very serious crime. Let us all join and discuss this issue and condemn this issue. Let us not spare whoever it is.

Mr. Speaker:- If you want to discuss on the matter, tomorrow I will allow immediately under 304. మీరు 304 ఇవ్వండి లా అండ్ ఆర్డరు ప్రాబ్లమ్ ఉంటే రేపు ఎలా చేస్తాను· క్వొశ్చన్ అవర్ నడవకుండా మీరు, మమ్మలను చెప్పనీయండి అంటే క్వొశ్చన్ అవర్ ఏమి నడుస్తుంది· I may be wrong

in allowing this thing. Whatever it may be, I will not allow.

(అంతరాయం)

పత్రికల్లో వచ్చిన మాట వాస్తవం. నేను కూడా చూశాను.

శ్రీ ఎ. ధర్మారావు.- అధ్యక్షా! ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. దీని గురించి చర్చించవలసిన అవసరం ఉంది. మేము కూడా దానికి అంగీకరిస్తాము. తమరు తగిన రూపంలో దానికి అవకాశం ఇవ్వండి.

(ప్రతిపక్ష సభ్యులందరు లేచి "హత్యా రాజకీయాలు, నశించాలి" అని నినాదాలు చేసినారు)

Mr. Speaker:- How can you draw the attention? నొగ్గును చర్చకు దారితీయదు. శాసనసభలో నొగ్గును కాదండి. ఎవరు మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితి ఇప్పుడు అన్ని దిక్కుల మర్డరు అయితే అన్నిట్ని తీసుకొంటే బాగుండు మన ప్రభుత్వానికి.

(అంతరాయం)

మీరు ఏమి చేస్తున్నారు? ఎక్కడ మట్లాడనిస్తారు? మాట్లాడనిస్తే మర్డరు మీద ఏమి జరిగింది. చెప్పవచ్చు. మీరు ఎవర్నైనా సమస్యను సెటిల్ చేయకండి. కూర్చోండి. మర్డరు జరిగింది ఏమి లాభం. This is the way. How can you tolerate then? You have done a very wrong thing. It is very bad. మాట్లాడనీయండి అని మీరు మాట్లాడనీయండి అని వారు. అధ్వాన్నం చేశారు. This is a very bad affair in the Assembly.

(అంతరాయం)

(శ్రీ ఎం. నరసింహులు మొదట మైకు పట్టుకొని కొంత వరకు బ్రిజరే బెంచీలవైపు వచ్చి తరువాత పోడియం వైపుకు వచ్చి తదనంతరం తన స్థానం వైపుకు వెళ్ళారు).

మిస్టర్ స్పీకర్:- నరసింహులు వెళ్ళిన తీరు చూస్తూంటే కొట్ట వాడిలా ఉన్నారు. I have to name him.

వివరణ నిమిత్తం కోరిన అంశం: వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అక్కడ ఏమి జరిగిందో తెలియదు. ఇక్కడ మాత్రం చంపేటట్లు మంత్రి మీద తిరగబడుతున్నారు ఇది శాసనసభ. * * * ఇదేనా పద్ధతి.

మిస్టర్ స్పీకర్:- సరసింహులు అవిధంగా చేయడం మంచిదికాదు. ఎక్కడైనా జరిగిందా?

(అంతరాయం)

సరసింహులు మంచి పేరు సంపాదించుకొనే వ్యక్తి. మరి ఎందుకు అట్లా ఉన్నారు? నేను ఏదీ ఎలా చేయడంలేదు. నేను ఎవర్ని ఎలా చేయలేదు. 304 ఇస్తే రేపు ఎలా చేస్తాను అని చెప్పాను. This is very bad in the Assembly. Both sides are not allowing any person to talk.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! ఇక్కడికి వచ్చి కొడతాడట. అక్కడ నుంచి పరిగెత్తు కొస్తాడా. కొట్టమను, వచ్చి కొట్టమను. అసలు విషయం వెనుకకు పోతుంది. ఇది మంచి పద్ధతి కాదు. కాబట్టి వారికి ఉన్నటువంటి మనోవేదనను.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతామంటే నేను ఎవరినీ మాట్లాడనీయను.

ఉ. 8.40 శ్రీ కె. విద్యాధరరావు:- విద్యాధరరావు అంటున్నారని శ్రీ సమరసింహారెడ్డిగారు ఒక రిమార్కు పాస్ చేసారు.

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారికి పర్మిషను ఇస్తే మీరంతా కూర్చుంటారు. విద్యాధరరావుగారి నోటికి వచ్చినట్లు మాట్లాడితే నేను ఏమి అనకూడదా? మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ఇద్దరు అపోహలు చేసుకొని - మర్మరు ఎవరు చేసారో దేవునికెరుక, కానీ స్పీకరు మీదకు లేస్తారా మీరు. Am I responsible for your conflicts?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు నాకు అనుమతిసిచ్చారు.

---

* * * Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- అనుమతినిచ్చింది స్పీకరును అవోపాలకు దించేందుకా? మీరు ఏది మాట్లాడితే అది సత్యమా? మిరిద్దరు కలిసి అధ్యక్షా ఏమి చేస్తారు, అధ్యక్షా, ఏమి చేస్తారు అంటారు. అందరూ కలిసి బెటకుపోతే చప్పుడు కాకుండా కూర్చుంటాను. It is the way? దీనికి ఎవరు చెబుతారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:- మీరు చాల ప్రేమ సంపాదించినా ప్రజల ప్రేమ కావాలి. మనకు ఇది మంచిది కాదు. అసెంబ్లీలో మ్మెకు విరగగొట్టి మీరు చాలా హొరపాటు చేసారు. అసెంబ్లీలో మ్మెకు విరగగొట్టి ఆయనమీదకు వెళితే ఏమి అన్నట్లు. అక్కడ ఏమిటో కాని ఇక్కడ మీది కనిపిస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- దురదృష్టకరమ్మెన సంఘటన జరిగినప్పుడు మనమంతా కలిసి ఖండించవలసిన పరిస్థితి ఉంది. మీరు నాకు మ్మెకు ఇచ్చిన తరువాత మంత్రివర్యులు లేచి వీరికి చిత్తశుద్ధి లేదు, వీరు సొంగన్ను ఇస్తారు అని విమర్శించి హౌసులో అనవసరంగా సెంటిమెంట్ను రెయిజ్ చేయడం అనేది మంచిది కాదని మవనిచేస్తున్నాను. దయచేసి వారు కూర్చోవాలని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- I have already said, I will allow the same under 304. Again I am saying. దానికి ఎడ్జర్నమెంట్ మోషను కాదు. నేను ఎలా చేసినప్పుడు మీరు మాట్లాడాలి. 304 రేపు ఎలా చేస్తాను. అవసరం ఉంటే ఈవేళ ఎలా చేసేవాడిని – మీరు ఎలా చేయమంటే.

శ్రీ కె. విద్యాధరరావు:- మనుషులను ఊచకోత క్రింద కోసేసినా మీరు ఎలా చేయరు.

మిస్టర్ స్పీకర్:- 304 ఎలా చేస్తానని అన్నాను. నేను క్వశ్చన్ అవర్ను డేవియేట్ చేయదలచుకోలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, శాసనసభలో మేము మాట్లాడుతున్నామని మాకు, మా కుటుంబ సభ్యులకు ఈనాడు రక్షణ లేనప్పుడు – ఎడ్జర్నమెంట్ మోషను గురించి ఎంతో హుందాతనంగా హోం శాఖామాత్యులు అన్నారు. చర్చిద్దామని అన్నారు. అభ్యంతరాలు ఏమిటని అడుగుతున్నాను. ప్రభుత్వపరంగా – The concerned Minister has got up and also given his consent. Let us discuss. It isa very serious matter.

మిస్టర్ స్పీకర్:– దేని మీద చర్చిద్దామని అన్నారు?

Sri K. Vidyadhara Rao:– As per my appeal, for his response.... ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను· This is an incident where one and all has to condemn. We have to accross the barriers unite in hand and condemn this issue and take action against the culprits.

మిస్టర్ స్పీకర్:– మీరు మెల్లగా మాట్లాడాలి కాని అధ్యక్ష, అధ్యక్ష, ఏమిటి? Am I a Judge for both of you outside? I am a Judge for him. Inside it happened. It is a wrong on his part.

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు ఆవిధంగా అంటారు· నోగ్గన్ను ఇచ్చారని సెంటిమెంట్ను రెయిజ్ చేస్తూ ఒక మంత్రిగారు అడ్డు పడితే బాధ పడే విషయం కాదా? ఆయన (నరసింహులు) హౌసులోకి రాకూడదా? ఆయన తలీయ పతవకూడదా?

మిస్టర్ స్పీకర్:– అభ్యంతరానికి మ్మెకు విరగగొట్టి మీదకు ఉరికిరారు· మీరు చూస్తూ ఇది అభ్యంతరం అంటే· If you certify that I have no objection.

శ్రీ ఎమ్· నరసింహులు:– అధ్యక్ష····

శ్రీ కె· విద్యాధరరావు:– ఇదే సభలో మ్మెకులు విరిచి మనుషుల మీదకు విసిరారు·

మిస్టర్ స్పీకర్:– అందుకే విరిచి మీదకు వేయమని అంటున్నారా?

Sri K. Vidyadhara Rao:– Yo donot take steps. Not a single step towards that side. He got the right. He came to the Podium. బాధ సార్· ఇంత సీరియస్గా ఇది చర్చిస్తూ ఉంటే ఈ సభలో కేవలం నోగ్గన్ను అని రిమార్కు చేయడం వల్ల– The sentiments have been raised.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:–అధ్యక్ష·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరంతా కూర్చోండి. I will allow him also. మీరు క్వశ్చన్ అవర్‌ను ఎట్లాగ్నైనా పాడు చేస్తున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మీ అనుమతితో....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు నాకు అనుమతినిచ్చారు. వారికి ఎక్కడా అనుమతి ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్:- ఒకిరిని ఎలౌ చేసిన తరువాత ఇద్దరిని ఎలాగ ఎలౌ చేస్తాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నన్ను ఎలౌ చేసిన తరువాత మ్నెకు విరగగొట్టి, మనుషులను కొట్టడానికి వస్తున్నారు.

Mr. Speaker:- I have already said that he is on the wrong path.

శ్రీ కె. విద్యాధరరావు:- ఒక ప్రక్క అధికారులతో మనుషులను ఊచకోత కోస్తూ ఈనాడు తప్పుతోవ పట్టించడానికి నాటకం ఆడుతున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మిమ్ములను నేను మాట్లాడమనలేదు. మీరు ఇంకొకరిని మట్లాడనీయరు. మీకు రూల్స్ తెలీయకపోతే నేను ఏమి చేయలేను. అసెంబ్లీలో మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఎలాగ? He should ask apology atleast.

శ్రీ కె. విద్యాధరరావు:- సెంటిమెంట్స్ రెయిజు చేసినప్పుడు....

మిస్టర్ స్పీకర్:- ఎంత సెంటిమెంట్స్ రెయిజు చేసినా ఆ విధంగా చేయడం మంచిది కాదు. I don't allow like this.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రక్షణ కల్పించాలని మొర పెట్టుకుంటే మేరు కాపాడలేకపోతే 24 గంటలలో శాసనసభ్యుడిని హతమార్చారు. సంవత్సరం తిరగకుండా ఒక పథకం ప్రకారం వారి కుమారుడిని, అమాయకుడిని హత మార్చారు. ఆనాడు హోం శాఖా మాత్యులు మ్నెసూరారెడ్డిగారే కారకులు, వారిని భర్తరఫ్ చేయాలి అని అంటే ముఖ్యమంత్రిగారు పట్టుదలతో చేయలేదు. ఆనాడు ఆయనను బర్తరఫ్ చేసి ఉంటే ఈనాడు పసివాడి ప్రాణం దక్కేది. ఈనాడు మళ్లీ పథకం ప్రకారమే హత మార్చడం జరిగింది.

Mr. Speaker:- You can ask I may be apologised అని మీరు ఒక మాట వినండి· నరసింహులు చేసిన దానికి, సభలో జరిగిన దానికి అపాలజీ అడగాలి· I will allow it. It does not look nice. మంచితనాన్ని కాపాడండి·

Sri K. Vidhyadhara Rao:- Are you interested in diverting the issue? Damn Mr. Samarasimha Reddy. When you have not given the Mike, he got up and said that these people are interested.

Mr. Speaker:- I cannot help.

Sri K. Vidhyadhara Rao:- Let him apologise first.

మిస్టర్ స్పీకర్:- ఎలా చేసాను ఆయన అన్నందుకు·

శ్రీ కె· విద్యాధరరావు:- ఇంత సీరియస్ సంఘటన జరిగితే హోం శాఖామాత్యులు లేని పుందాతనంగా దీనిని పర్చిద్దామని అన్నారు· మా ఆవేదన మీకు తెలియజేస్తూ ఉంటే ఆయన ఇన్యూను డైవర్ట్ చేయడానికే మీరు నోగ్గును ఇస్తారని అంటే ఎలాగ?

మిస్టర్ స్పీకర్:- నేను క్వశ్చన్ అవర్‌కు పోతాను· మీరు, వారు మాట్లాడవచ్చు కాని He should ask apology. It does not look nice.

Sri K. Vidyadhara Rao:- You have never given the mike to Mr. Samarasimha Reddy.

Mr. Speaker:- You cannot dictate anybody. I am giving you also and him also.

Sri K. Vidyadhara Rao:- It is on record. మీరు కనుక శ్రీ సమరసింహారెడ్డిగారికి మైక్ ఇచ్చినట్లు ఉంటే అన్‌కండిషనల్ ఎపాలజీ చెబుతారు· నాకు మీరు మైక్ ఇస్తే వారు లేచి మాబాధను గుర్తించకుండా అవమానపరచి మాట్లాడతారా?

Mr. Speaker:- He has already comdemned.

Sri K. Vidyadhara Rao:- When you have not given him mike, how can he get up? He has no business to get up.

Mr. Speaker:- I felt very sorry.

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా, ఈ సభలో ఎవరు ఏమి మాట్లాడుతున్నారు ఏమి చేస్తున్నారు అని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఒక విషయం ఏమిటంటే..

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Mr. Vidyadhara Rao said unconditional apology.

శ్రీ ఎం. నరసింహులు.- * * * అతి.

Mr. Speaker:- It does not go to the record. I am not allowing. I have not allowed this one for him. He is doing another mistake.

శ్రీ ఎం నరసింహులు - అధ్యక్షా, నన్ను అర్థం చేసుకోండి ఒక్క నిమిషం సర్

మిస్టర్ స్పీకర్:- నేను అర్థం చేసుకోను శాసనసభ్యుడిగా మీముల్ని ఎలా చేస్తాను కాని ఆ విషయం మాత్రం లేదు చేయను శ్రీ విద్యాధరరావుగారు, అందరూ కలసి దానిని ఖండించాలని అంటే I appreciated it. I don't allow this one. అన్‌కండిషనల్ ఎపాలజీ ఉంటేనే సరి

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా, ప్రతిపక్షాలన్ని జరిగినదానికి బాధగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పుడు శ్రీ సమరసింహారెడ్డిగారు ఒక మాట అన్నారు అనవసరంగా ఇదంతా సోగ్గాన్ని తీస్తున్నారు అంటే నేను రియాక్ట్ అయ్యాను. అది బాధతో అన్నాను కాని ఇంకొకటి కాదు. అది ఒకవేళ పొరపాటు అనిపిస్తే క్షమించండి అధ్యక్షా, నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, అయన వివరం వ్యక్తం చేసాడు

శ్రీ కె విద్యాధరరావు:- అధ్యక్షా, మా నోరు నొక్కాలని మీరూ అంటే ఏమి చేయాలి.

(ఇంటరప్షన్స్)

* * * Expunged as ordered by the Chair.

ఉ· ; మిస్టర్ స్పీకర్:– వారు వినినీయడం లేదు· మ్మెకు ఇచ్చాను· అయనే చెబుతారు 8·50 కూర్చోండి హుండాతనం ఉండాలి శాసన సభ్యులెవరయినా సరే, శాసన సభ్యులు – శాసన సభ్యులే, వారు అన్‌కండిషనల్ అపాలజీ····

(ఇంటరప్షన్స్)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– వారు క్షమించండన్ అన్నారు· తమరు వినలేదు· రికార్డు చూడండి·

శ్రీ కె విద్యాధరరావు·– ఒక హరిజన శాసన సభ్యుడినీ ఈ విధంగా హుందాతనం వుందా అని····

మిస్టర్ స్పీకర్:– శాసన సభ్యులందరూ శాసన సభ్యులే· అవిధంగా మీరు అనటం ఇక్ డజ్‌నాట్ లుక్ ఇన్టూ· శాసన సభ్యులందరూ ఒకటే నా దృష్టిలో· ఎవరు ఏది బడితే అది మాట్లాడకూడదు· హరిజన శాసన సభ్యులు అయినామరీ ఎవరియినా సరే, అందరూ ఒకటే· చెప్పమని మీరే అన్నారు· వినండి· మనం అన్‌కండిషనల్ అని చెప్పుకుంటే – ఎందుకంటే మనం మంచితనంగా వోనేయాలి···

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· నరసింహులు:– జరిగిన దానికి వారు విచారపడకపోగా, ప్రతిపక్షాలను అనుమానపరిచిన కారణంగా, బాధతో నేను ఈ విధంగా – అసలు మట్లాడవద్దని చెప్పాను· అంతకంటే నేను చేయగలిగింది ఏమి? మీ రక్షణకు రావడానికి జరిగిందితప్ప నేను ఏమి అనలేదు· మీరు బాధపడితే క్షమించమని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఇట్ డోంట్ అలౌ దట్· మీరు ఆ భావనకు రాకూడదు· అపాలజీ అపాలజీగానే వుండాలి· ఎవరి బాధ్యత వారి విజ్ఞతమీద ఆధారపడి వుంటుంది· నేను ఫలానా శాసనసభ్యుడిని, నా ఇష్టము వచ్చినట్లు మాట్లాడుతాను అంటే ఈ సభలో మాత్రం జరగనీయను· ఏ శాసన సభ్యులయినా మనకు అందరూ ఒకటే·

(ఇంటరప్షన్స్)

నేను మట్లాడేది అర్థం చేసుకోండి, మీరందరు కలిసి ఒకరొకరు ఏమి చేస్తున్నారనేది తెలియక, ఒకవ్వెపు అసాధారణ పరిస్థితి, లా అండ్ ఆర్డర్ పోయిందని, ఒకరు చచ్చారని మరొకవ్వెపు అధ్యక్షా, అధ్యక్షా, మమ్మలను అలౌ చేయాలంటూ అందరూ అంటే నేనేమి చేయాలి? ఇప్పుడు ఏ సంఘటనయితే జరిగిందో నేను కూడా బాధపడుతున్నాను· అందరూ బాధపడవలసిన అవసరముంది·

(ఇంటరప్షన్స్)

మ్మెకు ఇస్తే స్పీకర్ సరిగ్గా బాగా చేసినట్టు, ఇవ్వకపోతే చేయనట్టు ఐదెక్కడి రూలండి...

(ఇంటరప్షన్స్)

ఓపిక పట్టాను. డిస్కషన్‌కు పర్మిషన్ ఇచ్చానని అంటారు. ఒక మినిట్ సభ్యుడు పొలిటికల్ అండ్. జరిగిన దానికి రిపోర్టు ఏమిటని మెల్లిగా చూట్టాడవచ్చు కదా. ఇక్కడ కొట్టాడుతారు. క్వశ్చన్ అవర్ పూర్తికాకపోతే ఎట్లా? Let me ask you first. I will allow you also. I have to say that all the questions are deemed to have been answered then. అప్పుడు మీరు చేసేది ఏమీ లేదు.

శ్రీ ఏ. ధర్మారావు:- అధ్యక్షా, ప్రభుత్వము దీన్ని సీరియస్ ఇష్యూగా భావిస్తున్నది. జిల్లా ఎస్.పి. సీన్ ఆఫ్ ది అఫెన్స్ దగ్గరకు పోయారు..

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు.- మంచిగాలయితే డిక్లేర్ చేయవచ్చు, మేమ్మెతే.....

Mr. Speaker:- When I said, I will allow you....

(Interruption)

ఏ. ధర్మారావు:- ప్రభుత్వము ఈ సంఘటనను సీరియస్ ఇష్యూగా భావించి జిల్లా సూపరింటెండెంట్ మిగతా వారు సీన్ ఆఫ్ అఫెన్స్ దగ్గరకు పోయారు. సాక్ష్యాలు కలెక్ట్ చేస్తున్నారు. కల్పిట్స్‌ను కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది పూర్తి వివరాలు తెలుసుకొని, ఇక్కడ అందజేస్తే బాగుంటుందని నా ఉద్దేశము వేరే రూపములో అవకాశమిస్తే, నేను పూర్తి వివరాలు తెప్పించి సభ దృష్టికి తెస్తాను.

మిస్టర్ స్పీకర్:- నరసింహులుగారు అసీకండిషనల్ అబాలీ చెప్పినట్టు నేను అనుమానము లేకుండా ధృవీకరిస్తున్నాను. మరి ఓపిక పట్టండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ఈనాడు జరిగిన సంఘటన ఎంతో తీవ్రతరమైనదిగా గమనిస్తూ, ఇది ఎంతో విచారకరమైన విషయంగా మనవిచేస్తున్నాను. నేను భావించాను. సభ సమావేశము అవగానే ప్రభుత్వపరంగానే లేచి ఏవిధంగా ధర్మారావుగారు ఇప్పుడు చెప్పారో, ఆ సంఘటనను ఖండించి, మనం , మన శాసన సభ్యులం అందరం ఈ రాష్ట్ర

వివరణ నిమిత్తం కోరిన అంశం: వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

ప్రభుత్వము యొక్క ధ్యేయం, ఇటువంటి సంఘటనలు జరుగకుండా, అందరూ చేతులు కలిపి దీన్ని ఏకగ్రీవంగా ఖండిస్తూ, ఎవరయితే దీని వెనుక వున్నారో వారిని శిక్షించడానికి ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి, తగు రీతిగా ప్రభుత్వము చర్యలు తీసుకొంటుందని మాత్రమే ఇస్తుందని నేను ఆశించాను. దీని పరిణామాలు ఆలోచన చేస్తే, ఇదే శాసనసభలో సహచర్యము శివారెడ్డిగారు, జమ్మలమడుగు శాసనసభ్యులు మొర పెట్టుకోవడం జరిగింది. మీరు పోదో, నన్ను కానీయండి, నన్ను ఎంపేస్తారు. నేను న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్సు నుండి శాసన సభకు రాలేని పరిస్థితిలో వున్నాను. ఇప్పుడు అనేక పర్యాయాలు నాపై హత్యా ప్రయత్నాలు జరిగాయని చెబితే, మేరు సెక్యూరిటీ ఇచ్చినా కూడా ప్రభుత్వ నిర్లక్ష్యమేఖరీ లేదు, ఇదుగదా ఈ గుంపు తీవ్రత నుండి హతమార్చడం జరిగింది. ఎవరయితే వారితో సంబంధాలు కొనసాగిస్తారో, వారిని ఎదిరించే శాసన సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి వెళ్ళినా ఇవాటి వారు మనిషిని పోగొట్టారెడ్డి అయిన మారణానికి కారకుడు. అనాడు చెంచయ్యను బలి చేసి వుంటే ఇప్పుడు ఈ సంఘటన జరిగివుండేది కాదు.

డా. వి.వి. సుబ్బారెడ్డి:- ..

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- I am not yielding. I know it.

Mr. Speaker:- The matter is over.

Sri K. Vidyadhara Rao:- Let me question his activities.

Mr. Speaker :- But don't take his name.

Sri K. Vidyadhar Rao:- It is the continuation of the same.....

Mr. Speaker:- You tell me first.....

శ్రీ కె. విద్యాధరరావు.- ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు పట్టుదలకు పోకుండ అనాటి హోం మినిస్టరును భర్తరఫ్ చేసి వుంటే ఈనాడు ఒక అమాయక జీవిని రక్షించి వుండే వారు. అయిన ఒక యువకుడు, ఇంజనీరింగ్ చదువుకును అబ్బాయి అయన కుమారుడు, అయన నేరం ఏమిటి? అతను శివారెడ్డి కుటుంబ సభ్యుడు. వారి కుటుంబాన్ని, పథకం ప్రకారం హతమార్చాలని.....

మిస్టర్ స్పీకర్:- మీరు యిచ్చిన దాన్ని ఎందుకు డిసలౌ చేశానో చెబుతాను· మీరు యింకో రూపములో రావమ్మననే ఉద్దేశముతో, మీరు దీన్ని డిస్కషన్ చేసి, నేను అలౌ చేయలేదంటే ఏమి చేయాలి?

శ్రీ కె· విద్యాధరరావు:- ఈ రాష్ట్రములో మీకు రక్షణ, మాకు రక్షణ ఎక్కడుందని అడుగుతున్నాను· I am talking in a very positive way. Please allow. You must understand the feelings of the members also. I am sure all the Members in this House, may be except one, share my feelings.

మిస్టర్ స్పీకర్:- మిస్టర్ విద్యాసాగర్ నన్ను చెప్పనీయండి· 9·30 వరకు షేరే మాట్లాడితే క్వశ్చన్ అవర్ నిడివినట్లు ఎట్లా అవుతుంది చెప్పండి·

Sri K. Vidyadhara Rao:- There are number of precedents where we have postponed the question Hour - in Parliament, in many Assemblies, questions have been postponed. Adjournment motion taken; it is not a new phenomenon. ఇదీ కొత్త విధానమేమీ కాదు· ఇప్పుడు ఆలోచన చేయవలసింది నారాయణరెడ్డి, కడప కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అతను పథకము ప్రకారం, ఇప్పుడున్న ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ మద్దతుతో మొత్తం శివారెడ్డి కుటుంబాన్ని పథకము ప్రకారం హతమార్చవలెనని కంకణం కుట్టుకున్నాడు· అదే ప్రతయ్నములో నిన్నటి రోజున రాత్రి సుమారు 8-30 గంటలప్పుడు- కావాలని ఒక అంబాసిడర్ కారు, కోపరేటివ్ బ్యాంకు జీప్‌ను, అంబాసిడర్ కారు మరియు జీపులతో వచ్చి ఈనాడు శివారెడ్డిగారి కుమారుడు ఎవరైతే ప్రయాణం చేస్తున్నారో ఆ జీపును ఢీకొట్టించి, మరి ఘూట్ రోడ్డులో పల్టీలతో పడిపోయాక దాని మీద బాంబులు వర్షం కురిపించి, తుపాకులతో పేల్చి అతనిని· చంపడం జరిగింది· ఇంత కంటె తీవ్రమైన విషయం ఉంటుందా అని నేను అడుగుతున్నాను· ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఈనాడు కేసు వెంటనే సమోదు చేయకపోగా రోడ్డు ప్రమాదములో చనిపోయాడని చెప్పి దీనిని చిత్రీకరించాలని చూస్తూ ఉంది· దానికి···

Mr. Speaker:- What can I do then?

ఉ· 9·00

(Sri M.V. Mysoora Reddy Interruption)

Sri K. Vidyadhara Rao:- He has abeted it. This is the Transport Minister Mr. Mysoora Reddy who is trying to deviate the facts. He is trying to divert the issue. తమరు ఒకసారి చూడండి·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా····

శ్రీ కె· విద్యాధరరావు:– హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మినిస్టర్‌గారు రాత్రి డిన్నర్ హోస్ట్ చేస్తే సగములో * * * లేవి వెళ్లిపోయారు· మేము ఆయన లేచి వెళ్లిపోయాడు ఒకవేళ వేరే పని మీద వెళ్లిపోయాడని అనుకున్నాము· ఆయనకు ఇన్ఫర్‌మేషన్ వచ్చే ఆయన వెళ్లిపోయారు·

మిస్టర్ స్పీకర్:– * * * పేరు రికార్డులో దీనికి పనికి కాదు· దానికి సంబంధం లేదు· He is not the Home Minister now.

Sri K. Vidyadhara Rao:- If he is not guilty conscious, why should he...

మిస్టర్ స్పీకర్:– * * * ఈ ఇస్యూలో చెప్పడం It does not look nice. మీరు అన్నీ కాంప్లికేట్ చేసి చెపుతున్నారు·

శ్రీ కె· విద్యాధరరావు:– కాంప్లికేషన్ కాదు సార్·

మిస్టర్ స్పీకర్:– మీరు 9–30 వరకు ఇదే మాట్లాడితే ఎట్లాగ?

కె· రోశయ్య:– అధ్యక్షా

శ్రీ కె· విద్యాధరరావు:– దీనిని ఇంకో విధంగా మార్చాలని, రోడ్డు ఎక్సిడెంట్‌లో మరిణించారని చెప్పి ఓవర్‌టేక్ చేస్తూ ఉంటే రోడ్డు ఎక్సిడెంట్లో జరిగింది ఇది అని ఎవరో చంపింది కాదు· అని చెప్పే ప్రయత్నం జరుగుతోంది పోలీసుల ద్వారా· మనము చూశాము· ఒక ఆర్·డి·ఓ· రిపోర్టు వచ్చింది· ఆ రోజు గంజాయి పెంచుకొనే వ్యక్తిని కాపాడడం కోసం ఈ ప్రభుత్వం ఏవిధంగా రికార్డ్స్ చేసింది ఈనాడు చూశ్లం····

మిస్టర్ స్పీకర్:– మీరు ఇవన్నీ అనవసరంగా మాట్లాడుతూ, శివాగెడ్డిగారి కొడుకు హత్య గురించి మాట్లాడేటందుకు వేరే పేర్లు తీసి మాట్లాడుతూ ఉంటే ఎట్లాగ? దీనికి సంబంధము లేదు· మీరు 20 నిముషాలు తీసుకున్నారు· సాయంత్రం వరకు మాట్లాడినా మెన్షన్ ఇవ్వాలంటే ఎట్లాగ?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీరు ఏమి చేస్తారో చెప్పండి·

---

* * * Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- నేను కాదు మీరు, ఎవరు ఏమీ చేయలేరు·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- రోజుకి ఒకరిని చంపెయ్యండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఏమి చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- నేను ఎట్లా చెపుతాను? నేను బయట ఉన్నా మీరు నన్ను కాపడుతారా? నేను మిమ్ములను కాపాడడం? అందరూ కలిసి కాపాడుకోవాలి అనేది విద్యాధరరావుగారు చెప్పేది ఇది ఒకటి· ఇది అందరు శాసనసభ్యులకి సంబంధించినది·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· రోశయ్య:- ఇంక మేము ఎవరూ మట్లాడడానికి లేదు··

శ్రీ కె· విద్యాధరరావు:- హౌస్ బిజినెస్ అడ్జరన్ చేసి· Let us take up our Adjournment Motion to discuss the murder of the son of late Sri Siva Reddy which is a planned murder.

మిస్టర్ స్పీకర్:-. దీని డిస్కషన్ ఇస్యూగా తెచ్చారు·

డాక్టర్ ఎమ్·వి· మైసూరారెడ్డి:- మేమా?

మిస్టర్ స్పీకర్:- మీరే, నేనా? How do you feel? I do not understand; suppose you are the Speaker, what can you do then?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- తమరు అనుమతిస్తే నేను రెండు ముక్కలు మనవి చేస్తాను· ఉదయం నేను పత్రిక చదవగానే నాకు చాలా బాధ అనిపించింది· ఎందుకంటే శివారెడ్డి నాకు చాలా మంచి మిత్రుడు· ఎప్పుడూ నా వద్దకు వచ్చేవాడు· తెలుగుదేశం పార్టీలో ఉన్నా ఆయనకు, నాకు సన్నిహిత సంబంధాలు ఉండేవి· నాతో సన్నిహిత సంబంధాలు ఉన్న దానికి వారి పార్టీ నాయకత్వముతో శివారెడ్డి చివాట్లు తిన్న సంగతి కూడా నాకు బాగా తెలుసునని మనవి చేస్తున్నాను· శివారెడ్డి మరణానంతరం శివారెడ్డి కుమారుడు సోమశేఖరరెడ్డి నా దగ్గరకు చాలా పర్యాయాలు వచ్చాడు· 'అంకుల్' అంకుల్ అంటూ ఎప్పుడూ వచ్చినా దగ్గర కూర్చునేవాడని నేను గౌరవనీయ సభకు తమ ద్వారా మనవి చేస్తున్నాను· అటువంటి వ్యక్తి ఒక మిత్రుని యొక్క కుమారుడు ఈరోజు

వివరణ నిమిత్తం కోరిన అంశం:- వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

దుర్మరణం పాలయ్యాడని పత్రిక ద్వారా చదివినప్పుడు నా కళ్ళు చెమ్మగిల్లాయి. నేను మానసికంగా బాధ పడ్డాను కూడా అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుకే నేను ఒకటి సభకు వచ్చేసరికి మూశాను. పరిస్థితి మూసినప్పుడు, పత్రికలలో మూసినప్పుడు రెండు రకాలుగా వార్తలు కనిపించాయి. ఇది హత్యా లేక ఏక్సిడెంటా అని సమస్య....

(ఇంటరప్షన్స్)

Just, kindly bear with me, I say. నేను విన్ననే ఒక పాయింట్ అప్ ఆర్డర్ లేవనెత్తాను. దాని మీద ఇంతవరకు రూలింగ్ రాలేదు. సిన్న నర్సిరెడ్డిగారు శాసన సభ అధ్యక్షుని స్థానములో ఉన్నప్పుడు, నేను పత్రికల ద్వారా వచ్చినటువంటి దానిని తీసుకొని సభలో ప్రస్తావించవచ్చా, లేదా రూలింగ్ ఇవ్వండని కోరాను. రాజ్యసభలో పిదయతుల్లాగారు ఇచ్చినటువంటి రూలింగ్‌కి విరుద్ధంగా, పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధంగా సభ్యులు ప్రవర్తించడం సబబు కాదని, మనవి చేశాను. నేను సభలో మనవి చేసినది ఏమిటంటే గౌరవ సభ్యులకు స్వంతముగా ఏదైనా ఎవరి ద్వారా లేకపోతే వారికి అక్కడ ఉన్నటువంటి విషయాలు తెలిసాక పత్రికలను రిఫర్ చేయవచ్చు తప్ప పత్రికల వార్తను బేసిక్‌గా తీసుకొని సభలో లేవనెత్తడం.....

(ఇంటరప్షన్స్)

ఈరోజు పత్రికలలో ఎచ్చిన వార్తలు అన్నీ కూడా నేను నిజమని చెప్పను, అబద్ధమని చెప్పను వాస్తవ విషయం, ఇది ఏదైనా కానివ్వండి. ఎక్సిడెంట్ కానివ్వండి. లేకపోతే మర్డర్ కానివ్వండి. It is a medico-legal case. మెడికో లీగల్ కేసుగా దానికి సంబంధించి concerned branch of the Government will have to jump upon the field and take action. That is being done. గౌరవ సభ్యులు అడిగినప్పుడు గౌరవనీయ హోం శాఖామాత్యులు ధర్మారావుగారు చెప్పారు సరే, నేను దాని లోపల పరిశీలించమని. పరిశీలించవద్దని చెప్పను. అది తనురు నిర్ణయం తీసుకోండి. శాసనసభలో నిర్ణయం తీసుకుంటారు. అట్ట పరిస్థితిలో ఒక సైకిల్ మీదున్ని కుమారుడు పనిపోయాడనీ బాధ ఉంటే సహజసరంగా అక్కడి నుంచి వాళ్ళగోపాల్‌గారు సోల్గగన్నే కొడుకు ఉంటే నేను ఇది పద్ధతి కాదు అన్నాను. తరువాత నేను మాట్లాడడానికి లేచే రాజకీయం చేస్తున్నారు అనీ అక్కడి నుంచి అన్నప్పటికీ, అయ్యా, సోల్గగన్నే కొట్టి కేరు రాజకీయం చేశారని అంటే ఒక గౌరవ సభ్యులు నిర్మించారుగారు తమ ముందు ఈ శాసన సభలో మ్నెకిను పిరగొట్టి నా పట్టు మూపిస్తా వస్తా ఉంటే మీరు మూస్తా కూర్చుంటే, వీరంతా మూస్తా కూర్చుని ఉంటే నేను చేవ చచ్చి కాదు. అధ్యక్ష, శాసన సభ సాంప్రదాయాలను అనుగుణంగా నడుచుకుంటున్నాను కాబట్టి గౌరవంగా నేను మీ ముందు మనవిచేస్తున్నాను. * * * ఈనాడు ఏమనుకొని మ్నెక్ వీరగొట్టి వస్తున్నాడు అంటే, ఈనాడు తమ ముందు ఐరుగుతూ ఉంటే.....

* * * Expunged as ordered by the Chair.

వివరణ నిమిత్తం కోరిన అంశం:- హాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

Mr. Speaker:- I am not allowing this one. * * * ఇవేన్నో పదాలు రాకూడదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను అనుకున్నాను. తాము సభ్యుడిపై ఈ శాసన సభ మొత్తానికి క్షమాపణ చెప్పిస్తారని.....

మిస్టర్ స్పీకర్:- అన్‌కండిషనల్ అపాలజీ చెప్పినట్లు ధృవీకరిస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అయన లేదని అంటున్నాడు. ఈ శాసనసభలో ప్రవర్తించినది అక్కడి నుంచి సభ్యులు సరిగా గమనించలేకుండా ఉండవచ్చు. ఇను ప్రక్క ఉన్న సభ్యులందరూ గమనించారు. ఏ హావభావ ప్రకటనలతో వారు మ్నెక్ పిరగొట్టి చేశారో దానిని తమరు చూస్తూన్నారు, కూర్చున్నారు అంటే మీరు చెప్పండని తమతో....

మిస్టర్ స్పీకర్:- అన్‌కండిషనల్ అపాలజీ అని ధృవీకరించాను అంటే

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తన రాజకీయాలు, హత్యా రాజకీయాలను వారు అంటూ ఉంటే నేను గుర్తుచేస్తున్నాను. దానిని సాక్ష్యముగా ఈరోజు పత్రికలే జవాబు చెపుతాయి. అధ్యక్షా, మీకు గుర్తు ఉంటుంది. ప్రకాశం జిల్లాలో వెంకటసుబ్బయ్య హత్య ఉదంతము, గొట్టిపాటి హనుమంతరావు కుమారుడిని నలుగురు ఊచకోత కోసే ఈరోజు జన్మశిక్ష పడింది అంటే ఎవరయ్యా హత్యారాజకీయాలు చేస్తుంటే మే దగ్గర ఉన్నారా వాంతకులు, మా దగ్గర ఉన్నారా? కోర్టు తీర్పు ఏమి చెప్పిందో చూడండి. ఈరోజు అటుప్రక్క సభ్యుడు బలరామాకృష్ణమూర్తికి కోర్టులో యావజ్జీవ ఖైదు శిక్ష ఎందుకొరకు. ముద్దపెట్టుకోడానికి ఇచ్చారా లేక హత్య చేశారని ఇచ్చారా? హత్య చేశారని ఇచ్చారు, వేరే కాదు.

మిస్టర్ స్పీకర్:- ఒక ఇస్యూకి ఒక ఇస్యూ చెపుతున్నారు. వారు అప్పటి నుంచి 304 అన్నా వోయారు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- వారు మాట్లాడారని చెపుతున్నాను. మా దగ్గర అటువంటివి లేవు. మా దగ్గర ఒక సభ్యుడికి జన్మ శిక్ష పడింది. కాదని అనడం లేదు, నిర్మరెడ్డిగారికి. కాని హైకోర్టులోపల వారు నిర్దోషి అని తీర్పు వచ్చింది. వారు నిర్దోషిగా బయటకు వచ్చారు. ఇప్పటికయితే వాంతకులనేవారు వారి దగ్గరే ఉన్నారు. జన్మ శిక్ష పడినవారు వారి దగ్గరే ఉన్నారు. వారు కావలిస్తే ఎం.డి.ఓ. ఆఫీసులమీద, ఎం.ఆర్.ఓ. ఆఫీసులమీద, పోలీసుస్టేషన్లమీద దుర్మార్గంచేస్తూ ఉల్టా చోర్ కొత్వాల్‌కో దాటా అన్న పద్ధతిలో వ్యవహరిస్తూ ఉండవలసిందేనా? మీరు నిర్ణయం ఇవ్వండి అని మనవి చేస్తున్నాను. 9.10

(అంతరాయం)

Sri K. Vidyadhara Rao:- Is the Minister behaves like this?. It is shameful.

శ్రీ ఎం· నర్సింహులు:-అధ్యక్షా···

మిస్టర్ స్పీకర్:- నర్సింహులుగారు క్షమాపణ చెప్పాడని నేను అంటే నర్సింహులు గారు అబ్జక్ట్ చేయలేదు· అబ్జక్ట్ చేస్తే నేను నేమ్ చేస్తాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- · ఎవరండీ హంతకులు? మీ దగ్గరే ఉన్నారు హంతకులు మీరే హంతకులు, * * * నిన్న పాయంత్రంనుంచి మాతోవాటే ఉన్నారు· అక్కడ భోజనం దగ్గర కూడా మాతోపాటే ఉన్నారు· ఆయనమీద నిందమోపుతారా? ఆయన ఆరోగ్యం బాగలేక నిన్న భోజనం కూడా చేయకుండా వోతే మీరు అనవసరంగా నింద అపాదిస్తారా? ఈ సభలో గౌరవ ప్రతిపక్ష ఉపనాయకుడనని చెప్పుకోంటరే, అయనే ఈ పద్ధితిలో మాట్లాడడం భావ్యమా? ఇది చట్టానికి సమంజసమా, చట్టానికి అనుగుణంగా ఉందా తాము చెప్పవలసిందని మనవిచేస్తూ పత్రికలకు సంబంధించిన ఈ విషయంలో మీరు రూలింగ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

(శ్రీ కె· విద్యాధరరావు, శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు, శ్రీ పి· నాగేశ్వరరావు మొదల్నైన గౌరవ సభ్యులు లేచినిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్:- రోశయ్యగారికి అవకాశం ఇచ్చాక మీకు ఇస్తాను, మీకు మైక్ ఇస్తే అయిపోయె·

శ్రీ కె· విద్యాధరరావు:- చెప్పనివ్వండి·

మిస్టర్ స్పీకర్:- నర్సింహులుగారు అన్‌కండిషనల్ అప్పాలజీ చెప్పినట్టుగా ధృవీకరించాను·

శ్రీ ఎం· నరసింహులు:- నా పేరు తీసినప్పుడు చెప్పాలికదా?

మిస్టర్ స్పీకర్:- అన్‌కండిషనల్ అప్పాలజీ చెప్పినట్టుగా నేను ధృవీకరించాను, అంచువల్ల ఇంకా మాట్లాడవలసిన పనిలేదు, అట్లాకాదు, నేను అన్‌కండిషనల్ అప్పాలజీ అడగలేదు అంటే చెప్పండి ఇప్పుడే····

శ్రీ ఎం· నరసింహులు:- నా పేరు ఎత్తారు కాబట్టి నేను మాట్లాడతాను, తరువాత మీరు ఎక్స్‌పంజ్ చేయండి····

---

* * * Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- మీరు అన్‌కండిషనల్ అప్పాలజీ అడిగినట్టుగా నేను తీసుకొన్నాను, అట్లా కాదంటే నేమ్ చేయవలసివస్తుంది...

శ్రీ ఎం. నరసింహులు:- సభ దృష్టికి తేవాలి, నా పేరు తీశారు..

శ్రీ కె. విద్యాధరరావు:- ఒక హరిజనుడు మాట్లాడితే మీకు ఇబ్బందికరమా?...

శ్రీ కె. రోశయ్య:- మీరు మాట్లాడినంతసేపూ నేను కూర్చున్నాను. నను మాట్లాదామనుకొంటే మాట్లాడనివ్వరా?.....

శ్రీ డి. రాజగోపాల్:- నా పేరు తీసారు అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- పేరేమిటి? మీరు నోగనే చేశారు, నోగన్‌చేశాక మళ్లీ ఏమిటి?

శ్రీ ఎం. నరసింహులు:- * * *

మిస్టర్ స్పీకర్:- నేను మీరు * * * అనేది కూడా రికార్డులోకి పోనివ్వడంలేదు. After 70 minutes I must say "All the questions are deemed to have been answered" and adjourn the House...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:— వారికి అవకాశం ఇచ్చి మాకు ఇవ్వరా? ఫ్లోమ్ మాట్లాడింది ఎక్స్‌పంజ్‌చేస్తారా? వారు చెప్పిందంతా రికార్డులోకి పోతుందా?...

మిస్టర్ స్పీకర్:- * * * పేరు తీయడం పొరపాటు అన్నాను. మీరు వినడంలేదు. నరసింహులుగారు కూడా * * * అని అడిగితే మళ్లీ వాస్తారని అది కూడా ఎక్స్‌పంజ్ చేశాను...

శ్రీ కె. విద్యాధరరావు:— వారు ఎన్ని పేర్లు అయినా తీయవచ్చా....

మిస్టర్ స్పీకర్:- మళ్లీ మీరు ఆయనకు (శ్రీ యం. నరసింహులుకు) అవకాశం ఇవ్వమంటున్నారు... అనవసరంగా క్వశ్చన్ అవర్ పోతున్నది....

---

* * * Expunged as ordered by the Chiar.

వివరణ నిమిత్తం కోరిన అంశం: వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నిన్న జరిగిన కడప జిల్లాలోని సంఘటన గురించి ఈరోజు ప్రస్తావన వచ్చింది, దానిగురించి వివరాలు తెలిసినా తెలియకపోయినా నేను మనవి చేసేది, ఒక యువకుడు దారుణమ్మైన మరణానికి గురయ్యాడు, దానిపట్ల అందరం కలత చెందుతున్నాం, ఆందోళన చెందుతున్నాం, దానిగురించి ప్రస్తావన చేయడానికి వారు ప్రయత్నం చేసి ఎడ్జర్న్మెంట్ మోషన్ ఇస్తే నిబంధనల ప్రకారం కాదు అని తాము చెప్పారు. ఏమ్మైనప్పటికి హోం మినిస్టరుగారు కూడా లేచి దానిగురించి తగు సమయంలో తగు రీతిలో చర్చ కూడా వేద్దామనే మాట చెప్పారు. అది వేరే విషయం. కానీ ఈ సంఘటన గురించి ప్రస్తావన చేసేటప్పుడు అనేక కొత్త కొత్త సంగతులు వస్తున్నాయి. రాత్రి నేను ఆరోగ్యశాఖ తరపున అక్కడ అధ్యక్షత వహించవలసిందిగా తమను కోరాను, అక్కడికి ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు, అందరూ వచ్చారు, లెటజ్ బీ ఫ్రాంక్ నా ప్రక్కన *** వచ్చి కూర్చున్నారు. వారు మొదటే చెప్పారు – నా ఆరోగ్యం బాగాలేదు. నేను సూప్ మాత్రం తీసుకొని వెడతాను అనే మాట చెప్పారు. సూపే కాకుండా సలాడ్ కాయ కూడా తీసుకొని వెళ్ళారు, అందరం చూశాం. అధ్యక్షా, నాకు ఆరోగ్యం బాగాలేదు, నేను డిన్నర్‌కు రాను అని చెప్పి కుర్చీ వున్నా కూర్చోలేదు. దయచేసి గుర్తు తెచ్చుకోండి, నాగేశ్వరరావుగారు తరువాత వచ్చి ఆ కుర్చీలో కూర్చున్నారు. నేను *** చేయిపట్టుకొని కూర్చో, ఆ సూప్ త్రాగి వెళ్ళు' అన్నాను. నాకు బాగాలేదన్నా, నేను వెళ్లిపోతాను అన్నారు వారు. వారు సూప్ త్రాగి ఒక కాయకూడా తీసుకొనివెళ్ళారు. అయితే వీరు దానిని ఈరకంగా ట్విస్ట్ చేస్తే ఎట్టా?....

(అంతరాయం)

ఆయనకు ఏదో ఇన్‌ఫర్మేషన్ వచ్చిందట, అది పేపర్ కాదు అని అంటున్నాను. ఎవర్నైనా సరే దోషి అని రుజువు అయ్యేంతవరకూ మనకు ఉన్నటువంటి న్యాయశాస్త్ర ప్రకారంగా కూడా నిర్దోషిగానే భావించాలి. మీకు ఒక అపోహ కలిగి బహుశా రాత్రి మీకు అనిపించి వుండకపోవచ్చు – కాని ఈరోజు తెల్లవారి అపోహ కలిగి రాత్రి * * * వెళ్లిపోయారు కాబట్టి అయివుంటుంది అని....

శ్రీ కె. విద్యాధరరావు:– ఫోన్....

శ్రీ కె. రోశయ్య:– మీకు ఫోన్‌వచ్చిందా? నేను ఆ వివరాల్లోకి వెళ్ళను, హోం మినిస్టరుగారు మాట్లాడతానున్నారు. వారు మాట్లాడిన తరువాత ఏమ్మైనా ఉంటే మాట్లాడుకొందాం. ఇప్పుడు ఏం మాట్లాడినా తొందరపాటు అవుతుంది. సంపూర్ణమ్మైన సమాచారం తెలుసుకోకుండా నామటుకు నేను మాట్లాడడానికి అత్యుత పడటం * * * గురించిగానీ, మరొకరి గురించిగానీ మాట్లాడేటప్పుడు కాస్త వెనకాముందూ ఆలోచించి మాట్లాడమని కోరుతున్నాను. ఇవన్నీ రికార్డులోకి పోతే ప్రజలలో ఏమి భావన కలుగుతుందో ఆలోచించండి. అందువల్ల ఇది మంచి పద్ధతి కాదు. శివారెడ్డిగారి హత్య

* * * Expunged as ordered by the Chair.

ఉదంతం మరలా ప్రస్తావించారు· ఆనాడు కూడా * * * ఆరోపణలు చేయడం, దానిపై హైకోర్టులో కూడా రావడం, హైకోర్టు తీర్పు ఇవ్వడం మనం మాశాం· వీటిని విస్తరించి మళ్ళీ మళ్ళీ ఆరోపణలు చేయడం మంచిదికాదు· మీరు ఆరోపణ చేస్తే మీళ్ళీ ఇటువైపునుంచి మరొక ఆరోపణచేస్తే బాగుండదు· వారు ఒకవేలు ఇటు మాపిస్తే నాలుగువేళ్ళు వెనక్కి మాపిస్తాయి· మీరు ఒక మాట అన్నారు, సమరసింహారెడ్డిగారు ఒక కేసును ప్రస్తావించడం, ఇంకొకరు ఇంకొక కేసును ప్రస్తావించడం – ఇట్లా జరుగుతుంది· కొంచెం సంయమనంతో మాట్లాడుకోవడం మంచింది· ప్రస్తుతం ఏదైతే వాతావరణాన్ని మనం చూస్తున్నామో అది బాధకరమైంది· ఎవరూ కోరుకుంటున్న వాతావరణం కాదు· ప్రభుత్వం కృతనిశ్చయంతో ఇలాంటి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తుంది· కాబట్టి నేను మనవిచేసే సమయం వచ్చినప్పుడు దీనిపై చర్చిద్దాం, ఇప్పుడు యధావిధిగా కార్యక్రమాలను నిర్వహించుకొందామని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధర రావు:– నర్సింహులుగారికి అవకాశం ఇవ్వండి···

మిస్టర్ స్పీకర్:– నేను మైసూరారెడ్డిగారిని కూర్చోబెట్టాను· నర్సింహులుగారు అన్‌కండిషనల్‌గా అప్పాలజీ చెప్పారనుకొని నేను ధృవీకరించి చెప్పాను· But he is not fair to come and say it.

శ్రీ ఎం· నరసింహులు:– సమరసింహారెడ్డిగారు నా పేరు తీసారు· కాబట్టి నా ఆలోచన కూడా చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్ :– మీ ఆలోచన చెప్పి అసలు దానిని డైల్యూట్ చేస్తున్నారు···

శ్రీ కె· విద్యాధర రావు:– మేము ఏమీ చేయలేదు· ఎవరు ఏవిధంగా చేస్తున్నారో పత్రికలు వారు చూస్తున్నారు, రేపు వ్రాస్తారు కూడా···

శ్రీ పి· నాగేశ్వరరావు:– * * * కాబట్టి ఆయనకు అవకాశం ఇవ్వాలి· ఇంకొకరి పేరు తేస్తే వారికి అవకాశం ఇవ్వాలి· ఇలా జరిగితే అసలు సంగతిని మీరు ప్రక్కకు పెట్టినట్టు అవుతుంది· మాకు అవేదన కలిగిందన సమరసింహారెడ్డిగారు ఎట్లా చెప్పారో మాకు కూడా అట్లాగే ఆవేదన కలిగింది· శివారెడ్డిగారు మాకు కూడా స్నేహితులే· శివారెడ్డిగారి హత్య జరిగిపోయింది· ఇప్పుడు పేర్లు అవసరం లేదు· ఆయనను రక్షించలేకపోయాము· The State Government could not takeup that responsibility even after a direction from you. ఈవేళ ఆయన కొడుకు కూడా చనిపోయాడు· దానిని అనేక రకాలుగా చెపుతున్నారు· నాకు తెలిసిన మేరకు ఇది కోల్డ్ బ్లడెడ్ మర్డర్· పొలిటికల్ మర్డర్· ఇది ప్లాన్డ్‌గా జరిగింది· ఎవరినైతే గరమ్నరు దగ్గరకు తీసుకువచ్చి ఎగ్జిబిట్ చేశారో ఆ నారాయణరెడ్డి అనే అతను – హీ ఈజ్

* * * Expunged as ordered by the Chair.

వివరణ నిమిత్తం కోరిన అంశం:- వాయిదా తీర్మాణం మూవ్ శాసన సభ్యుడు శ్రీ పి· శివారెడ్డి కుమారుని హత్య గురించి·

రెస్పాన్సిబుల్ ఫర్ దిస్-యూజ్ ఫార్ యూజ్ అవర్ నాలెడ్జ్ గొస్··· అధ్యక్షా, ఇది ఆందోళన కలిగించే అంశం· రాయలసీమలో, అనేక జిల్లాలలో పదే పదే ఇలాంటి వ్యవహారాలు జరుగుతుంటే మేము ఆవేదనతో శాసనసభ్యులుగా ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము· మాకు ఉ· 9·20 చెప్పే హక్కువుండదా అండి? దాని మీద ఎవరి ఇన్‌పర్‌మేషన్ వారికి వున్నది· ఫోన్లు కూడా వచ్చాయి· మాట్లాడారు – డిలేల్‌స చెప్పుతాను మా అభిప్రాయం మేము చెప్పుతాము సార్ మాకు ఆవేధన వున్నది· It is we, who have given the Adjournment Motion. ఆవేదనతో యిచ్చాము· హోం మినిష్టరుగారు వారిని అడుగము; యిప్పుడు కాకపోతే సమాధానం తెప్పించుకుని చెప్పవచ్చు· చర్చచేస్తాను అన్నారు· యిటీ యిజ్ ఎ గుడ్ స్టేట్‌మెంటు· మాకున్న ఇన్‌ఫర్‌మేషన్ చెప్పుతామంటే, వాట్ యిజ్ రాంగ్ యిన్ యిట్?·····

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఏమిటి యిది?·····

శ్రీ పి· నాగేశ్వరరావు:- యిది మర్డర్ కాదా? ఆల్‌రెడి పేపర్లో వేస్తున్నారు· యిది మర్డర్ కాదా? ప్రింజిప్లన్ మాట్లాడుతూ బయల్దేరితే, యి స్టేట్ గవర్నమెంటు సర్వెన మార్గంలోకి పోదు· ఎలిబి సృష్టించడానికి మాట్లాడితే· యిట్ లీడ్స్ టు సమ్ అదర్ తింగ్· అందుకని నిష్పక్షపాతంగా వుండమనండి! సార్, అది కాదు, యిది కాదు, మాకు వేరే ఇన్‌ఫర్‌మేషన్ వున్నది· మాకు ఉన్న ఇన్‌ఫర్‌మేషన్ చెప్పుతాను· ఆయన ఉన్నాడు, ఈయన వున్నాడు అని అనడం లేదు కాని యిట్ యిజ్ ఎ ప్లేన్స్ మర్డర్· ఆయన మన హోం మినిష్టరుగారి దగ్గరికి రెండు మూడు సార్లు పోయారు, డి·జి·పి గారి దగ్గరికి వచ్చారు· సోమశేఖరరెడ్డిగారు అడిగారు, ప్రాణానికి రక్షణ కావాలని, హోం మినిష్టరుగారికి, డి·జి·పి·గారి దగ్గరికి వచ్చారు· ఇవాళ, ప్రాణాలు తీసేసారు· అందుకు ఆవేదనతో చెప్పుతున్నాను తప్ప ఎవరు చంపేశారు? యిక్కడ వున్నవారు పాల్గొన్నారని అనడం లేదు సార్· మేము రేజ్ చేసిన తరువాత, రిప్రజెంట్‌చేసిన తరువాత శాసనసభ్యుడు చెప్పిన తరువాత మీరు ఆర్డర్ యిచ్చిన తరువాత, చెప్పిన తరువాత ఆయనను చంపడం జరిగింది· ఆయన కొడుకును కూడా చంపే పద్ధతి వుండే, ఆవేధనతో చెప్పుతున్నాను· దట్ యూ యి స్టేట్ గవర్నమెంటు యొక్క హయెస్ట్ అఫిషియల్స్, పొలిటికల్ లీడర్స్ – జనరల్‌గా హోం మినిస్టర్‌కుగాక ఇంకెవరికి చెపుతాము సార్? వారు ఆవేధనతో ఖండించారు బాధతో· నేను హర్షిస్తున్నాను· చర్చకు ఎప్పుడు యిస్తారు? మా అభిప్రాయం యిప్పుడే ప్రయారిటీ వున్నదని అనుకుంటున్నాము· క్వశ్చన్ అవర్ పక్కకు పెట్టుకుని చర్చించవలసిన అంశంగా భావించాం· రాష్ట్రంలో శాంతిభద్రతలు మృగ్యమయ్యాయి· రాష్ట్రం తగ్గలబడుతుంటే చూస్తూ వుండే పరిస్థితి యి శాసనసభలో వీలులేదని అభిప్రాయంతో వున్నాము· అందుకని, చర్చించాలని అడుగుతున్నాము· మా దగ్గర వున్న ఇన్‌ఫర్‌మేషన్ ద్వారా ·: చర్చకు అవకాశం కల్పించి సర్వెన నిర్ణయం చేయాలని మిమ్మల్ని

కోరుతున్నాము· ఎందుకంటే, రాష్ట్రంలో ఒక జిల్లా తరువాత, ఒక జిల్లా, ఇంకా ఎలక్షన్ జరగవలసిన జిల్లా వున్నది· దాని ఫ్రీక్వన్స· యి మర్డర్ ఇట్లా జరిగితే ఎలక్షన్ జరుపుతారండి?

మిస్టర్ స్పీకర్:– ప్రతి వారు 10 నిముషాలు యిట్లా తీసుకుంటే సమయం అయిపోతుంది· అల్‌రెడి 304····

శ్రీ పి· నాగేశ్వరరావు:– మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను· మాకు ఎడ్జర్నమెంటు మోషన్ కావాలి, డిస్కస్ చేస్తాము· ఇంతకంటే ప్రాధాన్యత కలిగిన అంశం మరొకటి లేదు, చిత్తశుద్ధి, నమ్మకం కలిగి మీ దగ్గర మోషన్ పెట్టాము· టు హూమ్ దట్ గిల్టీ పర్సన్స్ ఆర్ దేర్···

మిస్టర్ స్పీకర్:– 304 ఎలా చేస్తాను అన్నప్పుడు కూర్చున్న వలసిన ధర్మము శాసన సభ్యుల పరిధిలో లేదా?····

శ్రీ పి· నాగేశ్వర రావు:– అల్టిమేట్‌గా మీరు చెప్పింది మేము వింటాము···

మిస్టర్ స్పీకర్:– మీకు ఛాన్సు ఉన్నది·

(ఇంటరప్షన్)

శ్రీ పి· నాగేశ్వర రావు:– ఏ సిస్టమ్ అయినా చెప్పుకోవడానికి అవకాశమివ్వాలి·· అవకాశం యివ్వకుండా పరస్పర దూషణలు, భూషణలు వద్దు· నేను దాంట్లో పాల్గొనను· సమరసింహారెడ్డిగారు గాని, మ్నెూరారెడ్డిగారు గాని, నేను సిద్ధంగా లేను····

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– 304 ఎలా చేశాను· మీరు మాట్లాడేది – ప్రభుత్వం ఏదైనా స్టేట్‌మెంటు యిస్తే – 304 ఎలా చేసే పరిస్థితి వుండదు·

శ్రీ పి· నాగేశ్వర రావు:– మాకున్న ఇన్‌ఫర్‌మేషన్ చెప్పడానికి యి సిస్టమ్‌లో అవకాశం వుండాలి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, యిప్పుడు, గౌరవసభ్యులు పి· నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ వారు లేవనెత్తిన అంశం ఏది అయితే వుందో ఎక్కడైనా

ఏదో తగలడుతుంటే, తప్పకుండా మనం శాసనసభలో చర్చించాల్సిందే· మనం దాని ఆ అంశాన్ని ఒక పద్ధతిలో లెవనెత్తాల్సిందే, చర్చ కూడా ఒక క్రమపద్ధతిలో జరగాలి· దానిలో ఎవరికి అభ్యంతరం లేదు· ఎవరు కూడా అడ్డం వచ్చేవారము కాదు· నేను మనవి చేసేది ఏమిటంటె – This is a medic-legal case. You are dealing with this case and one has to keep in view the situation which is prevailing there in that District. There is a tendency to name as many accused as possible.

When we are discussing a medico-legal case, we will have to be equally careful, otherwise it would benefit the factions, and influence further investigation. We are Members of this Legislature and as members we will have to be careful as the investigating agency is doing the job in a medico-legal case. The investigators should not be accused. The F.I.R. is registered. Let the investigating machinery take action.

(ఇంటరప్షన్)

అటువంటి, శాసనసభ్యులు ఫలానా ఆయన గురించి – ఫలానా ఆయన నుంచి ఫోన్ వచ్చిందని వారు మాట్లాడడం అది పద్ధతి కాదు·

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారికి అడ్వయిజ్ చేశాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– కొన్నిపేర్లు చెప్పారు – ఫోన్లు వచ్చాయి అన్నారు· నేను మనవి చేస్తున్నాను – దట్ యిజ్ ఎ ఫ్యాక్షనిస్టు డిస్ట్రిక్టు· ఫ్యాక్షన్ పాలిటిక్స్ ప్రివేలింగ్ దేర్· లేట్ ది ఇన్వెస్టిగేషన్ మెషినరి టేక్ ఏక్షన్· కానీ, మీరు ఫలానా, ఫలానా పేర్లు అని మీరు యిక్కడ ప్రస్తావించడం భావ్యం కాదు·· అది పద్ధతి కాదు· పొలీడింగ్స్ కండక్టు చేసేటప్పుడు తమరు జాగ్రత్త పడాలని తమతోమనవి చేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– నాది కాదు, రెండు వైపులా దీన్ని డిస్కస్ చేసినంత పనిచేశారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– హోం మినిస్టరుగారికి అట్లాగే శాంతిభద్రతల అధికారులకు కూడా చెప్పుతున్నాను· మీద్వారా ఆవేదనతో చెపుతున్నాను· మాకు తెలిసిన ఇన్ఫర్మేషన్

చెప్పుతున్నాను· స్పెడ్ బ్రేకర్ కావడానికి, లాగడానికి కాదు; వాస్తవాలు బయటకు రావడం కోసం చెప్పుతున్నాను· ఎవరో చెప్పిన ఇన్‌ఫర్‌మేషన్ చెప్పడం లేదు·

మిస్టర్ స్పీకర్:- చెప్పినంతవరకు చెప్పారు - క్వశ్చన్ అవర్ తరువాత ఎలా చేస్తాను అని అన్నాను· రెస్పాన్సిబిలిటీ ···

(ఇంటరప్షన్)

శ్రీ కె· విద్యాధరరావు:- మెడికో లీగల్‌కేసు అయినా మీరు అయనను ఆపలేదు ··· మంత్రులు యిష్టం వచ్చినట్లు మాట్లాడతారా? మేము మాట్లాడుతుంటే మీరు ఇంటరప్ట్ చేస్తారు? ···· వారిని చేయరు ···

మిస్టర్ స్పీకర్:- వారు మాట్లాడినా, మీరు మాట్లాడినా మీరు చెప్పిందే సత్యం అనుకుంటే - యిట్ యీజ్ రాంగ్ ఆన్ యువర్ పార్ట్·

(ఇంటరప్షన్)

శ్రీ పి· నాగేశ్వరరావు:- ప్రజాస్వామ్యంలో చర్చించవలసి ··

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావు, మీరు యిద్దరు డిస్కషన్‌కు అన్నారు· నాగేశ్వర రావుగారు ఏమంటున్నారో వినండి? 304 ఎలా చేస్తాను అన్నప్పుడు మీరు డిస్కషన్‌లోకి అనవసరంగా పోతున్నారు· సజెషన్ యిస్తే మీకు యిచ్చాను· I will have to see if I may allow this under Rule 304, and wait till tomorrow when they get full information. ఎట్లాగు అయినా డిస్కషన్ చేస్తారు ···

శ్రీ పి· నాగేశ్వరరావు:- మా ఆవేదన వినండి· రాయలసీమలో ప్రతి జిల్లా తగల పడుతున్నది· కొత్త కొత్త జిల్లాలకు వస్తున్నది· పదే పదే ···

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· ఓంకార్:- మమ్మల్ని కూడా మాట్లాడనీయండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:- పట్టపగలు హత్యలు జరుగుతున్నాయి· యింత ఆవేదన చెందుతున్నామంటే, యీ శాసనసభలోనే చర్చించిన ఒక శాసనసభ్యుని ప్రాణాలు రక్షించ లేకపోయారు· వారి కుటుంబ రక్షణకోసం మీరు కూడా ఆదేశాలు యిచ్చారు· కనీస రక్షణ అయినా శ్రీమతి లక్ష్మీదేవమ్మకు యివ్వాలి అని చెప్పారు· ఆయన కుటుంబం అర్థ నాదాలు, రక్తం ఆరకముందే ఆయన పెద్ద కొడుకు హత్యకు గురి అయ్యాడు· అందుకని

3·30 దానిని చర్చించాలి· అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అనే అభిప్రాయంతోనే మేము మాట్లాడుతున్నాము· క్వశ్చన్ అవర జరగాలని తమరు అంటున్నారు· క్వశన్ అవర్‌ను పక్కకు పెట్టి చర్చించవలసిన అంశం· మాకు వున్న సమాచారం మేము చెబుతాము· హోమ్ మంత్రిగారు ఎప్పుడు రిప్లయ్ ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు· ఇప్పుడు వారిని వెంటనే జవాబు చెప్పమని అనడం లేదు· మాకు తెలిసినది ఎవరియితే ప్రాధ్బలంతో గవర్నరుగారిని తీసుకువెళ్ళారో ఆ నారాయణరెడ్డి ఇందులో – మాకు తెలిసిన సమాచారం చెబుతున్నాము తప్ప ఏమి వున్నది? ఎలిబీ క్రియేట్ చేసే వ్యవు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే పక్కదారులు పట్టించినట్లు అవుతుంది· హోమ్ మంత్రిగారు లేచి చాలా బోల్డ్ స్పిరిట్‌లో హి యూజ్ గాన్ అన్ రికార్డ్· నేను కూడా ఖండిస్తున్నాను· ఆవేదనతో చెబుతున్నాము· ఇప్పుడు కాకపోతే తరువాత అయినా చర్చించాలనే అభిప్రాయంతోనే అన్నాను· మేము ఆ స్పిరిట్ తీసుకుంటున్నాము· అందుకనే అడ్జర్నమెంట్ మోషన్‌ను ఎలౌవ్ చేయమని కోరుతున్నాము·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్ష్యా····

మిస్టర్ స్పీకర్:– ఏమి సజెషన్ చేస్తారు· మీకు ఇస్తే ఇంకో నాలుగు పేర్లు తేస్తారు·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్ష్యా, వారు అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు· హోంగార్ బేడర్సే గాకుండా ఇతరులు కూడా కొంత ప్రిలిమినరీ దాని మీద వారి, వారి అభిప్రాయాలు చెప్పారు· నేను తమ ద్వారా సభకు సబ్‌మిట్ చేసాను· ఇప్పటికిప్పుడు పుల్ పర్టిక్యులర్స్ కలెక్ట్ చేయడానికి సమయం చాలదు· సీనియర్ ఆఫీసర్స్, సూపరింటెండెంట్‌తో సహా అక్కడ వుండి· All full particulars with impartial mind to get at the correct persons and to take severe action is going on there.... రేపటికి ఫుల్ ప్రిలిమినరీ పర్టిక్యులర్స్ కలెక్ట్ చేసి సభకు అందించగలను అనే నమ్మకం నాకు వున్నది· తమరు రేపు స్టేట్‌మెంట్ చేయమన్నా నేను చేస్తాను· లేదూ, 304 ఎలౌవ్ చేసి దానిపైన గవర్నమెంట్ రిప్లయ్ చెప్పమన్నా దానికి సిద్ధంగా వున్నాను· గవర్నమెంట్ వర్య తీసుకోవడంలో ఏ మాత్రం అశ్రద్ధ, అలసత్వం మాపడం లేదు· ఉదయం గం· 6–30 లకే ముఖ్యమంత్రిగారు నాకు ఫోన్ చేసి ఎలర్ట్‌గా ఇమీడియట్‌గా ప్రాంప్ట్‌గా యాక్షన్ జరిగేటట్లు చూడమని ఇన్‌స్ట్రక్ట్ చేశారు· నేను కూడా. ఆ లైన్ మీదనే ట్రై చేస్తూ వున్నాను· రేపటికి వివరాలను సబ్‌మిట్ చేస్తాము· శివారెడ్డిగారు చని పోయిన తరువాత వారి కుటుంబానికి సెక్యూరిటీ ప్రోవైడ్ చేశాము· దురదృష్టవశాత్తు ఇలాంటి సంఘటనలు జరుగుతూ వుంటాయి· వాటిని చర్చించుకోవడంలో తప్పు లేదు· ఇలాంటివి జరగకుండా ముందు ముందు ఇంకా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలి· వారి కుటుంబానికి సెక్యూరిటీ ప్రోవైడ్ చేసినప్పటికి దుస్సంఘటన జరిగింది· దీనికి తమరు ఏ షేప్‌లో ఇచ్చినా సరే నన్ను స్టేట్‌మెంట్ చేయమంటే రేపు చేస్తాను· లేదూ, 304 ఎలౌవ్

చేస్తామని అంటే అలాగే సర్· జరగకూడని దుస్సంఘటన జరిగిందనే విషయంలో ప్రభుత్వం కూడా చాలా ఆవేదనతో వున్నది· ప్రభుత్వం ఏదో పెనుకాడుతుందనో, అశ్రద్ధ మాపుతున్నదనే భావన ప్రతిపక్ష సభ్యులకు అక్కర లేదు· దానిని తగు రూపంలో చర్చించుకుంటాము· కఠినమైన చర్య జరిగేటట్లు చూద్దాము·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా·····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా····

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి·

మిస్టర్ స్పీకర్:– అందరికీ అవకాశం ఇవ్వడం అంటే తరువాత మ్మెసూరారెడ్డిగారు సరసింహులుగారు వున్నారు· పేరు తీసినప్పుడంతా అందరూ వస్తారు· డిస్కషన్‌కు ఏమీ వుండదు· సభ జరగదు· ఇలాగే సమయం అంతా సరిపోతుంది·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన కారణం చెప్పుకోడానికి అవకాశం ఇచ్చారు· దయనేసి నా వీజ్ఞప్తి ఏమిటంటే నన్ను మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దు· నేను అనవసరమైన విషయాలలోకి పెళ్లను· హోమ్ మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు· నేరస్థులను వేటాడుతున్నాము, పట్టుకొని తీరుతాం అన్నాడు· చాలా సంతోషం· హోమ్ మంత్రిగారు చెప్పిన దానికి నేను వ్యతిరేకినీ కాను· ఇదే శాసన సభలో తీవ్రమైన చర్చ జరిగిన తరువాత 24 గంటలు గడవక ముందే తండ్రి శేషారెడ్డిగారు చనిపోయారు· ఆయన చనిపోయి సంవత్సరం గడవక ముందే ఆయన పెద్ద కుమారుడిని అత్యంత దారుణంగా హొట్టన పెట్టుకుంటే మానవత్వం వున్న ఏ మనిషికి అయినా, కఠిన శిలక్కైనా మనస్సు కరగుతుంది· కన్న కడుపు, వెంబడి, నేబడి ఒక కుటుంబంలోని వ్యక్తులను చంపడానికి తీసుకున్న దుర్మార్గులు రాక్షసులమైన వారు ఈ రకంగా జరగుతూ వుంటే ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు వున్నాయా? ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు వున్నాయని చెప్పి ఏ సభ్యుడు అయిన ప్రశాంతంగా కూర్చుని మాట్లాడే అవకాశం వున్నదా? ప్రజా ప్రతినిధులు ఇంత మంది వున్న ఈ శాసనసభలో దీనికంటే ఇంక ఏమి వున్నదో బయట ప్రజలు భావిస్తే ఏ రకమైన తప్పు అవుతుంది? అదే పనిగా రాయలసీమ ప్రాంతంలో మర్డర్స్, మీద మర్డర్స్ జరగుతూ వెళ్లగా శాసన సభ్యుడి హత్య జరగడంతో బాబు అయన కుమారుడికి రక్షణ ఇవ్వమని కోరిన తరువాత కూడా వేటాడి చంపిన తరువాత ఇంతకంటే అర్జంట్ అయిన విషయాలు ఇక ఏమి వుంటాయి? క్వశ్చన్ అవర్ ఒక గంట పోయినందు వలన నష్టం ఏమిటి? ప్రభుత్వం ప్రతిష్టకు పోవలసిన అవసరం లేదు· హోమ్ మంత్రిగారు చాలా హుందాతనంగా చెప్పారు· నేను అదే విధంగా గౌరవనీయులైన

వివరణ నిమిత్తం కోరిన అంశం:– వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

రోశయ్యగారిని, సమరసింహారెడ్డిగారిని కోరుతున్నాను; వారందరూ దీని మీద ఆవేదన చెందుతున్నాం అన్నారు; సంతోషం కాబట్టి దీని మీద చర్చ జరిగితే కొంపలు ఆరిపోయేది ఏమి లేదు; అందుకని ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేరస్థులను సహించదనే భయం రావాలన్నా అదుపు రావాలన్నా ఇక్కడ మీగతా కార్యక్రమాలు పక్కకు పెట్టి ఇది చర్చించాల్సిన అవసరం వున్నదని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము; 24 గంటలలోపల శివారెడ్డిగారు చనిపోవడం, ఆయన కోడుకు "అయ్యా నా ప్రాణానికి ముప్పు వున్నది, రక్షణ యివ్వ" మని హోమ్ మంత్రిగారిని, గవర్నర్‌గారిని ఆశ్రయించిన తరువాత కూడా తగినంత రక్షణ యివ్వలేదని స్వర్గీయ శివారెడ్డిగారి భార్య స్వయంగా పత్రికాముఖంగా చెప్పుకున్నది. మంత్రులకు కూడా విన్నవించుకున్నది. తగినంత రక్షణ యిచ్చినట్లయితే ఆయన కాపాడబడే వాడని చెప్పింది. నేను మనవిచేసేది ఏమిటంటే ఇందులో ఆయన తమ్ముళను ఆయనను చంపితే ఈయన పెంటాడి ఈయనను చంపాడు, అనే పద్ధతిలో నారాయణరెడ్డిగారిపైన ఆరోపణలు వస్తూ వున్నాయి. దానికి తగిన సాక్ష్యధారాలు వున్నాయనే పేరుతో కనబడుతున్నాయి. హోమ్ మంత్రిగారు నేరస్థులను వేటాడుతున్నామని స్పష్టంగా చెప్పారు. ఏ రకంగా జరిగిందనే దానికి ఏ రకమైన అస్కారం లేదు. ఆ నేరస్థులు ఎవరో బయటకు రావాలి? ఇంతకంటే అర్జంట్ అయిన సమస్య లేదు. రాయలసీమలో కూంబింగ్ ఆపరేషన్ జరగాలి. ఏ పార్టీకి చెందిన వారు అయినా , దొంగ లైసన్స్‌లు వున్నా, బాంబులు వున్నా, ఇలాంటి గుండాలు అందరినీ బయటకు లాగాలి. చర్య తీసుకోవాలి. ఈ సమస్య మీద చర్చ జరపవలసిన అవసరం వున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా ఇప్పుడు బయట అనేక సంఘటనలు జరగుతూ వుంటాయి. కానీ పబ్లిక్ ఇంపార్టెన్స్ అన్ని సంఘటనలకురాదు. ఈ సమస్యకు ఎంత పబ్లిక్ ఇంపార్టెన్స్ వున్నదినేది బయట తిరిగే వారికి అగుపడుతుంది. ఒక శాసన సభ్యుడు తనకు ప్రమాదం వున్నదని చెప్పిన తరువాత రక్షణ కల్పించామని స్పీకర్‌గారు ఆదేశాలు ఇచ్చిన తరువాత 24 గంటలలోనే హైదరాబాద్ నడిబొడ్డులో మర్డర్ చేయబడ్డారు. ఆ తరువాత ఆయన కొడుకును ఇప్పుడు మర్డర్ చేశారు. ఈ రకమైన మర్డర్స్‌ను సామాన్యమైన మర్డర్స్‌గా ఎవ్వరయినా తీసుకుంటే అది చాలా పొరపాటు అవుతుంది. ఇవి రాజకీయ హత్యలు, కావాలని అధికారంలో వున్న వాళ్లు చేసిన హత్యలు. అధికారంలో వున్న వాళ్లు మంత్రులు కానీ, ఇంకొకరు కానీ, వారు స్వయంగా వుండవలసిన పని లేదు. వారి మద్ధతుదారులు, వారు పెంచి పోషించిన మాఫియా గ్యాంగులు ఈ పని చేస్తూ వుంటాయి. ఈ సందర్భంలో గమనించవలసినది ఏమిటంటే ఇదివరకు వున్న ప్రభుత్వాలు ఏదో డబ్బులు తిన్నా, ప్రభుత్వ భూములు తిన్నా, ఇప్పుడు ఈ ప్రభుత్వం మనుషులను తినే ప్రభుత్వంగా తయారు అయింది.

(ప్రతిపక్ష పార్టీల నుంచి హర్షధ్వనాలు)

ఈ ప్రభుత్వం తన పతనానికి ఇది మరొక అదనంగా చేసుకున్న మహాపాపం. ఏది

ఏమయినప్పటికి ఈ రోజున ఆవేశాలు, కావేశాలు, ఏదో మెజారిటీ వున్నదని, నోరు వున్నదని సమర్థించుకోవచ్చు, మట్లాడుకోవచ్చు.

(అధికార పక్షం నుంచి మట్లాడుటకు ప్రయత్నించుట)

వారు ఏదో అంటున్నారని నేను భయపడవలసిన అవసరం లేదు. నా మాట నేను చెబుతున్నాను.

Mr. Speaker:- (Interruptions) I have allowed him to speak.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా....

శ్రీ కె. రోశయ్య:- సర్, చంద్రబాబునాయుడుగారిని కూర్చోబెట్టి మమ్మలను మట్లాడమంటే మట్లాడుతాము. లేకపోతే లేదు. స్పీకర్‌గారికి, వారి డిస్‌క్రిషన్ ఉపయోగించే అధికారం లేదు, వారి డిక్టేషన్‌తో స్పీకర్‌గారు నడవాలి, మీ డిక్టేషన్‌తో మేము నడవాలి ఈ ధోరణి బాగా లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మా ఆవేదన వారికి ఏమి తెలుసు.

శ్రీ కె. రోశయ్య:- మీకంటే ఎక్కువగా మాకు ఆవేదన వున్నది. చంద్రబాబునాయుడుగారు చేతులతో ఎంత ఆవేదన వ్యక్తం చేశారో అంత ఆవేదన మాకు వున్నది. ఆవేదన లేని వాడు మనిషి కాదయ్యా. నువ్వే కాదు. మానవత్వం వున్న ప్రతీ ఒక్కరికి ఆవేదన వుంటుంది. నీకే ఆవేదన ఏమిటి? అందరికి వుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయనకు మైక్ వస్తుంది, మాకు ఉ. రాదా? ఇదేమిటండీ? ఇదేం న్యాయం? 9.40

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను చేసినంత న్యాయం ఎవరూ చెయ్యలేరు.

శ్రీ ఎం. ఓంకార్:- ఈ సంఘటనలు ఇంతటితో ఆగుతాయి అనుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఓంకార్ గారికి అడ్డం రావడం నా అభిమతం కాదు. వారు మాట్లాడితే మాట్లాడనివ్వండి. ఎవరు మాట్లాడినా వింటూ కూర్చుంటాము. చెయ్యగలిగింది

ఏమీ లేదు· సమాధానం చెప్పవలసి వచ్చినప్పుడు చెబుతాము· నా విజ్ఞప్తి ఏమంటే, స్వీపింగ్‌గా, ఈ ప్రభుత్వము, ప్రభుత్వంలో గల వారు డెరెక్ట్‌గా ఉండక్కరలేదు, ఎవర్నైనా వీరి తరపున తాబేదార్లుగా అంటే ఇది ఏ మాత్రం సబబు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– జస్ట్ ఎ మినిట్···

శ్రీ కె· రోశయ్య:– అది వారి రైట్· వారు మాట్లాడేటప్పుడు·

శ్రీ ఎ· జగదీష్:– అధ్యక్షా···

మిస్టర్ స్పీకర్:– వారు మాట్లాడితే మీరు పెంచుతున్నారు, దించరు·

శ్రీ కె· రోశయ్య:– అవతల వైపు నుంచి వారు పరుషమైన మాట మాట్లాడినా కదలగూడదు, రియాక్షన్ ఉండగూడదు· మేము ఏదయినా తిరిగి సమాధానం చెడితే, స్వీపింగ్ రిమార్క్స్ పాస్ చెయ్యకూడదు· నర్సంపేట – ఓంకార్‌గారి నియోజకవర్గంలో – మొన్న ఎవరో అన్నారు వారే బాధ్యులుగా ఉండి గంజాయి పండిస్తున్నానని ఎవరో పనికిమాలిన వాడు అన్నారు· దానిని మేము అంత అంగీకరించాలా? మేము కూడా సపోర్ట్ చెయ్యాలా? అదే తెచ్చి ఇక్కడ చదవ మంటారా? చెప్పండి ఓంకార్‌గారూ, వారు సీనియర్ సభ్యులు, సంయమనంతో మట్లాడాలి· స్వీపింగ్ రిమార్క్స్ వద్దు వారికి సఫిషియెంట్ ఇన్‌ఫర్మేషన్ ఉంటే రోశయ్య దీనికి బాధ్యుడు అంటే ఆ మాట చెప్పమనండి· అడ్డు రావడం లేదు ప్రభుత్వంలో గల వారంతదరూ బాధ్యులే అంటే, ఆ రకమైన మాటలు మట్లాడడం న్యాయం కాదనే మాట చెబుతున్నాను· వారికే వదిలిపెడుతున్నాను· వారు మాట్లాడదలచుకుంటే తమరి అనుమతితో మాట్లాడమనండి·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· ఓంకార్:– రోశయ్యగారికి ధన్యవాదాలు· నేను డివియేట్ కాదలచుకోలేదు·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– టోటల్ డిస్ట్ ఈజ్ 'మమ్మల్ని మాట్లాడనివ్వండి'·

శ్రీ ఎం· ఓంకార్:– మనకు గల పరిధులను దృష్టిలో పెట్టుకుని మాట్లాడవలసి వచ్చినప్పుడు వ్యక్తుల పేర్లు తీయడం సబబు కాదు· వ్యక్తులు ప్రభుత్వంలో భాగంగా

ఉన్నప్పుడు, ప్రభుత్వాన్ని, ప్రభుత్వంలో ఉండే మంత్రులను, అనకతప్పదు, కేవలం ఈ మర్డర్స్ ఇంతటితో అగుతాయి అనడానికి వీలు లేదు· ఇంకా ఎంత దూరం పోతుందో? శివారెడ్డి భార్య వారి బంధువులు ఎంత మంది పోతారో చెప్పడానికి లేదు· ఇక్కడ ఈ ప్రభుత్వంలో గల కొందరు వ్యక్తులను కానీ, ప్రభుత్వాన్ని కానీ విమర్శించిన వారికి ప్రాణ భయం లేదని అనుకోవడం కూడా తప్పు· వారికి కూడా ఆ ప్రమాదం ఉంటుంది· హైదరాబాదు నడిబొడ్డున జరగుతుందా, మరొక చోట జరుగుతుందా అన్నది చెప్పడానికి లేదు· ఈ ప్రభుత్వాన్ని విమర్శించరాదు· విమర్శిస్తే చావగొడతామనే వాతావరణాన్ని కల్పించ దలచుకున్నారా?

(ఇంటరప్షన్స్)

చివరకు ఇదే కాదు గ్రూప్ తగాదాలతో వారిల్లో కూడా ఎంత మందికి రక్షణ ఉంటుందనేది సందేహాస్పదమే, రాయలసీమలో గ్రూపు· తగాదాలు పెచ్చరిల్లుతున్నాయి· కాంగ్రెస్ పార్టీలోనే ఎంత మంది చస్తారో, ఎంత మంది ఉంటారో, ఏ గ్రూపు ఉంటుందో, ఏది ఉండదో అనేది నమ్మకం లేదు· వారు చస్తే చచ్చారు, రాష్ట్ర ప్రజలలో కలుగుతున్న అభిప్రాయం ఏమంటే అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా, శాంతి భద్రతలను కాపాడే వ్యవస్థ అంటూ ఒకటి ఉందా? తప్పు జరిగితే ఎత్తి చూపే నాధుడు ఉన్నాడా అనిపిస్తోంది· ఈ తప్పు ఎత్తి చూపే విధానం కానీ సమాధానం కానీ ఉందా? సమాధానం ఎవరు చెప్పాలి? అధికారంలో గల వారు చెప్పాలి· నా మీద గంజాయి ఆరోపణ చేశారు· నేను ఇది వరకే శాసన సభలో చెప్పాను· గంజాయితో నాకు సంబంధం ఉంటే నేను ఉరి వేసుకుంటాను అన్నాను· రుజువు చెయ్యమని అన్నాను·

మిస్టర్ స్పీకర్:– డీవియేట్ కావద్దు·

శ్రీ ఎం· ఓంకార్:– డీవియేట్ కాను· కాదలచుకోలేదు·

(ఇంటరప్షన్స్)

సమరసింహారెడ్డిగారు, రోశయ్యగారు చాలా తెలివిగల వారు· ఏదో సపోర్ట్ చేసినట్లు చెయ్యాలి· జరిగింది జోల పాట పాడాలి· సమస్యను డైవర్ట్ చెయ్యడంలో వారు మహా ఘనులు· కానీ నేను డైవర్ట్ కాను· ఎందుకంటే నాకు ఆ మాత్రం నిగ్రహం ఉంది· తప్పు చెయ్యనప్పుడు భయపడే పని లేదు· గుమ్మడి కాయల దొంగ అంటే భూజాలు తడుముకునే పని లేదు· ఏమొచ్చిందండీ? మ్నెసూరారెడ్డిగారు రాత్రి ఎక్కడ ఉన్నాడని చెప్పుకోవలసిన అవసరం ఏమొచ్చింది?

శ్రీ కె· రోశయ్య:– ఆయన మీద ఆరోపణ చేస్తే వినపడలేదా? వారెక్కడున్నారో చెప్పుకోవలసిన పని లేదా? డైరెక్ట్‌గా ఆయన మీద మాట్లాడితే ఓంకార్‌గారికి వినిపించలేదా?

ఏం భుజాలు తడుముకోవడమ్తుండీ? ఓంకార్‌గారు అనుభవం గలవారు. విద్యాధరరావుగారు లేచి డిన్నర్ కూడా తీసుకోకుండా వెళ్ళాడు. అంటే నోరు మూసుకుని కూర్చోవాలా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- వారి హర్షామోదాల కోసం వారికి అనుకూలంగా మాట్లాడదలచుకోలేదు. వారు అనుకూలంగా మట్లాడితే శభాష్. నేను ఇటు వారికి కూడా అనుకూలంగా మట్లాడదలచుకోలేదు. నేను కేవలం పబ్లిక్ ఇంటెర్‌స్ట్‌తో మట్లాడుతున్నాను. ఈనాడు ప్రభుత్వం అనేది ఉందా? ప్రభుత్వం ఉన్న తరువాత ప్రజలకు జవాబుదారీగా, జరిగిన సంఘటనలకు....

మిస్టర్ స్పీకర్:- డిస్కషన్‌కు రావాలని అందరూ కోరినప్పుడు రానివ్వకుండా మనందరం మట్లాడితే ఎట్లా?

శ్రీ ఎం. ఓంకార్:- సరైన ప్రశ్న వేశారు. మమూలు పరిస్థితులలో కనుక అయితే....

మిస్టర్ స్పీకర్:- ఎం చెయ్యమంటారు?

శ్రీ ఎం. ఓంకార్:- మేమే సజెస్ట్ చేసేవారం. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము దానిని 304 క్రిందనో, మరొక రూపంగానో డ్రైవర్ట్ చెయ్యండి అనేవారం. కానీ ఇది అటువంటిది కాదు. అసలు రాష్ట్రంలో ఇటువంటి హత్యలు ప్రభుత్వ వత్తాసుతో ప్రభుత్వంలో గల వ్యక్తుల వత్తాసుతో జరుగుతుంటే అడిగే వారున్నారా అని ప్రశ్నిస్తున్నాను. ప్రజల యొక్క అనుమానాలు, అభిప్రాయాలు నిజంగా ప్రతిబింబం కావాలంటే శాసన సభ యొక్క సాధారణ కార్యక్రమాలను విడిచి, చర్చించడం చాలా అవసరమని భావించే దీనిని బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సమాచారం లేకుండా డిస్కషన్ చెయ్యాలంటున్నారా? నా అభిప్రాయం, మొత్తం తెప్పించుకుని చేస్తే మంచిదని.

శ్రీ ఎం. ఓంకార్:- దీనిలో రెండు అంశాలున్నాయి. ఇది సాధారణ సమస్య మీద అయితే సరైన సమాచారం లేకుండా మంత్రిగారిని ప్రకటన ఇవ్వమని అడగడంలో సబబు ఉండదు కానీ ఇది అసాధారణ పరిస్థితి. మంత్రిగారికి రావలసిన సమాచారం వచ్చింది. ఇంకా వివరాలు కావాలంటే వస్తాయి. సమాచారం లేకుండా మంత్రిగారున్నారంటే నమ్మశక్యంగా లేదు. సమాచారం లేకుంటే, ఒక గంట తరువాత సమాధానం ఇస్తామని చెప్పమనండి. అధికారుల నుంచి సమాచారం తీసుకోమనండి. అధికారుల నుంచి వచ్చే

సమాచారం, సభ్యులు తెలిపిన సమాచారం సమన్వయం చేసుకుని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, కొంత కాలం క్రింతం దాదాపుగా 10, 15 సంవత్సరాల క్రితం కావచ్చు, నర్సంపేట నియోజకవర్గంలో చాలా మర్డర్స్ జరిగాయి. కాంగ్రెస్ కార్యకర్తలు చచ్చారు. ఎం.సి.పి.ఐ కార్యకర్తలు చచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చచ్చిన దానిపై వారు బాధ్యులా? లేకపోతే ఎం.సి.పి.ఐ కార్యకర్తలు చచ్చిన దానిపై మేము బాధ్యులమా? అది చెప్పమనండి వారిని. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతమంది చనిపోయారో దానికి ఓంకార్‌గారు బాధ్యత తీసుకుంటారా? ఓంకార్ సపోర్టర్స్ చంపారు. అక్కడ ఘర్షణలు ఉన్నాయి. ఫ్యాక్షన్ ఫైట్స్‌వల్ల చనిపోయారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఓంకార్‌గారు చంపించారు అన్నది ఒప్పుకోమనండి. ఎంత మందిని చంపారండీ కాంగ్రెస్ కార్యకర్తలను? వీరి నియోజకవర్గంలోనే ఎంత మందిని చంపారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– వారు డెవర్ట్ చేస్తున్నారా? వారి చర్యను సమర్థించుకుంటున్నారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఫ్యాక్షన్ పాలిటిక్స్ గురించి ఓంకర్‌గారికి మాట్లాడే హక్కులేదు. ఓంకార్ గారికి ఆ అర్హత లేదు. ఆయనే స్వయంగా ఫ్యాక్షన్స్ లీడర్. ఎన్ని మర్డర్స్ చేసి బావిలో పడేశారండీ? ఎన్ని మొండాలను కోయించారండీ? ఎన్ని బొక్కెన్లను బావిలో పడేశారండీ? ఎంత దుమారం లేపారండీ? ఆయన నియోజవర్గంలో ఎంత గంజాయి పండిస్తున్నారు. మా జిల్లాలో ఆయన నియోజకవర్గంలో పండించేంత గంజాయి ఎవరి నియోజకవర్గంలోనూ లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:– సర్, సర్, నాకు అవకాశం ఇవ్వండి....

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అందుకే ఆయనను పార్టీ నుండి బహిష్కరించారు కదా?

శ్రీ ఎం. ఓంకార్:– ఒక్క సెకెండ్.

(ఇంటరప్షన్స్)

వివరణ నిమిత్తం కోరిన అంశం:- వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రభుత్వం వారిదా, ఓంకార్‌గారిదా? ప్రభుత్వం ఏమయింది? వీరి సంబంధంతో నడుపుతున్నారా? ఇదేమిటి?

(ఇంటరప్షన్స్)

ఉ. 9.50 సర్, ఓంకార్‌గారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, అధ్యక్షా.

శ్రీ ఎం. ఓంకార్:- ఒక సెకండ్ మైక్ ఇవ్వండి సర్.

శ్రీ ఎ. ధర్మారావు:-అధ్యక్షా, తమరు కూడా బాధ పడుతున్నట్లున్నారు చర్చ తీరు పట్ల. ఒక్కటి మనవి చేస్తాను. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద క్వశ్చన్ అవర్ కూడా...

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- పేరు తీసి మాట్లాడుతున్నారు. మాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎ. ధర్మారావు:- అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన దాని మీద క్వశ్చన్ అవర్‌ను కూడా శాతరు వేయకుండా దాదాపు గంటన్నర నుంచి చర్చ జరుగుతోంది. ఇంత వరకూ ఇన్వెస్టిగేషన్ తాలూకు కరక్టు ఫ్యాక్ట్స్ కాని, ప్రాతిపదిక గానీ లేకుండా ఎవరికి తోచిన అభిప్రాయాలను వారు చెప్పుకుంటూ పోతుంటే ఈ సమస్య ఎక్కడకు పోతుంది? ఈ సమస్యను ఎటుబడితే అటు విస్తరింప చేసుకుంటూ కొంతసేపు మైసూరారెడ్డి పేరు, మరి కూడా కొంతసేపు ఓంకార్‌గారి మీద అంత దూరం ఈ చర్చలు పోతున్నాయంటే న్యాయంగా లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- నాపేరు తెచ్చినా నాకేమీ భయం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇది సబబు కాదు, మనం విషయానికి కన్‌ఫైన్ అయ్యి పర్పస్‌ఫుల్‌గా చర్చ జరుపాలి ఓంకార్‌గారు ఒకటి అన్నారు. ప్రభుత్వం ఉన్నదా? రక్షణ ఉన్నదా? చర్చ జరుగుతుందా? న్యాయం జరుగుతుందా అన్నారు. అవన్ని ఉన్నాయని నిరూపించడానికే చర్చకు రెడీ అని చెప్పాను. ప్రభుత్వం ఉంది. ఇంపార్షియల్‌గా చర్చ తీసుకుంటుంది. న్యాయాన్ని పరిరక్షిస్తుంది. అవన్నీ రుజువు చేసుకోవడం కోసం చర్చించడానికి నేను సిద్ధం అని చెప్పాను మొదట. దానికి సమయం, సందర్భం, ఔచిత్యం ఉంటుంది. ఇప్పుడు ఇన్వెస్టిగేషన్ రికార్డ్ ఇన్‌ఫర్మేషన్ లేకుండా, చాలీ చాలని ఇన్ఫర్మేషన్‌తో, అవకతవలకల ఇన్‌ఫర్మేషన్‌తో, అసంపూర్ణ ఇన్‌ఫర్మేషన్‌తోను మనం మన

అభిప్రాయాలను ఇక్కడ వెలిబుచ్చితే సమస్యకు న్యాయం చేసినవాళ్లంకాము. పరిపూర్తిగా ఈ సంఘటనకు మేము న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారున్నారు. ప్రభుత్వం మొత్తం ఉంది. రేపు నన్ను స్టేట్‌మెంట్ చేయమంటే నేను రెడీగా వస్తాము. ఫ్యాక్ట్స్ చెబుతాను. లేదు వారికి దాని మీద క్లారిఫికేషన్స్ అడగడానికి తమరు అవకాశం ఔట్‌ఫేవే వెళ్లి ఇచ్చినా దానికి కూడా నేను సిద్ధ పడతాను. లేదు రేపు 304 ఎలా చేసి చర్చ చేయమంటే దానికి కూడా నేను సిద్ధపడతాను. ప్రభుత్వం వెనుకాడదు. ప్రభుత్వం ఈ విషయంలో బాధ పడుతోంది. న్యాయం చేయాలనే పట్టుదలతో ఉంది, ఇంతటితో దీనిని ముగించి ఫర్థర్ కార్యక్రమం చేపడితే బాగుంటుంది.

(మ్మెకులు ఆపుచేయమని ఆదేశించి, గౌ. స్పీకరుగారు మౌనం వహించారు)

శ్రీ ఎం. ఓంకార్:– నాకు ఒక్క సెకండ్ అవకాశం ఇవ్వండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఎవరికీ అవకాశం ఇవ్వరా?

శ్రీ కె. విద్యాధరరావు:– గంజాయి విషయం అవన్నీ తెచ్చారు. ఓంకార్‌గారికి అవకాశం ఇవ్వండి. ప్రభుత్వంలో అందరి సంగతులు తేలుతాయి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– స్పీకర్ సర్....

శ్రీ కె. విద్యాధరరావు:– స్పీకర్‌గారు మౌనంగా ఉంటే ప్రయోజనం లేదు. జస్టిఫికేషన్ లేదు. సమస్య పరిష్కారం కావాలి.

డా. టి. రాజేశ్వరరావు:– తమరు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. తమరు ఎవరికయినా అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– హౌస్ నడవాలి. ఓంకార్‌గారి ఆరోగ్యం బాగోలేదు. వారు నిలబడే ఉన్నారు. వారిని హుర్తి చేయనివ్వండి.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– సర్, మీరు ఏ పరిస్థితులలోనూ కూడా నిస్సహాయతగా కూర్చుంటే కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– తమరు ఒక నిర్ణయం తీసుకుని హౌసును నడపండి. మేము చెప్పవద్దా? అనేక సమస్యల గురించి రూలింగు ఇచ్చారు. ఆ రూలింగు ఏదయినా దానికి కట్టుబడిఉన్నాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్ష, తమరు మౌనం వహిస్తే ఎలా?

శ్రీ ఎం.బి. చౌహాన్:- మీ మౌనాన్ని విడనాడండీ.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- దయచేసి ఓంకార్‌గారికి అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరే చూడండి. ఏం జరుగుతోందో హౌసులో. మీరే చూడండి సర్. మా ఆవేదనను, బాధను అర్థం చేసుకోండి. ఇది పరిష్కారం కాదు.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- సభను 10 నిముషాలు వాయిదా వేసి నడపండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మా మీద దయచూపండి సర్. మైక్ ఇవ్వండి.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- అవకాశం ఇవ్వండి సర్..

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, చెప్పనివ్వండి. మైక్ ఇప్పించండి.

డా. టి. రాజేశ్వరరావు:- సభను వాయిదా వేయండి, అందరితో చర్చించండి.

ఉ. 10.00 శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- స్పీకర్ సార్, మైక్ ఇవ్వండి. అధ్యక్ష...

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అట్లా కూర్చుంటే ఎట్లా సార్... దయచేసి హౌస్ నడిపించండి సార్..... ఏదో నిర్ణయం తీసుకోండి సార్. ఓంకార్‌గారిని మాట్లాడనివ్వండి. అందరికి అవకాశం ఇవ్వండి. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోండి. సార్... గవర్నమెంట్‌కు ఇన్ని ఫెసిలిటీలు ఉన్నాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాత్రి జరిగింది. ఫొన్లు ఉన్నాయి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రాష్ట్రం అంతా నాశనం అయిపోతోంది. అసలు ప్రభుత్వం నిజంగానే లేదా? ప్రభుత్వానికి వ్యవస్థలేదా? ఏమిటండీ? ఇన్వర్మేషన్ రాదా?

Mr. Speaker:- Please resume your seats. I said resume your seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అవకాశం ఇవ్వండి సార్.

Mr. Speaker:- I asked all the Hon'ble Members to resume their seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మైక్ సార్.

Mr. Speaker:- Atleast for one minute - whether we can observe silence, I wanted to see.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రెండు నిముషాలు సైలెన్స్ అబ్జర్వ్ చేయించండి సార్.

మిస్టర్ స్పీకర్:- నేను మీ సభ్యులందరికే చెబుతున్నాను. కొంచెం వినండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సంతాప తీర్మానం...

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికి ధర్మారావుగారు చెప్పినా, మీరు వీన్నా ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టి 304 రేపు ఎలా చేస్తాను. మొదటి ప్రయారిటీ దానికి ఇచ్చి క్వశ్చన్ అవర్ కాగానే వీత్‌అవుట్ జీరో అవర్ 304 ఎలా చేస్తాను. రేపు ఎన్ని అనుకున్నా బాధలేదు. ఎక్సెప్ట్ అన్‌పార్లమెంటరీ వర్డ్స్. 304 రేపు ఎలా చేస్తున్నానను కనుక రెగ్యులర్ బిజినెస్‌లోకివోండి రేపు మీ సమాధానాలు వున్నా, ఆరోపణలు వున్నా రేపు చేసుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- కొంత చర్చ జరిగింది.

Mr. Speaker:- I have given it. I have to make them, maintain silence. నామాట వినకుంటే బాగుండదు. 304 రేపు జీరో అవర్ లేకుండా ఇక్కడి వాళ్ళు కూడా ఎన్నయినా మాట్లాడవచ్చు అంటున్నాను. I am going to allolw immediately after the Question Hour is over. ఏమి రాఘవ రెడ్డిగారూ, ఇంతకన్నా మంచి డిసిషన్ ఏమి ఉండదు. మొనానికి బ్రేక్ వేశాను. మట్లాడితే మాధవరెడ్డి అటువంటి వాళ్ళు మరి ఎక్కువ మట్లాడుతారు. కూర్చుంటే ఎందుకు కూర్చున్నారు అంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రెపటికే పెట్టండి సార్.

శ్రీ కె. విద్యాధరరావు:- ఓంకార్ గారిని మాట్లాడనివ్వకుండా కూర్చోపెట్టారు. నర్సింహులు చెప్పేది వినండి. మాకు అవకాశం ఇవ్వండి. ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే, మాకు అవకాశం ఇవ్వకపోవడం సమంజసం కాదు సార్. ఇంతకు శేషయ్యగారు ఎలిబీ సృష్టిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– రేపు 304 లో ఎన్ని అనుకున్నా బాధలేదు· అన్‌పార్లమెంటరీ కాకుండా· ఓంకార్‌గారు వింటారు· నర్సింహులు వింటారు·

శ్రీ కె· విద్యాధర రావు:– దయచేసి ఒక్క అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– 304లో రేపు ఎన్ని అనుకున్నా అవకాశం ఇస్తాను· Letuscome to a conclusion now.

శ్రీ కె· విద్యాధరరావు:– వాస్తవాన్ని తప్పుదారి పట్టించడం మీకు అలవాటయి పోయింది· వాయిదా అడుగుతుంటే తప్పు దారి పట్టించడం అలవాటయింది·

మిస్టర్ స్పీకర్:– సమస్య తేలేట్లు లేదు· I have given this one also- I hope every Member will hear me please. ఎవరూ అడగలేదు· నా అంతట నేను చెబుతున్నాను· Please hear me.

శ్రీ కె· విద్యాధర రావు:– దయచేసి మీరు నరసింహులుగారికి అవకాశం ఇవ్వండి· ఓంకార్‌గారిని విత్‌డ్రా చేసుకున్నా నాకు అభ్యంతరం లేదు· నరసింహులు మీద ఆరోపణ చేయడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– మ్నెసూరారెడ్డి పేరు తీసినా, ఆయనకు కూడా ఇపాను· రేపు ఎన్నయినా క్లారిఫికేషన్లు అడగండి· Again you are raising.

(Interruptions)

Again - I am asking you to resume your seats. Please listen to me. మీరు వినకుంటే నేనేవి చేయను?

Sri K. Vidyadhara Rao:- Sir, this is not pertaining to the issue... please permit me Sir. మీరు అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పినా మీరు ఫాలో కాకుండా··· ఓంకార్‌గారు విన్నారు· మ్నెసూరారెడ్డి విన్నారు· రేపు 304 ఎలా చేసి మీకు ఛాన్స్ ఇస్తాను· I hope every Member will hear me please. నేను విద్యాధర్‌గారికి చెప్పాను· ఓంకార్‌గారి మీద వచ్చినా, నర్సింహులు మీద వచ్చినా మాట్లాడే సమయం రేపు ఉంటుంది· 304లో మీమీద వున్న అబ్జక్షన్స్‌ను కూడా చెప్పుకోవచ్చు·

శ్రీ పి. నాగేశ్వర రావు:- మీ రూలింగ్‌ను ఒప్పుకుంటాము. ఓంకార్‌గారిని మధ్యలో ఆపివేశారు మెన్సూరారెడ్డిగారిని మధ్యలో ఆపివేశారు.

మిస్టర్ స్పీకర్:- నేను వారిని కోరుకున్నాను. రేపు మాట్లాడమని.. ఇద్దరికే రేపు ఇస్తాను. ఇప్పుడు కాదు. నర్సింహులుకు కూడా రేపు ఇస్తాను. 304 అన్న తరువాత వినకుండా మౌనం అర్థాంగీకారం ఇద్దరికి. మరేది చెప్పినా వినకుంటే నేనేమి చేయను? I am not responsible for Mr. Omkar's or Mr. Narasimhulu's issues.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎవరు చేశారో ఆ మర్డరర్ల పేర్లు దీంట్లో వున్నాయి. మెన్సూరారెడ్డిగారు మాట్లాడినా కొంత వాస్తవం తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్:- ఎంత చెప్పినా వినని వాళ్లకు నేనేమి చెబుతాను?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- సరిగా చెప్పారు. వాళ్ల ఆవేదన అర్థం చేసుకోండి. ప్రతిపక్షం వారి మనిషి చనిపోయివున్నాడు. వాళ్లకు ఎంతో ఆవేదన ఉంటుంది. మనకు ఎంతో ఆవేదన ఉంది.

మిస్టర్ స్పీకర్:- 304 రేపు అలౌ చేస్తున్నాను. తరువాత కూడా ఏమిటండి? మీరు ఎక్కడ ఫాలో అవుతున్నారు?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను మీ సూచనను బలపరుస్తున్నాను. ఓంకార్‌గారు మధ్యలో ఆపివేశారు. నర్సింహులును కూడా.....

మిస్టర్ స్పీకర్:- ఓంకార్‌గారిని రిక్వెస్ట్ చేశాను. రేపు ఇస్తాను. Atleast once మీ ఆవేదన అర్థం చేసుకొనే చెప్పాను. ఆవేదన అర్థం చేసుకొనే రేపు 304కు ఇచ్చాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆవేదన అర్థం చేసుకొని ఏమి చేస్తున్నారు? అసెంబ్లీ ఇంపార్టెంట్ అంటున్నారు మీరు. రాష్ట్రం తగులబడిపోతుంది సార్. మీరు అర్థం చేసుకోకపోతే ఎట్లా. రెండు నిముషాలు ఇవ్వండి మా బాధ చెప్పనివ్వండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా ఆయనకు ఒక నిమిషం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారూ, మీరు ఎందుకు అర్థం చేసుకోరు? ఉ. 10.10
నరసింహులుకు, ఓంకార్‌గారికి ఇచ్చిన తరువాత వారికి ఇస్తాను. దయచేసి అర్థం చేసుకోండి అన్నాను. I am not giving to anybody also. I will allow

tomorrow'. Leave it now. Again, I am not allowing. Tomorrow there is 304. You can speak.

శ్రీ బి· వెంకటేశ్వర రావు:– ఓంకార్‌గారు మధ్యలోనే ఆపేశారండీ·

మిస్టర్ స్పీకర్:– ఓంకార్‌గారితో నేను కోరాను· రేపు మాట్లాడమని అన్నాను· రేపు 304లో వారికి స్పెషల్ పర్మిషన్ ఇస్తాను·

(శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు నీలబడి ఉండగా·····)

ఇక మీరు ఒప్పుకోకపోతే, నేను ఏమి చేయలేను·

శ్రీ కె· విద్యాధర రావు:– సమరసింహారెడ్డిగారికి ఇచ్చిన తరువాత నాకు ఇస్తానని చెప్పారు·

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు నేను తీసుకున్న డెసిషన్ చెప్పుతున్నాను· మీరు రేపు నాలుగు సార్లు తీసుకోండి· అగేన్····· ఐ కాంట్ అలో···· రేపు 304లో ఇస్తాను·

శ్రీ కె· విద్యాధర రావు:– ఇప్పుడు చర్చించాలి· రేపు అక్కర లేదు·

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పింది ఒక్కనాడు అయినా వింటే ఈ దేశం బాగుపడేది·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– మేము వింటున్నాం కాబట్టి ఇన్ని దురాగతాలు జరుగుతున్నాయి·

మిస్టర్ స్పీకర్:– అందుకే మీరు వినరని చెప్పాను·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– హత్య విషయంలో ఎవరు ప్రోత్సహించింది···

మిస్టర్ స్పీకర్:– మీరు అదే అలవాటు పడ్డారు·

(అంతరాయం)

مسقطی صاحب جو انصاف ہے وہ بول رہا ہوں۔ ایسے نمائندے نہیں ملتے مجھے ایسا کہنا پڑتا ہے۔ آخر آپ لوگ نہیں سنے تو کون سنے گا۔ وہ خود سننے والے نہیں ہیں تو دوسروں کو نہیں بول سکتے۔ یہ چیز ہر نمائندہ کو اپنے دماغ میں رکھنا ضروری ہے۔

వివరణ నిమిత్తం కోరిన అంశం: వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్ష్, మీరు ఇచ్చినటువంటి సూచనను మేము మాట మాట్లాడకుండా మా వైపు నుండి మైసూరారెడ్డిగారు కూడా కొన్ని మాట్లాడవలసిన అవసరం ఉన్నప్పటికీ, వాటి అన్నింటినీ కూడ ఈ రోజుకు ఉపసంహరించుకొని, రేపు మీరు చర్చకు 304 పేరుతో అవకాశం ఇస్తానని చెప్పిన దానికి మేము అంగీకరిస్తున్నాం. తమరు చెప్పిన సూచనను మేము నూటికి నూరు పాళ్లు ఆమోదిస్తున్నాం.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్ష్, ఇప్పుడే చర్చించినట్లయితే ఈ దారుణ క్రైమ్‌లో ఎవరయితే ఇన్‌వాల్వ్ అయ్యారో, ఎవరయితే ప్రోత్సహించారో వారందరి పేర్లు ఇప్పుడే బయటకు వచ్చే అవకాశం ఉంది. కొంత మంది స్పష్టంగా చెప్పుతున్నారు - అవకాశం వస్తే, బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని. మీరు చర్చను వాయిదా వేసి, విషయాన్ని తప్పుదోవ పట్టించినట్లయితే అది ఎంతవరకు సమంజసం? దయచేసి మీరు చంద్రబాబుకు అవకాశం ఇవ్వండి. అదే విధంగా నర్సింహులుకు అవకాశం ఇవ్వండి. తరువాత మీరు వాస్తవాలు చూడండి ఏ విధంగా బయటకి వస్తాయో. * * *

Mr. Speaker:- I have not allowed all these things. If you do not hear I hae to adjourn the House.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏ మాత్రం పట్టించుకోకుండా, ఆ యువకున్ని దారుణంగా ఒక ప్లాన్ ప్రకారం హత్య చేస్తే, ఈ వేళ మీరు ఈ విధంగా వాయిదా వేయడం న్యాయం కాదు అధ్యక్ష్, మీరు దయచేసి, చంద్రబాబుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:- మా వైపు నుండి మా ఆమోదం తెలిపాం. అయినా కూడ వారు అడ్డగించి, వారు చెప్పుతున్నట్లే సభ నడవాలంటున్నారు. మీరు సభను నడిపించాలి. మీరు ఏ పద్ధతిలో సభను ఆర్డరులోకి తెచ్చి నడిపిస్తారో, ఆ ప్రకారం నడిపించండి.

Sri K. Vidyadhara Rao:- We are the aggrieved party. Here is a person who is involved in this.

Mr. Speaker:- I am now going to 304. Tomorrow I till allow it. Beyond this. I cannot do anything.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నో సార్...

శ్రీ కె. విద్యాధరరావు:- సార్...సార్... ఒక్క అవకాశం ఇవ్వండి. ఈపాటికి అయిపోయేది.

---

* * * Expunged as ordered by the Chiar.

మిస్టర్ స్పీకర్:- రేపు 304లో ఎలౌ చేస్తానని చెప్పాను. ఇక దానిని విడిచిపెట్టండి

శ్రీ ఎస్. వంద్రబాబు నాయుడు:- నోసార్... సార్.....

మిస్టర్ స్పీకర్:- నేను ఛాన్స్ ఇస్తానని చెప్పిన తరువాత కూడ... ఇప్పుడు 10.14 (సమయం) అయింది. వినకుంటే. I cannot help. Again I am requesting you to resume your seats, otherwise, I have to name you. I am appealing to you to resume your seats.

(తెలుగుదేశం పార్టీ గౌ. శాసనసభ్యుల నుండి అంతరాయం)

ఇంత సమయం ఇచ్చి, చేసినా కూడ.... ఐ కాంట్ హెల్ప్....

(సభలో కొద్దిసేపు ఎటువంటి చర్చలు లేకుండా ఉండటంతో)

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, ఎంత సేపు ఈ డ్రామ్ వేస్టు సార్?

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. రెస్యూమ్ యువర్ సీట్స్. నేను ఇందాక మస్కతి గారికి ఉర్దూలో చెప్పిందే మళ్లీ మీకు చెప్పుతున్నాను. చెప్పిన మాట వినకుండా ఇక్కడ ఉంటే...నౌ... ఐ యామ్ గోయింగ్.... ఐ కాంట్ హెల్ప్.....Once again I am requesting you to resume your seat s. I cannot help. I said, tomorrow I am going to give opportunity to you.

శ్రీ బి. జనార్ధన్:- మాకు అవకాశం ఇవ్వండి సార్....

మిస్టర్ స్పీకర్:- రెస్యూమ్ యువర్ సీట్స్ అన్న దానిని కూడ అర్థం చేసుకోకపోతే ఐ కాంట్ హెల్ప్. I already said that tomorrow I am going to give to you.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- మేము సభకు ఎందుకు వచ్చాం సార్? మాట్లాడటానికి మాకు అవకాశం ఇవ్వకపోతే, మేము ఇక్కడ ఎందుకు ఉన్నాం సార్?

మిస్టర్ స్పీకర్:- ఎందుకు వచ్చారో రేపు చెప్పుతాను. అన్నీ మాట్లాడేందుకు రాలేదు.

శ్రీ ఎం. రఘుమా రడ్డి:- అవకాశం ఇవ్వండి సార్...

వివరణ నిమిత్తం కోరిన అంశం:- వాయిదా
తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి
కుమారుని హత్య గురించి.

మిస్టర్ స్పీకర్:- నో.

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ جناب اسپیکر صاحب۔ میری گذارش ہے کہ ہم ۲۰ کو تمام لوگ قبول کرنے کیلئے تیار ہیں۔ ان لوگوں کی خواہش ہے کہ کم سے کم ایک آدمی کو ادھر سے ایک یا دو منٹ بات کرنیکا موقع دیں پورا ہاؤز خاموش ہو جائیگا کوئی گڑبڑی نہیں ہوگی اور مسئلہ بھی حل ہو جائے گا۔

مسٹر اسپیکر:۔ ایک دو تین گالیاں ایک دوسرے کے سن لینا پڑتا ہے۔

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ موضوع سے ہٹنے مت دیجئے۔

مسٹر اسپیکر:۔ ایک دو تین کو وقت دیتے ہی گڑبڑی شروع ہو جاتی ہے۔ پھر وہ ۳۰۴ کیلئے مطالبہ کرتے ہیں نہیں تو مجھے کوئی فیصلہ کرنا پڑیگا۔

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ آپ صبر سے کام لے رہے ہیں۔ میری گذارش ہے کہ آپ ان دونوں کو بات کرنیکا موقع دیں اسکے بعد اصل موضوع میں آنے کیلئے کہیں دیں۔

مسٹر اسپیکر:۔ وہ ۳۰۴ پر بات کل کر سکتے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ وہ اس بات پر راضی ہو سکتے ہیں۔

مسٹر اسپیکر:۔ تینوں بھی کل بات کر سکتے ہیں۔

నౌ ఐ అప్పీల్ టు ది మెంబర్స్...రేపు 304 క్రింద ఈ ముగ్గురికి పర్మిషన్ ఇస్తాను. తరువాత ఎవరెవరు మాట్లాడుతారో వారందరూ పేర్లు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. నౌ..... 304.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా...

Mr. Speaker:- I appeal to all the Members. Now, 304. I have already taken decision. Tomorrow you can get chance. Vidyadhara Rao will get two chances.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- వాళ్ళ పార్టీ అభిప్రాయం కూడ వినండి.

మిస్టర్ స్పీకర్:- దీనికి ఎక్స్‌ప్లెనేషన్ లేదు. మళ్ళీ వాళ్ళ ఎక్స్‌ప్లెనేషన్ వింటే అందరికీ ఇవ్వాలి. Tomorrow he can get chance.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- మీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. కాని...

మిస్టర్ స్పీకర్:- మీ అభిప్రాయాన్ని గమనించే చెప్పుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- మీరు అందరి అభిప్రాయాలు తీసుకొన్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను అందరి అభిప్రాయాలు అడగలేదు.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- నేడు హత్యా రాజకీయాలు జరుగుతూ వుండే మేము మట్లాడకుండా ప్రేక్షకుల్లా కూర్చోలేము సార్.

మిస్టర్ స్పీకర్:- వారికి కూడా బాధ వుంది.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- శివారెడ్డిగారు తనకు రక్షణ కల్పించమని కోరిన 24 గంటలు కూడా కాకుండానే హత్య కావించబడ్డాడు. ఈ రోజు ఆయన కుమారుడు హత్య కావించబడ్డాడు. రాయలసీమలో హత్యలు తీవ్రంగా పెరిగిపోతున్నాయి. వీటికి ఏదో విధంగా పరిష్కారం చూపించాలి.

మిస్టర్ స్పీకర్:- అందరికీ ఆవేదన ఉంది.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- మీరు అప్రకటితంగా మౌనం పాటింపజేశారు. మేము కూడా పాటించాం. మాకు మాట్లాడే అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- రేపు 304 యిస్తాం.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- తెలుగుదేశం కాంగ్రెసు వారి మధ్య ఉన్న కక్షలు తెలియాలి.

Mr. Speaker:- Again you are raising it. When you get a chance tomorrow whydo you want to go in a wrong way? You are not advising me. I already heard you. Tomorrow you can say No sooner than the question hour.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అక్కడ ఎఫ్.ఐ.ఆర్. తప్పుడుగా రిజిస్టరు చేస్తున్నారు. కనీసం హోం మినిస్టరుగారు ఏమి చెబుతారో చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- రేపు 304లో హోంమినిస్టరుగారు చెబుతారు.

Sri A. Dharma Rao:- The discussion must be meaningful and fruitful.

Mr. Speaker:- That is why, I am requesting you to discuss it tomorrow. Definitely, they have to take action. Tomorrow it will be discussed and you all get chance. I have already said it. Leave it.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- పేపర్లలో వచ్చేక డిస్కస్ చేయకపోతే ఎట్లా? మీరే ఆలోచించండి.

Mr. Speaker:- I cannot help. Now, 304 Kodanda Reddy. I appeal to the Government. రేపు క్వశ్చన్ కాగానే 304లో చర్చించమంటున్నాను మీరు కూర్చోండి.

ఎం. రఘుమా రెడ్డి:- అక్కడ శవాన్ని పెట్టుకుని యిక్కడ ఎలా డిస్కస్ చేస్తామండి?

Mr. Speaker:- You should not have said that. I cannot help it. Now, 304.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నిన్న చర్చ పూర్తి కాలేదు. రాష్ట్రంలో కరువుకు బాధపడుతున్న ప్రజానీకం.... వేద ప్రజలను దృష్టిలో వుంచుకుని...

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు అంతా లేచి 'నో' 'నో' అంటూ తమ అభ్యంతరాలు తెలియజేశారు.)

(అంతరాయం)

మీకు బాగా తెలుసు గత 2 సంవత్సరాలుగా రాష్ట్రంలో తీవ్రమైన కరువు ఏర్పడిన సంగతి. గత సంవత్సరం కూడా సకాలంలో వర్షాలు పడక...

(అంతరాయం)

ఇలా డిస్టర్బు చేస్తే ఎలా?.... అధ్యక్షా ప్రతిపక్ష సభ్యులకు రాష్ట్రంలో వున్న కరువు గురించి గాని సమస్యల గురించి గాని పేచీ వుంటే...

వివరణ నిమిత్తం కోరిన అంశం: వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి· శివారెడ్డి కుమారుని హత్య గురించి·

Sri P. Nageshwara Rao:- Big, big people are involved in it.

(Interruptions)

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్ష, కరెక్టుగా మన శాసన సభ సమావేశమై రెండు గంటలయింది· చర్చలు సాగుతున్నాయి· ఓపిగ్గా వినీ తాము అంతిమ నిర్ణయంగా చెప్పారు· రేపు ఈ సమస్యలపై 304లో ప్రస్తావించమన్నారు· ప్రభుత్వం నుంచి స్పష్టంగా హామీ కాదు కానీ స్పష్టంగా చెప్పాను, అయ్యా, మాకు అంగీకారమేనని· రేపు మళ్ళీ చర్చకు తీసుకుంటామన్నారు· కాదు, కూడదూ అని పట్టుదలగా కార్యక్రమాలు సాగడానికి అవాంతరాలు కలిగిస్తూ వుంటే ఊరుకోవడం కష్టం· సభను ఆర్డరులోకి తీసుకువచ్చి, నిబంధనల ప్రకారం చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను· మీరు తీసుకునే ప్రతి చర్యకు ప్రభుత్వం నుంచి మద్దతు యివ్వడానికి, మీరు ఏది చెబితే అది అంగీకరించి, చేయడానికి సంసిద్ధంగా వున్నామని మరీ మరీ చెబుతున్నాను· సభను ఆర్డరులోకి తీసుకువచ్చి, కార్యక్రమాలకు అడ్డు తగులుతున్న ఆ ఒకరో, యిద్దరో, నల్గురోగాని, వారు, కార్యక్రమాలు వాయిదా పడేలా చేయకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సాగడానికి సంపూర్ణంగా అవకాశం వుండాలని మీతో ఏకీభవిస్తున్నాం· తమరు రేపటిరోజున చర్చించుదామన్నారు· దానికి అందరూ కూడా సహకరించాలి· లేకపోతే సభను ఆర్డరులోకి తీసుకురావడానికి తమరు చర్య తీసుకుని, మందాగా నడిపించాలని కోరుతున్నాను·

శ్రీ కె· విద్యాధర రావు:- పువ్వాడ నాగేశ్వరరావు గారికివ్వండి అధ్యక్ష· మాకు ఎలాగూ యివ్వలేదు·

మిస్టర్ స్పీకర్:- గరవ్నమెంటు బాధపడిందని కూడా చెప్పాను· If you agree, I go through the records.

శ్రీ పి· నాగేశ్వర రావు:- అధ్యక్ష, సభాకార్యక్రమాలు నడవటంలేదని మీకు ఎంత బాధ వుందో మాకు అంతేవుంది· ప్రభుత్వ పక్షాన రోశయ్యగారు చెప్పారు అవసరమైతే చర్యలు తీసుకోమని· ఈ సభ నడిపించడానికి అన్ని చర్యలకూ మేము బాధ్యులమై వుంటాము· మాకు తెలిసిన ఇన్‌ఫర్‌మేషన్ చెప్పాము· పెద్ద పెద్ద పార్టీమెంటు సభ్యుల పేనక, మంత్రుల పేనక హత్యా కార్యక్రమాలు చేస్తున్నవాళ్ల గురించి చెబుతున్నాం· ఈ 10·30 గంటలోనే అనేక వార్తలు మా దగ్గరకు వచ్చాయి· వారి అంతర్గత వ్యవహారాలు మా ఉ· దగ్గరకు వస్తున్నాయి· వారు, సభను నడిపించడానికి ఏవో చర్యలు తీసుకోండని అన్నారు· మాట్లాడకుండా మమ్మల్ని బెట్టకు పేయమంటారు· బయటకు పేయండి· మాకేమీ అభ్యంతరం లేదు· కాంగ్రెస్ పార్టీ యొక్క అంతర్గత వ్యవహారాలు బోలికి పోకూడదనే వుద్దేశంతో యింతసేపు ఓపిక పట్టాము· సర్· పెద్ద పెద్ద వారు యిందులో యిన్‌వాల్వ్ అయినారని, ఎటెట్ చేశారని అటూ, యిటూ కూడా పరస్పర ఆరోపణలు

వస్తున్నాయి. దాన్ని చర్చించకుండా రేపటికి వాయిదా వేస్తే పరిస్థితి ఎవరికి కన్వీనియెంట్‌గా వుంటే అటు మారిపోయే ప్రమాదం వుంది. అధ్యక్షా, పెద్ద పెద్ద వారు యిందులో యిన్‌వాల్వ్ అయినారు. పేర్లు మెన్షన్ చేయడం న్యాయం కాదు. ధర్మం కాదు అవే అభిప్రాయంతో వున్నాము. అయినా సరే మంత్రులకు సంబంధించిన వారు వున్నారనే వార్తలు వస్తున్నాయి. పార్లమెంట్ మెంబర్స్‌కు సంబంధించిన వారు వున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి. మా దగ్గరకు కాంట్రడిక్టరీ రిపోర్ట్స్ వస్తున్నాయి. ఏమి చేయమంటారండీ. మా దగ్గరకు వచ్చి చెబుతున్నారు. వారు కాదు షీరని చెప్పండి .అనీ.. వీరు కాదు వారు అని చెప్పండి అని చెబుతున్నారండీ. వాట్ ఈజ్ దిస్? న్యాయం ఎలా బయటకు వస్తుంది?.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఎవరో కక్కుర్తి పడే వారు వారి దగ్గరకు వచ్చి ఫలానా వారికి వ్యతిరేకంగా చెప్పండి అంటే వింటారని ఎలా నమ్మడం? లేదా నేను వచ్చి, ఫలానా వాడు నాకు వ్యతిరేకం, వ్యతిరేకంగా అతనిపై చెప్పండి అంటే ఫూల్స్ ఎట్లా అతుతారని అనుకుంటాము. మీరు చెబుతారా?

శ్రీ పి. నాగేశ్వర రావు:– అధ్యక్షా, రోశయ్యగారు అనుకున్నట్లు మేము చెప్పము. మాకు నిబద్ధత వుంది. పరస్పర ఆరోపణ చేసే లక్షణమే వుంటే చాలా పేర్లు చెప్పే వారము. ఏ పేర్లూ చెప్పలేదు సర్. కానీ పెద్ద పెద్దవారికి సంబంధించిన వారు ఎటెట్ చేశారని రెండు మూడు వైపుల నుండి వార్తలు వస్తున్నాయి. ఏమి చేయమంటారు మమ్మల్ని?

శ్రీ ఎ. ధర్మారావు:–అధ్యక్షా, నాగేశ్వరరావుగారికి గానీ, చంద్రబాబునాయుడుగారికి గాని ఆ అదుర్దా ఏమి అక్కరలేదు. సహజంగా పోలీసువారు పెద్దవారు, చిన్న వారు, ఆపార్టీ వారు, ఈ పార్టీ వారు అని పార్టీలతో నిమిత్తం లేకుండా యాక్ట్ చేయవలసిన అవసరం వుంది. దానిలో ఏమైనా సందేహాస్పదమైనా ముఖ్యమంత్రి స్థాయి నుండి నా ద్వారా యిన్‌స్ట్రక్షన్స్ వచ్చాయి పెద్దవారు, చిన్నవారు అని గాని, పార్టీలతో, గ్రూపులతో నిమిత్తం లేకుండా యింపార్షియల్‌గా దీని మీద కరెక్ట్ యిన్‌ఫర్మేషన్ కలెక్ట్ చేసి సరియగు చర్య తసుకోవలసిందిగా ఆల్‌రెడీ యిన్‌స్ట్రక్షన్ యిచ్చారు. Whatever information is available upto tomorrow, we will place before the House. అధ్యక్షా, వారి దగ్గర సమాచారం ఏదయినా వుంటే ;పాస్‌ఆన్ చేస్తే అది కూడా వెరిఫై చేయిస్తాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:– ధర్మారావుగారి మీద మాకు విశ్వాసం వుంది.

మిస్టర్ స్పీకర్:– రేపు చెబుతామన్నా మాట్లాడనీయరు. పాస్‌ఆన్ చేయండంటే చేయరు. మేము మాట్లాడుతునే వుంటామంటారు. మీరు పేర్లు యిప్పుడు పంపండి. పేర్లు పంపండంటే మరలా మట్లాడుతామంటారు.

శ్రీ పి· నాగేశ్వర రావు:– అధ్యక్షా, పేర్లు రికార్డులోకి పోవడం యిష్టం లేదు· చెప్పమంటారా? After something happens....

మిస్టర్ స్పీకర్:– మిమ్మల్ని పేర్లు పాస్‌ఓవర్ చేయమన్నారు·

శ్రీ పి· నాగేశ్వర రావు:– మాకు హోం మినిస్టర్ మీద అపనమ్మకం అనే సమస్యే లేదు· వారు మొదటి మాటాటు ఆవేదన చెందారు· పార్టీలతో నిమిత్తం లేకుండా ఎవరు చేసినా శిక్షిస్తామని మూడు సార్లు చెప్పారు· వారి మీద మాకు ఏ రకమైన దురుద్దేశం, అపనమ్మకం లేదు· మాకు వచ్చిన సమాచారం ఏమంటే· ప్రభుత్వంలో చాలా పలుకుబడి కల వ్యక్తులు మా దగ్గరకు వచ్చి, మేము కాదు వారే అని అంటున్నారు· వారు కూడా మేము కాదు వారే అని ఒకరి మీద ఒకరు చెబుతున్నారు· వారి అంతర్గత వ్యవహారం సర్· మా దగ్గరకు వస్తున్నారు· మీరు పర్మిషన్ ఇస్తే పేర్లు చెబుతాను· పాస్‌ఓవర్ చేయమంటున్నారు· రికార్డులోకి పోదు కదా·

శ్రీ ఎ· ధర్మారావు:– పాస్‌ఓవర్ చేస్తే తప్పకుండా యిన్‌వెస్టిగేటివ్ అథారిటీస్‌కు పంపి వెరిఫై చేయిస్తాను· ఇప్పుడు యిక్కడ పేర్లు చెప్పినందువల్ల, అది డైల్యూట్ కావడం, తద్వారా కరెక్ట్ సమాచారం రావడానికి అవకాశం తక్కువ అవుతుంది· యిన్‌వెస్టిగేషన్ పర్పస్ వారికి తెలుసు·

శ్రీ పి· నాగేశ్వర రావు:– తమరు ఛాంబర్‌కి పిలిపిస్తే మాకు తెలిసిన పేర్లు చెబుతాము· హోం మినిస్టర్‌గారి హ్యాండ్స్ స్ట్రెంగ్థెన్ చేయడానికి చెబుతాము· రాష్ట్రం అంతామూస్తా వుండి· పదే పదే మర్డర్స్ జరుగుతూ వున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదనే అభిప్రాయం, పేరు రాకూడదు·

శ్రీ ఎం· రఘుమా రెడ్డి:– అధ్యక్షా, సభను ఎడ్జర్న్ చేసి ఛాంబర్‌కు పిలిచి పేర్లు తెలుసుకోండి· ఒక 5 నిముషాలు సభను వాయిదావేయండి·

మిస్టర్ స్పీకర్:– నేను పేర్లు తీసుకొని పంపుతాను· నాకు చెప్పండి·

శ్రీ ఎం· రఘుమా రెడ్డి:– 5 నిముషాలు ఎడ్జర్న్ చేయండి·

మిస్టర్ స్పీకర్:– రఘుమారెడ్డిగారూ, కూర్చోండి· రూల్స్ పాటించండి· ఎడ్జర్న్ చేయవలసిన అవసరం లేకుండా డెప్యూటీ స్పీకర్‌గారిని కూర్చోబెడతాను· 304 డిస్కషన్‌కు తీసుకుందాము· నాకు పేర్లు యిస్తే నేను పంపుతాను·

వివరణ నిమిత్తం కోరిన అంశం:– వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ పి. నాగేశ్వర రావు:– అధ్యక్షా, నా లాంటి వారికి తెలిసిన తరువాత చెప్పక పోవడం చాలా అన్యాయం. చాలా తీవ్రమైన విషయాలు మా దగ్గరకు వచ్చాయి.

మిస్టర్ స్పీకర్:– నేను మిమ్మల్ని చాంబర్‌కి పిలుస్తాను. హోం మినిస్టర్‌గారిని కూడా పిలుస్తాను. పేర్లు యివ్వండి. ఏదైనా యితర సమాచారం వున్నా యివ్వండి? 304 క్రింద డిస్కషన్ కానీయండి.

శ్రీ పి. నాగేశ్వర రావు:– ఇది చాలా సీరియస్ యిస్యూ. మరలా ఈ విషయంలో చర్చించవలసిన అవసరం వుంది. రోశయ్యగారు విన్నా ఆశ్చర్య పోతారు సర్. హోం మినిస్టర్‌గారు విన్నా ఆశ్చర్యపోతారు.

మిస్టర్ స్పీకర్:– నేను ఫ్లోర్ లీడర్స్‌ను కూడా పిలుస్తాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:– అధ్యక్షా, సభను ఎడ్జర్న్ చేయండి.

శ్రీ యం. రఘుమా రెడ్డి:– అధ్యక్షా, ఈ మాత్రం ధైర్యం మీకు లేదా? మీరు నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:– నేను నిర్ణయం తీసుకున్నా మీరు ఫాలో అవుతారని నమ్మకం లేదు. మీకు నిర్ణయం అనేది వుండదు.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:– అధ్యక్షా, 5 నిముషాలు ఎడ్జర్న్ చేయండి. అన్ని వాస్తవాలు చెబుతాము.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, సభా సాంప్రదాయాలు, పొసిజర్, రూల్స్ ప్రకారం సభ్యులకు సమాచారం వస్తే తమ ద్వారా పంపుతే పకడ్బందీగా వుంటుందని పంపుతారు. అలా పంపితే తప్పకుండా పెరిష్మ్ చేయిస్తాము అధ్యక్షా.

శ్రీ పి. నాగేశ్వర రావు:– మేము ఈ హౌస్‌లో పబ్లిక్‌గా చెప్పడం న్యాయం కాదని చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పినట్లు ఒప్పుకొని చాంబర్‌కు పిలుస్తాను. రోశయ్యగారు, హోం మినిస్టర్‌గారు కూడా వస్తారు. ఫ్లోర్ లీడర్స్‌ను కూడా పిలుస్తాను. 304 స్టార్ట్ చేసి వస్తాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:– అధ్యక్షా, నేను చెప్పమంటే చెబుతాను.

వివరణ నిమిత్తం కోరిన అంశం:- వాయిదా తీర్మాణం మాజీ శాసన సభ్యుడు శ్రీ పి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

ఉ. 10.20) నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారి సేఫ్టీ కోసం కూడా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అర్థం చేసుకోండి నాగేశ్వరరావుగారూ ఎడ్జర్న్ చేసి మిగతా సబ్జక్టులు ఎందుకు పోగొట్టుకోవాలి? అది నాకు చెప్పండి. వారు సభ్యులు కాదా? మీరు రండి, నేను మాట్లాడతానని అన్నాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:- ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా చెబుతున్నాను. వారి పేర్లు ఈ హౌజ్‌లో చెప్పడం నాకు ఇష్టం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఏమి లాభమండి? గంటల తరబడి తీసుకుంటారు. మీకు వాయిదా సంగతి తెలుసు, గంట, గంటన్నర తీసుకుంటారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారికి రక్షణకు అవకాశం ఉండాలి. అందుకని ఆ అభిప్రాయంతో మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రభుత్వ పక్షం వారు సోర్స్‌వేగా ఆ పేర్లులోపల తీసుకోవడానికి 5 నిముషాలు ఎడ్జర్న్ చేయండి. మంచి కొరకే చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు ఒక్క మాట వినండి. అసెంబ్లీ చరిత్రలో ఇప్పటికి నాకు నిమిషం అనేదానికి డిఫినిషన్ దొరకలేదు. ఐదు నిమిషాలలో మీరు జమ అవుతారన్న నమ్మకం కూడా నాకు లేదు. మీరు ఐదు నిమిషాలలో వస్తారని ఎట్లానమ్మాలి? I have no belief in the difinition of a minute or five minutes..

శ్రీ పి నాగేశ్వరరావు:- ఇందులో పెద్ద పెద్ద వారు ఉన్నారని, మంత్రులకు అనుకూలమైనవారు ఉన్నారని వినబడుతున్నది, దయచేసి మీద్వారా హోం మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ఒక్క 5 నిమిషాల సమయం చాలు, So that they can...

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, సభ్యుల ఆవేదనతో పాటు గవర్నమెంటుకు కూడా పట్టుదల ఉంది. ఇందులో కరెక్టుగా విషయం తెలుసుకోవాలనే మా అదుర్దా కూడా. వారి దగ్గర ఉన్న సమాచారం కానీ, పేర్లు కానీ డైరక్టుగా నాకు ఇచ్చినా పరవాలేదు, లేక తమకు తెలియజేసినా పరవాలేదు. ఇక్కడ సి.బి.సి.ఐ.డి నించి ఒక సీనియర్ ఆఫీసర్‌ను కూడా పంపించి, ఇతర యాస్పెక్టంతో పాటుగా ఈ యాస్పెక్టును కూడా వెరిఫై చేయిస్తానని కూడా ఎస్యూరెన్స్ ఇస్తున్నాను. ఇంతకంటే ప్రభుత్వం వైపు నుంచి స్పందించడం సాధ్యం కాదు. We are going to the maximum extent to find out the truth and do justice in the matter.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– తమ దగ్గరి సూత్రాలను నేను అంగీకరిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– మళ్ళీ అందరూ అభ్యంతరాలు చెపుతారా?

మిస్టర్ స్పీకర్:– ఒక్క నిమిషం. ఒక నిమిషం కూడా ఇవ్వటం లేదు.
శ్రీ ఇబ్రాహీం బిన్ హమీదుల్లా మస్తఫీ:– ఇదిగో ఇక్కడ ఉన్నారు. ఇదిగో ఇక్కడ ఉన్నారు. ఇక్కడ ఉన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, పదే పదే మా విజ్ఞప్తి ఏమిటంటే, ప్రతిపక్ష సభ్యుడు చనిపోయాడు. చంద్రబాబునాయుడు ఒక మెన్షన్ వేసి కూర్చుంటాడు. 304 రేపటికి వాయిదా వేయండి. ఎందుకంటే ఆయన పదే పదే అడిగారు, తమరు ఇస్తామన్నారు. ఆయన చెప్పిన ప్రకారం ఆయనను ఒక్కరినీ మాట్లాడనివ్వండి. తమరు చెప్పినట్లు క్లోజ్డ్ అవుదాము. నా రిక్వస్ట్ అదే. ఆయన పదే పదే అడిగారు, మీరు ఇస్తామని అన్నారు. ఇప్పుడే చర్చించుదాము, వాయిదా వేయమని కోరడం లేదు. 304 తీసుకుందాము. రోశయ్యగారు, దయచేసి మీరు చేసిన సూచనను మేము పాటిస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య:– మీరు ఇందాక ఓంకార్‌గారిని మాట్లాడించండి అని సలహా చెప్పారు. అది కాదని అన్నారు. ఇప్పుడు చంద్రబాబునాయుడుగారిని మట్లాడించమని చెప్పారు. మీ సలహా ఎవరెవరిని మట్లాడించమన్నారు? ఎవరితో అపు చేస్తారో చెపితే ఆలోచిద్దాము.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– ఇద్దరూ అడిగారు. నాకు విజ్ఞప్తి చేసే హక్కు ఉంది.

శ్రీ కె. రోశయ్య:– వెంకటేశ్వరరావుగారు విజ్ఞప్తి చేశారు ఇందాక మీరు [illegible] మీరు చాలా సీనియర్, గౌరవనీయులు క్రింద చేస్తున్నాము. ఇందాక ఓంకార్‌గారిని మట్లాడించమన్నారు. ఇప్పుడేమో అంటున్నారు? చంద్రబాబునాయుడుగారిని మాట్లాడించమంటున్నారు. ఈ రకంగా మనుషులు ఎవరెవరినీ మాట్లాడించమని అంటారో, ఎంత మందిని మాట్లాడించమని అంటారో, కాంక్రీట్‌గా చెబితే స్పీకరుగారు, ఆలోచిస్తారు, మేముకూడా ఆలోచిస్తాము.

(అంతరాయం)

వారు చెప్పే సలహాకి నేను వ్యతిరేకం కాదు. మంచి సలహా చెబుతున్నారు చంద్రబాబునాయుడుగారిని మట్లాడించమని వారి సలహా అయితే, మాట్లాడించండి మొసూరారెడ్డిని కూడా ఇవతలి నుంచి మాట్లాడించండి, నాకు ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– నాకు అభ్యంతరం లేదు. వారిద్దరికి అవకాశం ఇవ్వండి.

వివరణ నిమిత్తం కోరిన అంశం:– వాయిదా తీర్మానం మాజీ శాసన సభ్యుడు శ్రీ వి· శివారెడ్డి కుమారుని హత్య గురించి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈరోజు జరిగిన దుర్ఘటన చాలా దారుణమ్మెంది, చాలా బాధాకరమ్మెంది· మనం సభ్యులం అందరమూ ఆలోచించి దీనికి ఇక్కెనా ఫుల్ స్టాప్ పెట్టించకపోతే, రాబోయే రోజులలో రాష్ట్రంలో చాలా తీవ్ర పరిణామాలు, ప్రమాదాలు ఎదుర్కొనే అవకాశం ఉంది· ఈవిషయంలో గవర్నమెంటును ఎన్నో సార్లు అడిగాము· శివారెడ్డిగారిని 24 గంటలలోపు చంపారు· హైదరాబాదు నడిబొడ్డున చంపారు· మీ కందరికీ తెలుసు· అది జరిగిన తరువాత ఆయన భార్య ఇక్కడే, హైదరాబాదులో నిరహార దీక్ష చేసి మూడు డిమాండ్లు అడిగారు· (1) సి·బి·ఐ·కు కేసు అప్పగించమని, (2) ఆమెకు, ఆమె పిల్లలకు రక్షణ కల్పించమని, (3) జుడిషియల్ ఎంక్వైరీ వేయమని· దీనిని కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు· తరువాత హోం మంత్రిగారి దగ్గరకూ, డి·జి· గారి దగ్గరకు ఆయన భార్య, కుటుంబ సభ్యులందరూ వచ్చి, ప్రొటక్షన్ అడిగారు· మీరు కొంత ప్రొటక్షన్ ఇచ్చారు· కాని అది చాలదని మీకు కూడా తెలుసు· అయినా కూడా మీరు పట్టించుకోలేదు· మా మెంబర్లు డి·జి దగ్గరకు వెళ్ళారు· వెళితే, ఆయన ఏమీ మట్లాడకుండా నిర్లక్ష్య భావంతో ప్రొటెక్షన్ ఇవ్వకుండా బేసే విధంగా ఆయన మట్లాడారు· కోర్టులో న్యాయం జరుగుతుందని కోర్టుకు పోయాము· అక్కడ కోర్టు డైరక్షన్ ఇచ్చింది ఎవర్నెతే మంత్రిపెన సిబ్బర్స్ పాస్ చేశారో, వేరే ఎంక్వైరీ వేయమన్నారు· స్టేట్ గవర్నమెంట్ ఎంక్వైరీ కాకుండా, సి·బి·సి·ఐ·డి· ఎంక్వైరీ కాకుండా సి·బి·ఐ· కాని, అదర్ ఏజన్సీని వెయ్యమని చెప్పారు· మీరు దానిని కూడా పట్టించుకోలేదు· ఫుల్ ప్రొటెక్షన ఇవ్వాలని కోర్టు డైరక్షన్ ఇచ్చింది· కోర్టు డైరక్షన్ కూడా పట్టించుకోలేదు·

నిన్న జరిగింది ఏమిటంటే, డి·సి·సి·పి· ఛైర్మన్ నారాయణరెడ్డిగారు గవర్నమెంటు వెహికల్‌లో వెళుతుంటే వెనకాల మూడు జీపులు వెళ్ళాయి· వారు నాలుగు జీపులలో వస్తున్నారు· ఏదో ఒక మ్యారేజ్‌కు వెళ్ళి, 100 యార్డుల దూరం వచ్చింది మొదటి జీపు, మిగిలిన మూడు జీపులకు, ఆయన ముందుకు పాస్ అయిన వారువాత, ఈ వెహికల్స్‌లో సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు చంపమని 'స్మగ చేసిన తరువాత,, లాస్ట్ వెహికల్ వచ్చి గుద్ది యాక్సిడెంట్ అయిన తరువాత, ఆయన వారగా పడిన తరువాత, అక్కడే ఉండి, దారుణంగా వెపన్స్‌తో చంపేశారు· బాంబులు వేశారు· అన్నీ వేశారు· నేను అనేది ఇంత దారుణం జరిగితే, ఇప్పుడే పేపర్లలో వస్తున్న దానిప్రకారం కేసు మిస్ లీడ అయివోతోంది· పేపర్లలో ఏమి వ్రాస్తున్నారంటే, డి·సి·సి·పి· ఛైర్మన్ జీపు ఓవర్‌టేక్ చేయబోయి యాక్సిడెంట్ అయివోయిందని కేసు బుక్ చేయబోతున్నారు· నేను అనేది, మీకు పట్టుదల ఎందుకు? మొన్నూరారెడ్డిగారు ఇన్‌వాల్వ్ అయ్యారని మేము ఆ రోజు, ఈ రోజూ కూడా స్పష్టంగా చెబుతున్నాము· కానీ ఆ మంత్రిని మీరు కాపాడు కోవడానికి మీరు ఎన్ని ప్రయత్నాలు చెయ్యాలో అన్ని ప్రయత్నాలూ చేశారు· ఇంత సీరియస్ ఇస్యూ జరిగితే, సి·ఎం·గారు ఎక్కడకు పోయారు? దీనికంటే ఇంపార్టెంట్ ఏమి ఉందని అడుగుతున్నాను· కోర్టు ఇచ్చిన డైరక్షన్స్ పట్టించుకోలేదు, మీరు ఇచ్చిన హామీని పట్టించుకోలేదు· ఒక కుటుంబాన్ని సర్వ నాశనం చేస్తారని చెబితే, ఇంతవరకూ ఆ కుటుంబాన్ని

కాపాడలేకపోయింది ప్రభుత్వం. రాబోయే 24 గంటలలో ఏమి జరుగుతుందో? అయన భార్యను చంపవచ్చు, రామసుబ్బారెడ్డి అయన అన్న కొడుకును చంపవచ్చు. అయన క్యాండిడేట్ అని కూడా మేము అనౌన్స్ చేశాము. మీరు ప్రొటెక్షన్ ఇస్తారా అని అడుగుతున్నాం. ఇస్తారని నమ్మకం ఎమిటి? మీరు ఎందుకు పఱ్ఱిందలకు పోతున్నారని అడుగుతున్నాను. మేము సి.ఆర్.పి.ఎఫ్ అడిగాము. మీ పోలీసుల మీద, ఎ.పి.ఎస్.పి. మీద, మాకు నమ్మకం లేదు, వారు అన్యాయం చేస్తున్నారు అని అడిగాము. మీరు మానవతా దృష్టిలో ఆలోచించండి, మెంబర్లు ఉన్నారు, ఫ్యాక్షన్ లీడర్లు ఉన్నారు, వారిని ఒదిలిపెట్టండి. మిగిలిన వారు ఏమయ్యారు? ఎందుకు సి.ఆర్.పి.కు ఫ్యాండోవర్ చేయకూడదు? పోలీసు ప్రొటెక్షన్ ఎందుకు ఇవ్వకూడదు? ఇప్పటికైనా ఇస్తారా అని అడుగుతున్నాను. ఇస్తారని నమ్మకం లేదు. నేను మిమ్మల్ని అందరినీ కోరేది ప్రజలు మనలను ఎక్స్‌క్యూజ్ చేశారు. ఇది క్లియర్‌గా డెకాయిట్స్ వచ్చినట్లు ఒక ప్లాన్ ప్రకారం రాత్రి 8.45కు అయింది. 9.30కు ఫోన్స్ వచ్చాయి. మన మెంబర్లు ముందు చెప్పారు. డిన్నర్‌లో ఉన్నారని, సరే, మీరు ఎలిబీలు క్రియేట్ చేసుకున్నారు. ఎవర్నైతే మర్డర్లు చేస్తారో, వారు ఎలిబీలు క్రియేట్ చేసుకుంటారు. మర్డర్ ఇక్కడ జరుగుతుంటే, పోలీసుల దగ్గర ఉన్నట్లు, వేరే ఊర్లో ఉన్నట్లు, మంత్రుల దగ్గర ఉన్నట్లు ఎలిబీలు క్రియేట్ చేసుకోవడం సర్వ సాధారణం. నిన్న అక్కడ మర్డర్ జరుగుతూ ఉంటే కరెక్ట్‌గా 9 గంటలకు వదిలిపెట్టారు. రోశయ్యగారు ఎలిబీ క్రియేట్ చేశారు. అయన ముందే చెప్పారని, ఆరోగ్యం బాగాలేదు కాబట్టి సూప్ మాత్రమే తీసుకుంటానని అన్నారని అన్నారు. సూప్, ఒక పండు తీసుకుపోయాడని ఒక ఎలిబీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పటికయినాసరే, నేను ఈ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను, విత్ టియర్స్, ఇది మంచిది కాదు. ప్రభుత్వానికి మంచిది కాదు. ఇలా చేస్తే, రేపు రాబోయే ఎన్నికల పరిణామాలు చాలా ఉన్నాయి. దయచేసి అర్థం చేసుకోమంటున్నాను. రాష్ట్రాన్ని కాపాడుదాము. దురదృష్టం, ముఖ్యమంత్రి అర్థం చేసుకోవడం లేదు. అయన ఒక ఫ్యాక్షన్ జీల్లా నుండి వచ్చారు. అయన ఫ్యాక్షన్‌లో ఉన్నారు కాబట్టి అయన ఒక ముఠా నాయకుడుగా మన బాధను అర్థం చేసుకునే పరిస్థితిలో లేరు, ఇది దారుణం. దయచేసి ఈ రాష్ట్రాన్ని కాపాడవలసిందిగా వారిని కోరుతున్నాను. ఒక వ్యక్తిని కాపాడడం కోసం, ఒక మంత్రిని కాపాడడం కోసం ఈ రాష్ట్రాన్ని సర్వనాశం చేయకండని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

దయచేసి వినమని కోరుతున్నాను. మంత్రిని పంపించండి. సి.బి.ఐ ఎంక్వయిరీ వేయమనండి. వారికి ప్రొటెక్షన్ ఇవ్వమనండి. వారినంతా కాపాడవలసిందిగా తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. రెండవ విషయం తమరు కూడా ఆలోచించండి. తమరుకూడా అపఖ్యాతి పాలయ్యే ప్రమాదం ఉంది.

(అంతరాయం)

వివరణ నిమిత్తం కోరిన అంశం:– వాయిదా తీర్మానం మాజీ శాసన సభ్యుడు శ్రీ వి. శివారెడ్డి కుమారుని హత్య గురించి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– మ్మెసూరారెడ్డిని మాట్లాడమనండి.

డా.ఎం.పి. మ్మెసూరా రెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పినట్లా, మీరు చెప్పినట్లా? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ కె. రోశయ్య:– వారిని మట్లాడమని వెంకటేశ్వర రావు చెబితే మేము కార్యక్రమాలు సవ్యంగా సాగాలనే ఉద్దేశ్యంతో మౌనంగా కూర్చొని అలాగే కానివ్వండని చెప్పాము. తర్వాత మ్మెసూరారెడ్డిని మాట్లాడమన్నాము. వారు మాట్లాడేటప్పుడు శిష్యయానికి పరిమితం కాకుండా నాపేరు ప్రస్తావనచేశారు. పేరు ప్రస్తావన చేశారని జవాబు చెప్పడానికి ఉలిక్కిపడడం లేదు. ఎదయినా ఆరోపణ చేసినప్పుడు న్యాయంగా ఉండాలి. నేను నిన్ను తమ వద్దకు వచ్చి కూర్చొని సాయంత్రం మీటింగ్‌కి రమ్మన్నానా లేదా? నాకు వేరే కార్యక్రమం ఉంది, నేను వీలయితే వస్తాను, సభకు వస్తే వస్తాను లేకపోతే లేదని తామన్నారు. కాబట్టి మీరు రాలేదని మీరు కూడా ఈ కుట్రలో భాగస్వామిగా ఉండి ఏదో హత్య చేయించారని నేనంటే అంతకన్నా పరమ నీచం ఏమయినా ఉందా అని అడుగుతున్నాను. అలాగే మ్మెసూరారెడ్డికూడా. భగవంతుని మీద విశ్వాసం ఉంటే భగవంతుని సాక్షిగా ప్రమాణం చేయమని కోరుతున్నాను. నా వరకూ నేను ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఏ దేవాలయంలో కావాలంటే అక్కడే, ఎక్కడ కావాలంటే అక్కడ చేస్తాను. అసలేమి జరగుతుందో, ఈ కుట్రలూ, కుతంత్రాలు ఎవరికి తెలుసండి! మ్మెసూరారెడ్డినీ, ప్రతి సభ్యుణ్ణీ కూడా మీముఖాలను పిలిచినట్లే అందరినీ ఆహ్వానించారు. వారు వచ్చారు. కూర్చున్నప్పుడు టేబుల్ దగ్గర తమరూ ఉన్నారు. మిమ్మల్నికూడా నేను కూర్చునేటటువంటి కుర్చీలో కూర్చోమనీ వారంటే కాదూ, మీరు మధ్యలో కూర్చోండని మీముఖాలను కూర్చోబెట్టాను. మ్మెసూరారెడ్డిని కూర్చోమని అంటే లేదు నేను సూప్ తాగి వెళ్లిపోతాను, నాకు పని ఉందని, నాకూ బాగాలేదని అంటే కాదని బలవంతం చేస్తేకూడా కూర్చోకపోతే, తర్వాత నాగేశ్వరరావువద్ది కూర్చున్నారు, ఇంత మాత్రాన ఒక బండరాయి వేసినట్లు రోశయ్యగారికి కూడా తెలుసు అని అనడం, ఇది ఏమి న్యాయం? ఇది సబబా? ముఖ్యమంత్రి ఫ్యాక్షన్‌లో అయన ఎక్కడికి వెళతారు, ఎందుకు ఎళతారు అంటే అసలు సభకు రానటువంటి వారు ఫ్యాక్షన్ లీడర్ అయితే ఎన్.టి.ఆర్. ఏమవుతారని అడుగుతున్నాను. ఎందుకు రావడం లేదని అంటున్నాను. ఇంట్లో కూర్చొని హత్యలు చేస్తున్నారా అని అడుగుతున్నాను. సభను నడుపుకునే సాంప్రదాయం ఇది కాదు. వెంకటేశ్వరరావుగారు అయనను మాట్లాడనివ్వవలసిందిగా సలహా చెబితే ఈ రకమయిన ఆరోపణలు చేయడం మీరు అంగీకరిస్తారా? ఇది సబబా? ఇది న్యాయమా? ఇది పద్ధతా? ఇది అనుసరించే పద్ధతేనా? కాబట్టి రయచేసి మర్యాదగా ఉందాము. నేను భగవంతుని సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నాను. నాకు ఏమీ తెలియదు, అయన చెప్పిన మాట తప్పు. రోశయ్యకు ఇది తెలుసని అయనను బేవి ప్రమాణం చేయమనండి. దేవుని మీద విశ్వాసం ఉంటే అలా ప్రమాణం చేయమనండి, కమాన్....

(అంతరాయం)

డా. ఎం.వి. మైసూరా రెడ్డి:– అధ్యక్షా, అక్కడ జరిగినది దురదృష్టకరమయిన సంఘటన. ఏమి జరిగిందో ఏమో తెలియదు. ఈ విషయం మీద నిష్పక్షపాతంగా హోమ్ మంత్రిగానీ, ప్రభుత్వంగానీ ఎంక్వయిరీవేసి, ఏదయినసరే, ఎందుకంటే పత్రికలలో చూశాము. ప్రమాదమా? పత్రికారమా అని వచ్చింది కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకొని విచారణ జరిపించమనండి, నాయ్యంగా జరిగించమనండి. ఎవరకీ అభ్యంతరం లేదు. ఎలాంటి విచారణకయినా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇందులో మేము అనుమానపడవలసిన అవసరం లేదు. యాక్సిడెంట్ అయితే యాక్సిడెంట్ అవుతుంది. ప్రమాదమయితే ప్రమాదమవుతుంది, ప్రతీకారమయితే శిక్షిస్తారు. దాని గురించి మేము ఆలోచించడం లేదు. కానీ కేవలం నా మీద అదేపనిగా పని కట్టుకొని నిందారూపితమయిన ప్రచారం చేయడం బాగాలేదు. ఈవేదికను ఉపయోగించుకొని కేవలం ఈ వేదిక మీద మాట్లాడడం, అది తీసుకొనిపోయి కోర్టులో వెళ్లడం అడగడం, బాగా లేదు. తమకూ తెలుసు. గతంలో తమరిని శివారెడ్డి సెక్యూరిటీ కావాలని అడిగారు. మీరు సెక్యూరిటీ హ్యావ్ చేయమని ఆదేశాలను జారీచేశారు. నేను అప్పుడు హోమ్ మినిస్టర్‌గా ఉన్నాను. నేను ఆదేశాలను డిపార్ట్‌మెంట్‌కి పంపడం జరిగింది. డిపార్ట్‌మెంట్‌నుండి వచ్చేలోపలే వారికి ఉన్న సెక్యూరిటీని కూడా వినియోగించుకోకుండా చనిపోయారు. దాని గురించి ఏమి అనడం లేదు. దోషులను శిక్షించమని అంటున్నారు. కేసుని నిష్పక్షపాతంగా చేయమని అంటున్నాను. ఇక్కడ అసెంబ్లీలో మాట్లాడతారు. ఈ అసెంబ్లీలోనిది తీసుకెళ్లి కోర్టులోనేస్తారు. అక్కడ కూడా జరిగిన దానిని డివిజన్ బెంచ్ క్రింద నుండి తీర్పు చెప్పిన విషయాన్ని విస్తరించి ఇక్కడ అసెంబ్లీలో మాట్లాడతారు. తమకు అన్ని తెలుసు. రోశయ్యగారు ఏదో డిన్నర్ ఇచ్చారు. అసెంబ్లీ అయిన తర్వాత అంతవరకూ ఆర్.టి.సి. బడ్జట్ మీద డిస్కషన్ చేస్తూఉంటే ఇక్కడ రూమ్‌లో కూర్చున్నాను. అసెంబ్లీ సమావేశం 6 గంటలకు అయిపోయింది. సమావేశం అయిన అర్ధగంట సేపు డిస్కషన్ జరుగుతూ ఉంటే అంతా విన్నాను. తరువాత అందరమూ కూర్చొని బయటకువెళ్లి రోశయ్యగారు ఫ్యామిలీ ప్లానింగ్ మీద మీటింగ్ పెట్టారని అన్నారు. అక్కడికి వెళ్లాము. ప్రక్కనే పత్రికా విలేఖరులు మంత్రులు కూర్చున్నారు. అందరమూ కూర్చొని 9 గంటల వరకూ చర్చిస్తూఉంటే పిల్లలు ఉన్నవారంతా ఫ్యామిలీ ప్లానింగ్ గురించి చెబుతున్నారు, మనం ఎంత సేపు వినాలని అనుకున్నాము. చాలా మంది పత్రికా విలేఖరులు ఫెంటాస్టిక్‌గా వ్యాసుకుంటామని అన్నారు. ఎప్పుడు వీళ్ళు వదలిపెడ్తారా? భోజనం చేసి పోదామని ఎప్పుడు లేద్దామా అని పత్రికా విలేఖరులు ప్రయత్నం చేస్తూ ఉంటే కూర్చోబెట్టాము. వచ్చిన తర్వాత భోజనానికి కూర్చోమంటే నాకు ఆరోగ్యం బాగాలేదు, ఇప్పటికి నాకు హ్యూ ఉంది, తినడానికి లేదని చెప్పి ఒక పండు తీసుకుంటే తినమని అపోజిషన్ లీడర్స్ అంటే నాకు వద్దు అన్నాను. తమరు కూడా తినమన్నారు. నాకు భోజనం వద్దు, మీతో సూప్ తాగుతాను అని తాగాను. అంత మాత్రానికి చిలవలు, పలువలు, కొడిగ్రుడ్డు మీద వెంట్రుకలు ఏరినట్లు ఏరుతున్నారు. శవ రాజకీయం తప్ప వీరికి ఏమీ తెలుసు. చేసినన్ని రాజకీయాలు చేసి ఈ రోజు పచ్చకళ్ళరోగి అందరూ కామెర్లతో ఉన్నట్లు పచ్చకళ్లే అందరికీ అని అంటే, కుష్టురోగి కుష్టు రోగంతో ఉండి అందరికీ కుష్టు రోగం రావాలనుకొన్నట్లు ఉంది. కేవలం అభూతకల్పనలు చెప్పి, శాసన సభలో మాట్లాడి, కోర్టుకివెళ్లారు, బూడిద చల్లినంత

ప్రకటన.– 22-3-1994 నాటి ప్రశ్నలకు సమాధానాలు సభ సమక్షములో ఉంచడం గురించి·

మాత్రాన సరిపోదు· దేనికయినా సరే ఏ విచారణకయినా సరే నిరూపణ చేయమనండి· కానీ ఇటువంటి వేలాపనిందలు వేసి, చవకబారు ప్రకటనలతో ప్రచారం చేయాలంటే అది న్యాయం కాదు, న్యాయ సమ్మతం కాదు· ఇంతమంది సభ్యులున్నారు· కేవలం కండ్లు, చెవులు లేనట్లు మట్లాడితే సభ్య సమాజం సహించదు· కేవలం ఒకవ్యక్తి మీద ఊరికే బూడిద చల్లాలని రాజీయలబ్ధి పొందాలనే ప్రయత్నం వేస్తున్నారు· మనసా , వాచా వారికి అంతా తెలుసు· తెలిసినాగానే నా మీద పనిగట్టుకొని మంత్రిగా ఉన్నాడు అని బురదచల్లి రాజకియ లబ్ధిపొందమ్మననే కానీ ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని చెబుతున్నాను· ఏ దేవుని మీద ప్రమాణం చేయనున్నా వేస్తాను· ఆయనకూడా దేవుడి మీద ప్రమాణం చేస్తే, చేయమనండి·

మిస్టర్ స్పీకర్:– ది మ్యాటర్ ఈజ్ ఓవర్, 304·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నేను నిన్న మాట్లాడాను·

ప్రకటన:– 22-3-1994 నాటి ప్రశ్నలకు సమాధానాలు సభ సమక్షములో ఉంచడం గురించి·

Mr. Speaker:- Answers to all the Starred Questions deemed to have been laid on the Table of the House. All the Papers are deemed to have been laid.

గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణకారులు తదితర వృత్తులకు భంగం·

198--

*9379--సర్వశ్రీ బి· వెంకటేశ్వర రావు, ఎన్· రాఘవరెడ్డి, పి· రామయ్య, డి· రాజగోపాల్:– గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) పారిశ్రామికంగా ఉత్పత్తి అవుతున్న వస్తువులవైపు మొగ్గుతున్న గ్రామీణుల అభిరుచుల కారణంగా, స్వర్ణకారులు, కుమ్మరులు, వడ్రంగులు, పాదరక్షల తాయారీ దారులవంటి గ్రామీణ చేతివృత్తుల వారి వృత్తులకు భంగం వాటిల్లుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అటువంటి చేతివృత్తుల వారికి ప్రత్యామ్నాయ వృత్తుల ద్వారా సహాయపడడానికి ఏవైనా చర్చలు తీసికొన్నారా; అయినచో వాటి వివరాలెవ్వి?

సమాధానం

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

యు.జి.సి. నిధులను వినియోగించుకొనలేక పోవుట

199-

*9304-- సర్వశ్రీ వి. శేషరెడ్డి, చిక్కాల రామచంద్రరావు:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే విడుదల చేయబడిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోనలేదను విషయం వాస్తవమేనా; అయినచో, అందుకు గల కారణములెవ్వి;

(ఆ) 1991-92 నుండి ఇప్పటి వరకు నిధులను పూర్తిగా వినియోగించలేక పోయినట్టి పదవుల/పథకముల వివరాలేవి; వాటికి సంబంధించిన మొత్తమెంత;

(ఇ) "అ" ఖండమునకు సమాధానం అవును అయినచో యు.జి.సి.చే ఇవ్వబడిన యావత్తు నిధులను భవిష్యత్తులో వినియోగించుటకు ప్రభుత్వ తీసికొనదలచిన చర్యలేవి?

సమాధానం

(అ) కాదండీ.

(ఆ) ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి, విశ్వవిద్యాయాల గ్రాంట్స్ కమీషన్ పుస్తకాలు, పరికరాల కోసం 1991-92 లగాయతు 78 లక్షల, 91 వేల, 500 రూపాయల మొత్తాన్ని విడుదల చేసింది. ఆ మొత్తాలను వినియోగించు కొనడమైనది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

పులుల సంరక్షణా కేంద్రాలు

200-

*9088- శ్రీ వి. జయపాల్:- అటవీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) రాష్ట్రంలోని పులుల సంరక్షణా కేంద్రాల సంఖ్య ఎంత;

(ఇ) వాటి నిర్వహణకు, అభివృద్ధికి కేటాయించిన సొమ్మెంత; అందుకోరకు కేంద్రం నుండి అందిన నిధులెంత;

(ఈ) రాష్ట్రంలో ప్రస్తుతమున్న పులుల సంఖ్య ఎంత?

సమాధానం

(అ) మన రాష్ట్రంలోని (నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు) ప్రాంతంలో ఒకేఒక పులుల అభయారణ్యం అంటే రాజీవ్‌గాంధీ వన్యప్రాణుల అభయారణ్యం వుంది.

(ఆ) ఈ అభయారణ్యం నిర్వహణకోసం 1993-94 వర్తమాన ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రూ. 18.29 లక్షలను, రాష్ట్రంనుండి రూ. 5.00 లక్షలను కేటాయించడం జరిగింది.

(ఇ) 1993, పులుల జనాభా లెక్కల ప్రకారం, మన రాష్ట్రంలో 197 పులులను, 152 చిరుత పులలను లెక్కపెట్టడం జరిగింది.

ఓరియంటల్ కళాశాలలు

201--

*9477-(జి)--సర్వశ్రీ ఎం.వి. కృష్ణారావు, పి. ఇంద్రారెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రభుత్వగ్రాంటుతో నడుస్తున్న ఓరియంటల్ కళాశాలల సంఖ్య ఎంత, సాలీనా వాటిపై చేస్తున్న ఖర్చుఎంత;

(ఆ) అందులో, అడ్మిషన్లులేకుండా ప్రభుత్వ గ్రాంటును పొందుతున్న కళాశాలల సంఖ్య ఎంత; ఎంతకాలం నుంచి అవి ఆ విధంగా గ్రాంట్లను పొందుతున్నాయి;

(ఇ) పశ్చిమ గోదావరి జిల్లాలోని అరు ఓరియంటల్ కళాశాలల్లో మూతబడినవి ఎన్ని;

(ఈ) ప్రతి జిల్లాలోను ఒక ఓరియంటల్ కళాశాలను నడుపుతూ మిగిలిన వాటిని మూసివేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో ఉన్నది?

సమాధానం

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం 49 ఓరియంటల్ కాళాశాలలు ప్రభుత్వ గ్రాంటులో పని చేస్తున్నాయండీ. వీటి కోసం ప్రతి సంవత్సరం రూ. 3.25 కోట్ల గ్రాంటును విడుదల చేయడమవుతున్నది.

(ఆ) 1992-93 నుండి 6 కాళాశాలలు.

(ఇ) రెండు ఓరియంటల్ కాళాశాలలు.

(ఈ) ఈ ప్రతిపాదనను సమీక్షించడమయింది, ప్రాచ్య భాషలను ప్రోత్సహించి ప్రాచీన సాంస్కృతిని పరిరక్షించవలసిన అవసరాన్ని దృష్టిలో వుంచుకుని 45 ప్రైవేటు ఎయిడెడ్ ఓరియంటల్ కాళాశాలలను, 2 ప్రభుత్వ ఓరియంటల్ కళాశాలలను కొనసాగించడానికి అనుమతించడమయింది.

'స్పడీ సర్కిళ్ల' భవనాలు

202—

*9547-శ్రీ మహమ్మద్ జానీ:- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎస్.సి., ఎస్.టి., అభ్యర్థులకు పోటీ పరీక్షలకై శిక్షణ నిచ్చే 'స్పడీ సర్కిళ్ల' కోసం శాశ్వత భవనాలు నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయించిందా;

(ఆ) అయినచో, అందునిమిత్తం ఇంతవరకు ఖర్చుచేసిన మొత్తమెంత?

సమాధానం

(అ) అవునండీ.

(ఆ) ఇప్పటివరకు రూ. 82,000/-ల మొత్తాన్ని ఖర్చుచేయడమయింది.

హౌసింగ్ కాలనీలలో పొరపతులు

203-

*9425-శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- గృహనిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

ప్రకటన:– 22–3–1994 నాటి ప్రశ్నలకు సమాధానాలు సభా సమక్షములో ఉంచడం గురించి·

(అ) గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద కొత్తగా నిర్మించిన బలహీనవర్గాల కాలనీలకు పౌరవసతులులేని విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ కాలనీలకు సరైన రోడ్లు, మురుగు కాలవలులేని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అట్టి సదుపాయలను ఏర్పాటు చేయడానికి తీసుకున్న చర్యలేవి?

సమాధానం

(అ) బలహీనవర్గాల కాలనీలలో కనీస పౌర సదుపాయాలు కల్పించడానికి 1993–94వ సంవత్సరములో రూ· 562·59 లక్షలు వ్యయ పరచడమైనది·

(ఆ) 1993–94లో వ్యవపరచబడిన రూ· 562·59 లక్షలలో రూ· 52·13 లక్షలు, కాలనీలలో కేవలం రోడ్లు, మురుగు నీటి కాల్వ నిర్మాణ నిమిత్తం ప్రత్యేకంగా వ్యయపరచడమైనది·

(ఇ) బలహీనవర్గాల కాలనీలలో కనీస సదుపాయల కల్పనకు గాను, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, జవహార్ రోజ్‌గార్ యోజన, కరువు నివారణ, ఎంప్లామెంట్ అష్యూరెన్సు పథకములు, ఇత్యాది పథకాలకు కేటాయించిన నిధుల నుండి, రూ· 21·00 కోట్ల రూపాయలను, 1993–95వ సంవత్సరం కాలంలో (అనగా రెండు సంవత్సరాలలో) వ్యయం చేయడానికి నిర్ణయించబడింది·

కనీస పౌర సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో తగు చర్యలు తీసుకోవడానికి, అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడమైనది·

1993–94వ సంవత్సరంలో రూ· 1487·33 లక్షలు సమీక్షరించడానికి ప్రాప్రధమంగా నిర్ణయించడమైనది·

విద్యుత్ నష్టాన్ని అరికట్టుటకు కంప్యూటరైజ్డ్ వ్యవస్థ

204-

*9214– సర్వశ్రీ ఎం· రఘుమారెడ్డి, జి· ముద్దుకృష్ణమనాయుడు, ఎస్· సత్యనారాయణరావు, శ్రీమతి కె· ప్రతిభా భారతి:– విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సరఫరా, పంపిణీనలలో విద్యుత్ నష్టాన్ని అరికట్టేందుకు కంప్యూటరైజడ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని ఎ·పి·ఎస్·ఇ·బి· యోచించుచున్నాదా; అయినచో, అది ఎప్పటిలోగా అమలులోకి వచ్చే అవకాశం ఉన్నది;

(ఆ) ఖమ్మం జిల్లాలో సరఫరా, పంపిణీల వ్యవస్థను మెరుగు పరిచేందుకు జపాను సహాయంతో 100 కోట్ల రూపాయలను వెచ్చించటానికి ఎ పి·ఎస·ఇ·బి· యోచించుచున్నాదా?

సమాధానం

(అ) లేదండీ, ఈప్రశ్నకు తావులేదు·

(ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, రూ· 69·60 కోట్ల అంచనావ్యయంలో ఖమ్మం జిల్లా కోసం సంఘటిత వ్యవస్థ బాగునేత పథకాన్ని రూపొందించింది· ఆర్థిక సహాయం కోసం జపానులోని సి·ఇ·సి·ఎఫ్·కు ఈ పథకాన్ని పంపవలసిందని గ్రామీణ విద్యుదీకరణ సంస్థను కోరడమయింది· వారి అనుమతి అందవలసిఉంది·

భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ల పదవుల ఖాళీలు

205––

* 9503––శ్రీ వి· శివరామకృష్ణరావు:– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా:

(అ) కడపజిల్లా, అట్లూరు మరియు గోపవరం మండలంలలోని సోమశిల ప్రాజెక్టు క్రింద భూసేకరణ పనులను అంచనావేయుటకుగాను ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ల (ఎల్·ఎ·) పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ ఖాళీలను భర్తీ చేయుటకు ప్రభుత్వానికి ఏదైనా విజ్ఞప్తులు యిచ్చినారా;

(ఇ) అయినచో, దానిపై తీసుకున్న చర్య ఏమి?

సమాధానం

(అ) అవునండీ·

(ఆ) లేదండీ, అయితే, ఖాళీ పదవులను భర్తీ చేయవలసిందిగా నెల్లూరులోని తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టరు ప్రభుత్వాన్ని కోరారు·

శ్రీ కె· సుబ్బారాయుడు:- అధ్యక్షా, గౌరవనీయ మున్సిపల్ శాఖ మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను మా మున్సిపాలిటీ నుంచి డ్రింకింగ్ వాటర్ మీద ఒక ప్రపోజల్ రు· 30·07 లక్షలకు మున్సిపాలిటీలో ఉన్నటువంటి పరిస్థితులను అన్నిటిని పూర్తిగా వివరిస్తూ మీకు ఒక ప్రపోజల్ వచ్చింది· దానిని మీరు తప్పకుండా సాంక్షన్ చేయాలని మనవి చేస్తున్నాను· అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారికి మనవి చేస్తున్నాను· నా నియోజకవర్గం కోస్టల్ ఏరియాలో ఉంది· డ్రింకింగ్ వాటర్‌కు చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది· మరి అక్కడ మే, జూన్ నెలల్లో కాకుండా ఈరోజునే నా నియోజకవర్గంలో చాలా గ్రామాలకు మంచినీరు లేనటువంటి ఇబ్బంది వల్ల అక్కడ గ్రామాలలోని ప్రజానీకం చాలా బాధపడుతున్నారు, గౌరవనీయ మంత్రివర్యులు నేను చెప్పేటటువంటి గ్రామాలను నోట్ చేసుకొని వాటికి మంచినీళ్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను· పాతపాడు, కోమటిలిప్ప, నీటితిప్ప, జిల్లేటితిప్ప, వారతిప్ప, కాళేపట్నం, ఈస్ట్, వేస్ట్, కొత్తోట, జగన్నాధపురం, కొత్తకాయల తిప్ప, బాడవ, ఏనుగువానిలంక, ఊటాడ, కొత్తనవరసపురం, పాతనవరసపురం, మేడుపాడు, ఎలమంచిలి, ఎలమంచిలిలంక, కలగంపూడి, చించినాడ, కాజ ఈస్ట్, వెస్ట్, దర్భరేవు, సీతారామపురం – ఈ గ్రామాలలో ఈరోజునే వాటర్ లేదు· కనుక ఈ ఏరియాస్‌లో అన్నిటికి ఆర్·డబ్ల్యూ· ఎస్· స్కీమ్స్ ప్రపోజల్స్ చేయించి ఇక్కడికి పంపించడం జరిగింది· ఇవన్నీ సాంక్షన్ చేసి ఆ ప్రాంతములో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ లేకుండా చేయాలి· అదే విధంగా ఎమ్·ఎల్·ఏస్ ఫండ్స్ నుంచి ఆర్·డబ్ల్యూ·ఎస్ పెండింగులో ఉన్నటువంటి స్కీమ్స్‌కి మా డబ్బులో ఎక్కువ శాతం ఇవ్వడం జరిగింది· మరి ప్రభుత్వ పరంగా వాటికి 50 శాతం మేచింగ్ గ్రాంట్ ఇస్తారా అని ప్రభుత్వానికి డైరక్ట్‌గా లెటర్స్ వ్రాయడం జరిగింది· కాని ఇంతవరకు పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి ఏ నియోజకవర్గానికి ప్రభుత్వ పరంగా

రావలసినటువంటి మేచింగ్ గ్రాంటు రిలీజ్ చేయలేదు కనుక తక్షణమే రిలీజ్ చేయాలని, అదే విధంగా మా జిల్లా కలక్టర్ రు. 2.70 కోట్లకు ప్రపోజల్స్ ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే ఇంతవరకు కేవలం రు. 20 లక్షలు ప్రభుత్వం నుంచి ఇచ్చారు. మరి ఏవిధంగా ఆ జిల్లాలో ఉన్నటువంటి నీటి అవసరాలను తీర్చడానికి కలక్టర్‌గారు ఏవిధంగా పనిచేస్తారు. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా మా నిజామ్మెన కోరికలను మంత్రిగారు ఏదో రకంగా సమాధానం చెప్పి దాట వేయకుండా ఖచ్చితమ్మెన, నిర్దుష్టమ్మెన సమాధానం చెప్పి మా ప్రజలకు న్యాయం చేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, ఈనాడు రాష్ట్రములో ఉన్న మంచినీళ్ల కొరత గురించి అటు గ్రామీణ ప్రాంతములో, అదే విధంగా రాజధానిలో, మున్సిపాలిటీలలో ఉన్న కొరత గురించి మరి ఈనాడు 304 చర్చ మీద అనేకమంది సభ్యులు వారి యొక్క ఆక్షేదన ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. ఈనాడు మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. గతములో ఏనాడు విడుదల చేయని మేరకు ఎక్కువ సంఖ్యలో నిధులు ఈ సంవత్సరం మేము మంచినీళ్లకు కేటాయింపు చేస్తామని చెప్పడం జరిగింది. నిన్న కూడా మీరు చూశారు. హెల్త్ ఫర్ ఆల్ అనే సెమినార్‌లో ఈ సంవత్సరం డ్రింకింగ్ వాటర్‌కి ప్రాతినిధ్యం ఇచ్చాము, దాదాపు రు. 260 కోట్ల విడుదల చేశామని చెప్పి చెప్పారు. నిజముగా విడుదల చేసి ఆ నిధులు ఖర్చుపెడితే మరి ఈనాడు రాష్ట్ర ప్రజానీకం తప్పకుండా సంతోషిస్తారు, ఈనాడు రాష్ట్రములో ఉన్న మంచినీళ్ల కొరత గ్రామీణ ప్రాంతాలలో కొంతవరకు మనము పరిష్కారం చేసినవారు అవుతాము. కాని దురదృష్టం ఏమిటంటే మన అంకెలే మనము చెపుతున్నాము కానీ సమస్య పరిష్కారం. ఎంతవరకు అవుతోందని తిరిగి రెవ్యూ లేని కారణముగా ఈ లోపం జరుగుతోందని చెప్పి మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను ముఖ్యంగా మనము చూశాము. ప్రాబ్లమేటిక్ విలేజస్ గురించి ఫేజ్ 1, ఫేజ్ 2 క్రింద కూడా చాలా విలేజెస్‌లో మనం మంచినీళ్లు పరిష్కారం కోసం గ్రౌండ్ చేయడం జరిగింది. అక్కడ స్కీమ్స్ కూడా టేకప్ చేయడం జరిగింది. మరి అదే విధంగా మన కోస్తా లైన్‌లో సెలైన్ వాటర్ ఉందని చెప్పి ఈనాడు సి.ఇ.ఆర్.పి క్రింద వరల్డ్ బ్యాంకు సహకారముతో పెద్దఎత్తున కృష్ణా జిల్లాలో, అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లాలో కొన్ని జిల్లాలలో టేకప్ చేయడం జరిగింది. ఫ్లోరిన్ కన్‌టెంట్ క్రింద మల్టీ నేషనల్ క్రింద టేకప్ చేయడం జరిగింది. కాని ఇంకా కొన్ని గ్రామాలలో, తమకు కూడా తెలుసు, ముఖ్యంగా మీ జిల్లాలో కొల్లేరు ప్రాంతములో కూడా ఇదివరకు నో సోర్స్ విలేజస్‌గా కూడా అనేక గ్రామాలు ఉన్నాయి. దాని క్రింద మనము ఏమీ చర్య తీసుకున్నాము అని ఆలోచిస్తే మరి మనకు స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు దాని గురించి శ్రద్ధ వహించలేదన్న విషయాన్ని మనము అంగీకరించక తప్పదని తీమకు మనవిచేస్తున్నాను. ఉదహరణకు కృష్ణాజిల్లా నియోజకవర్గములో 21 గ్రామాలు ఉన్నాయి. కొల్లేటి గ్రామాలు. ఈనాడు వాళ్లకు కనీసం కాలువనీళ్లు కూడా

మ. 12.00

త్యాగడానికి అవకాశం లేకుండా ఉంది· ఎందుకంటే ఈనాడు కాలువలు మెరకతేలిపోయాయి, అంతేకాక వాటి ప్రక్కనే చేపల చెరువులు ఉండడం మూలంగా చేపల చేరువులోకి లెవల్ కాలువల కంటే ఎక్కువ వుండడం మూలంగా అందులో ఉన్న ఎఫ్లుయెంట్ పర్కోలేట్ అయి పొల్యూటేసే ప్రమాదం ఉంది· అలాగే స్వీపేజ్ అయిన నీరు మంచినీళ్ళు చెరువులోకి కంప్లీట్ గా పొల్యూట్ అయ్యే పరిస్థితి ఉంది· అందువల్ల ప్రభుత్వం అలాంటి గ్రామాలలో ఏవిధంగా మంచి నీటి సౌకర్యం కలగజేయాలో చేయాలి· Is it advisable to go in for open channels or closed channels. అనేది కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది· ఈ "నో నోర్స్" విలేజెస్‌లో ప్రభుత్వం ఏమి చర్య తీసుకోంటుందనేది మీరు ఇచ్చిన నోట్‌లో ఒక్క ముక్క కూడా మెన్షన్ చేయలేదు· అందువల్ల దీనిగురించి స్పష్టంగా చెప్పవలసిందిగా ముఖ్యంగా మిత్రులు సమరసింహారెడ్డిగారిని కోరుతున్నాను· ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికపై టాకిల్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ఇక ప్రభుత్వం ఏ ఉద్దేశంతో నిర్ణయం తీసుకోందో నాకు తెలియదుకాని మంచినీటి పథకాలకు డబ్బు ఖర్చుపెట్టడానికి వీలులేదని జీ·ఓ· జారిచేయడం జరిగింది· దీనిగురించి మేము ప్లానింగ్ బోర్డు సమావేశంలో ఛైర్మన్‌గారి దృష్టికి తేవడం జరిగింది, తద్వారా ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది· అయితే జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు పెట్టడానికి ఎవరైతే మా దృష్టికి తెచ్చారో వారి జీల్లాలకు సంబంధించి రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది తప్పించి టోటల్‌గా ఆ ఆర్డర్స్‌ను ఉపసంహరించుకోలేదు· దీనివల్ల ఎక్కడైతే జనరల్ ఫండ్స్‌లో తగినన్ని నిధులు ఉన్నాయో అక్కడ ఖర్చుపెట్టే అవకాశాలు లేకుండా పోయాయి· తద్వారా కొరతకూడా వచ్చింది· ఒక ప్రక్క రామిరెడ్డిగారు చెపుతున్నారు, మరో ప్రక్క మీరు కూడా చెపుతున్నారు, మంచినీటి సమస్య పరిష్కారానికి డబ్బు కొరవలేదు, స్కాయ్ ఈజ్ ది లిమిట్ అని చెపుతున్నారు, నర్సింహారెడ్డిగారు పశ్చిమ గోదావరి జీల్లా ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్· వారు అక్కడి పరిస్థితులను రెవ్యూ చేశారు, అక్కడి పరిస్థితులు ఏమిటనేది వారికి స్పష్టంగా అవగాహన అయింది, నేను చెప్పవలసిన అవసరం లేదు· అదే విధంగా విజయనగరం జిల్లా పరిస్థితివస్తే మీ ఎలొకేషన్స్ చూడండి, అదేవిధంగా శ్రీ కాకుళం జీల్లాకు మీ ఎలొకేషన్స్ ఏమిటో చూడండి· అలాగే ప్రకాశం జీల్లాకు ఎలొకేషన్స్ చూడండి· ఇతర జీల్లాలతో పోలిస్తే ఎంత వ్యత్యాసం ఉందో చూడండి· అందువల్ల ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది· How to draw a line to totally backward under developed areas which are regularly drought-prone. ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడం కోసం ఇంటెన్సివ్ డె·ఆర·ప్రో· అని, స్పెషల్ ప్రోగ్రామ్స్ అని, డి·పి·ఏ·పి· ప్రోగ్రామ్స్ అని, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్స్ అని టోటల్స్ బెక్‌వర్డ్ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌ను డెవలప్ చేయడానికి మీరు నిధులు కేటాయిస్తున్నారు· కాని ఈనాడు తీవ్ర కరువు వచ్చిన కారణంగా, వర్షపాతం తక్కువ కావడం మూలంగా మీరు ఏద్దైతే నిధులు కేటాయించారో – ఒరిజినల్ యార్డ్‌స్టిక్ ప్రకారం మీరు ఏ జీల్లాలకు నిధులు కేటాయించారో, అంటే రెగ్యులర్ డ్రాట్‌ప్రోన్ ఏరియాస్‌గా డి·పి·ఏ·పి· క్రింద గుర్తింపబడిన జీల్లాలు ఎవ్వెతే ఉన్నాయో వాటికే నిధుల కేటాయింపులో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ఎఫెక్ట్

అయిన జీల్లాలను విస్మరిస్తున్నారని చెప్పకతప్పదు. అందువల్ల నేను మనవిచేసేది You draw a line between drought - affected and regularly drought- affected. రెగ్యులర్‌లీ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు మీరు ప్రత్యేకంగా నిధులు ఇస్తూనే ఉన్నారు. కాబట్టి ఈ ఫండ్స్‌లో దానిని మిక్స్ చేయవద్దని కోరుతున్నాను. అదేవిధంగా ఫ్లోరిన్ కంటెంట్‌కు సంబంధించి ప్రాబ్లమెటిక్ విలేజెస్‌లో మీరు కొన్ని స్కీమ్స్ సాంక్షన్ చేశారు. కాని వెంటనే ఆ స్కీమ్స్‌ను ఎగ్జిక్యూట్ చేయలేదు కాబట్టి ఫండ్స్ లాప్స్ అయ్యాయనిమళ్ళీ సాంక్షన్ చేయడంలేదు. ఫ్లోరిన్ కంటెండ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ సంవత్సరం అక్కడ కాంట్రాక్టరు దొరక్క వర్క్ టేకప్ చేయలేదని మీరు ఆ వర్క్‌ను కేన్సిల్ చేస్తే ఆ గ్రామాల పరిస్థితి ఏమిటో ఒక్కసారి మీరు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఉదాహరణకు పశ్చిమ గోదావరి జీల్లాలోని నా నియోజకవర్గంలో కొన్ని గ్రామాలను ఫ్లోరిన్ కంటెండ్‌గా ఇడెంటిఫై చేస్తే ఫండ్స్ లాప్స్ అయ్యాయని ఇప్పుడు వర్క్స్ టేకప్ చేయలేదన్న విషయాన్ని నేడు తమదృష్టికి, అధికారుల దృష్టికి తెస్తున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు హయాములో న్యూ స్కీమ్స్ టేకప్ చేయడానికి వీల్లులేదని జి.ఓ. ఇచ్చారు. ఒక ప్రక్క పాపులేషన్ పెరుగుతోందని మునందరం అంగీకరిస్తున్నాం, అలాగే గ్రౌండ్‌వాటర్ లేవల్ పడిపోయిందని, హేండ్‌పంప్స్ ఫెయిల్ అవుతున్నాయనీ మనం అంగీకరిస్తున్నాం. రెయిన్‌ఫాల్ విపరీతంగా పడిపోయి వాటర్‌లెవల్ పడిపోయి హేండ్‌పంప్స్ పని చేయడంలేదని, అలాగే జనాభా పెరిగిపోతోందని మీరు అంగీకరిస్తూనే కొత్త స్కీమ్స్ టేకప్ చేయకుండా బేస్ పెడితే ఈ సమస్యను ఏవిధంగా ఓవర్‌కమ్ చేయాలనుకొంటున్నారో ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల You withdraw that order banning new schemes. కొత్త పథకాలను అమలు చేయకూడదని మీరు ఇచ్చిన ఆదేశాలను దయచేసి వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఎం.ఎస్.పి. క్రింద ఏ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద అన్ని జీల్లాలకు మీరు ఫండ్స్ కేటాయించారు. కొన్ని జీల్లాల్లో ఖర్చు అయ్యాయి, కొన్ని జీల్లాలలో ఖర్చు కాలేదు. కొన్ని జీల్లాలలో ఎక్సెస్ ఖర్చుచేశారు. అయితే నిధులు ఇచ్చి పనులు జరగనిచోటనుంచి నిధులు ఎట్లా డైవర్ట్ చేస్తామని సమరసింహారెడ్డిగారు ప్రశ్నించవచ్చు, ఇటీజ్ ఏ మేటర్ ఆఫ్ ఎడ్జస్ట్‌మెంట్. ఒక్కసారి నోట్ చూడండి. మీ రిలీజెస్‌కు, సాంక్షన్‌కూ ఎక్కడా పొంతనలేదు. ఒకవైపునేమో మీరు 260 కోట్ల రూపాయలు ఖర్చుపెడతామంటున్నారు. మీరు ఇచ్చిన నోట్‌లోని ఎం.ఎస్.పి. క్రింద ఎ.ఆర్.డబ్ల్యు. ఎస్.క్రింద దాదాపు 170 కోట్లు అవసరమయితే దానిలో 60 కోట్లు మాత్రమే రిలీజ్ అయింది, మీగతా 110 కోట్లు కొరత ఉన్నట్లు మీ లెక్కల్లోనే చూపించారు. I don't know what is the fate of R.W.S. Schemes. స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ క్రింద సాంక్షన్ అయిన పథకాలు పరిస్థితి, దానికి కావలసిన నిధులగురించి ఎక్కడా మెన్షన్ చేయలేదు. అందువల్ల దయచేసి ఎఫెక్టివ్‌గా ఈ స్కీమ్స్‌ను ఇంప్లిమెంట్ చేయాలంటే ఎం.ఎస్.పి. క్రిందగాని ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రిందగాని ఆర్.డబ్ల్యు.ఎస్. క్రిందగానీ, లేక ప్రజలనుంచి మూడవ వంతు లేదా 50 శాతం

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- వెంకటరావుబాబు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

కాంట్రిబ్యూషన్స్ తీసుకొనిగానీ ఎక్కడెక్కడ స్కీమ్స్‌ను టేకప్ చేశారో సర్‌ప్లస్ ఫండ్స్ ఉన్నచోట నుంచి మెయిన్‌టనెన్స్ ఫండ్స్ వున్న ప్రాంతాలకు ఫండ్స్‌ను డైవర్ట్‌చేయండి. అక్కడ పనులు పూర్తిచేయండి. లేకుంటే ఈ కార్యక్రమాలను చేపట్టకుండా, బిల్స్ పేమెంట్ చేయకుండా వున్నట్టయితే మనం ఫెయిల్ అయిన వాళ్ళం అవుతాం కాబట్టి ఈ సూచన గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రంలో ఈరోజున భారీఎత్తున హాండ్‌పంప్స్ ఉన్నాయి. 1993-94లో అనేక జిల్లాలలో డ్రింకింగ్ వాటర్‌కు సమ్మర్‌లో స్కార్సిటీ వున్నదని పి.వి.సి. పైప్స్ కావలసినదానికన్నా ఎక్కువ కొన్నారు. ఉదాహరణకు విజయనగరం, కడప జిల్లాలలో పి.వి.సి. పైప్స్ హాండ్‌పంప్ మెటీరియల్ కావలసినదానికన్న ఎక్కువ కొన్నారని, అక్కడి ఇంజనీర్స్ -ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌గానీ, సూపరింటెండింగ్ ఇంజనీర్‌గాని ఈ విధంగా మిస్‌యూజ్ చేశారని మీరు స్వీపింగ్‌గా ఒక డిసిషన్ తీసుకొన్నారు. జిల్లాలలో పర్చేసింగ్ పవర్ కలక్టరుకుగానీ, అధికారులకుగానీ లేకుండా చేశారు. దీనివల్ల ఏమీ జరుగుతోంది అంటే స్టీమట్టం పడిపోయి హాండ్ పంప్స్‌కు ఎడిషనల్ పైప్స్ ఎటాచ్ చేయాలన్నా, హాండ్ పంప్స్ రిపేర్‌చేయాలన్నా స్పేర్ పార్ట్స్ లేక చేయలేకపోతున్నారు. అదేవిధంగా ఈనాడు హాండ్ పంప్స్ సంఖ్య పెరిగింది. అందువల్ల రిపేర్ టీమ్స్‌ను పెంచవలసిన అవసరం ఉంది. మీరు డివిజన్‌కు ఒకటో, రెండో వ్యాన్స్ ఇచ్చి రిపేర్స్ చేయమంటున్నారు. కాని హాండ్‌పంప్స్ సంఖ్య పెరిగినందువల్ల మీరు ఇచ్చిన పెకాకల్స్ సరిపోవడంలేదు. It is necessary to procure more vehicles. లేకపోతే మెయింటెనెన్స్ ఆఫ్ హాండ్‌పంప్స్‌ను డిసెంట్రలైజ్ చేయండి. ప్రతి పంచాయతీకి పర్మిషన్ ఇవ్వండి. లేకపోతే గ్రూప్ ఆఫ్ విలేజెస్ డిసైడ్‌చేసి అక్కడ టీమ్‌ను సెటప్‌చేసి కొంతమందికి ట్రయినింగ్ ఇవ్వండి. లేకపోతే ఎం.డి.ఓ. ఆఫీసులో కొంత ఫండ్ పెట్టండి. లేక పంచాయతీలకు ఫండ్స్ ఇవ్వండి. జె.ఆర్.వై. లో మీరు పర్సెంటేజీ మంచినీటికి, ఇంత పర్సెంటేజ్ బిల్డింగ్స్‌కు ఖర్చుపెట్టవచ్చునని డిసైడ్ చేశారు. అదేవిధంగా హాండ్‌పంప్స్ మెయింటెనెన్స్‌కు కూడా పర్సెంటేజ్ డిసైడ్‌చేసి ఎటాంటి అడ్డంకులు లేకుండా హాండ్‌పంప్స్ మెయిన్‌టెయిన్ చేసేట్టు చూడాలని మనవిచేస్తున్నాను. పూర్వకాలంలో వున్న పద్ధతి వల్ల యిబ్బంది కలుగుతున్నది. ఉదాహరణకు, 1993-94లో పశ్చిమ గోదావరి, కృష్ణా, కొస్తా ప్రాంతాలలో మెరక ప్రాంతాలలో వర్షపాతం 50 శాతంకంటె అక్కడ తగ్గింది. ఓవర్‌ఆల్‌గా సముద్రతీరంలో పడడం వల్ల డ్రాట్‌పోన్ ఏరియా స్కీమ్స్ నుంచి రాకపోవడం వల్ల మంచినీటి సమస్యతో గత సంవత్సరం యిబ్బంది పడ్డాము. ఈ సంవత్సరంకూడా యిటువంటి చర్యలు చేయకపోతే, మీ ఫండ్స్ ఎలోకేషన్ కూడా ఒకసారి చూస్తే సమరసింహారెడ్డిగారు ఫ్లోర్ లీడర్స్‌కు నోట్ యిచ్చారు. అందులో ఒకసారి చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. శ్రీకాకుళంకు 10 లక్షల 75 వేలు, విజయనగరానికి 10 లక్షల 50 వేలు, గోదావరి జిల్లాకు 7 లక్షలు, గుంటూరుకు 19 లక్షలు ఈరకంగా జిల్లా, జిల్లాకు యింత ఖర్చువుంటే మీరు ఏరకంగా పూర్తిచేస్తారు? ఏ రకంగా సరిపోతుందని మీకు మనవి చేస్తున్నాను. ఓవర్‌ఆల్‌గా 1992-93లో ఎలోకేషన్స్ చూశారంటే, యు హావ్ మిక్స్‌డ్ ఆఫ్ ది డి.పి.పి. ఏరియాలకు. You have mixed up the DPP and

and drought-affected programmes. Therefore, allocation has not been justified I request the Minister to consider and try to strike a balance between the two for getting additional fund. If you see these funds which are given by Central Govenment, (to copy with the situation arising out of the failure of monsoon), those districts would feel neglected. కాబట్టి, మీరు ఒకసారి పునరాలోచన చేయాలని మవనిచేస్తూ – అదేవిధంగా, నో నోర్సు విలెజెస్ వున్నాయి, వాటికి ప్రాధాన్యత యిస్తారా? ముఖ్యంగా, వెనుకబడినపట్టణాలలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో అక్కడ మంచినీటి కొరత గురించి ఆలోచించాలి. తూర్పు గోదావరి జిల్లా ఒకసారి చూడండి. రొయ్యల చెరువులు, చేపల చెరువులు వున్నచోట మంచినీటి సమ్య తీవ్రంగా వుంది. ఎందుకంటే, పోల్యూషన్ వల్ల, సీపేజ్ వల్ల అక్కడ మంచినీరు – ఓపెన్ ఛానెల్స్ ద్వారా యిబ్బంది వున్నది. తమరు నియోజకవర్గాలలో చూడండి. మీకు తెలుసు. సప్లెన్ అఫెక్టెడ్ ఏరియాస్, అతి ప్రాధాన్యత వహించి తీసుకోవాలని మీద్వారా మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూన్నాను. ఒక ప్రక్క మీరు 260 కోట్లు ఉన్నాయని చెప్పి 25 కోట్లు అడిగితే, కేవలం 12 కోట్లు రిలీజ్ చేశారని మళ్లీ నోట్‌లో యిచ్చారు. 21 కోట్ల 58 లక్షలు అడుగుతే 12 కోట్ల 80 లక్షలు రిలీజ్ చేశారు అని చెప్పారు. కాదని అంటున్నారు – అదనంగా వుంటే సంతోషమే. నోట్‌లో ఉన్నది చెపుతున్నాను. ఈనాడు సివియర్ డ్రాట్ 18 జిల్లాలలో వుంటే, 25 కోట్లు ఏవిధంగా సరిపోతుందని మంత్రిగారు సంతృప్తి పడుతున్నారో తెలియదు. ఈ 25 కోట్లు ఎట్టి పరిస్థితులోన్లా చాలవు. రామిరెడ్డిగారు, ఏవిధంగా మాపారో? మార్చివరకు 80 కోట్లు పెట్టుకున్నారని డ్రింకింగ్‌వాటర్‌కు మార్చి తరువాత రిలీజ్ చేస్తే మీరు ఎప్పుడు శాంక్షన్ చేస్తారు? ఎప్పుడు గ్రౌండు చేస్తారు? ఒకసారి ఆలోచించండి? సమ్మర్ దాదాపుగా పోతుంది. By February end this should have been identified. ఎక్కడ అయితే మంచినీటి కొరత వున్నదో అక్కడ మంజూరు చేసి వెంటనే బేకప్ చేయాలి. నర్సింహారెడ్డిగారికి తెలుసు. ముఖ్యంగా, 1993 లో శాంక్షన్ అయినవిThey were not able to implement even to this day. వేసుగోదావరిలో యిటువంటి పరిస్థితి వున్నది. కలక్టర్సుకు ప్రత్యేకమ్మెన పర్మిషన్ యిస్తే, జిల్లా పరిషత్తుకు యిచ్చిన ఫండ్సు వాడుకునే అవకాశం కల్పిస్తూ సబ్జక్టు టు రాటిఫికేషన్, రాటిఫై చేయాలని కోరుతూ ఈ విధంగా మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్:– గొంతు ఎండి .దాహంతో చస్తుంటే మీరు తొందరగా మార్చి చేయమంటే ఎట్లా? నేను గౌరవ సభ్యులు మట్లాడిన మాటాలను మాట్లాడకుండా వినిగించను

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొన్నియున్న మంచినీటి కొరతను గూర్చి·

కాని అధ్యక్షా, యిప్పుడు, గత సంవత్సరం ఈ సంవత్సరం దురదృష్టం ఏమిటంటే తీవ్రమైన అనావృష్టి వున్నది· 14 జిల్లాలో ముఖ్యంగా, తెలంగాణా, రాయలసీమ, కొస్తాలో మంచినీటి దాహానికి రాష్ట్ర ప్రజానీకం చస్తుంటే, ముఖ్యంగా, నాకాన్సిట్యూయెన్సిలో ఇంకా మా జిల్లాలలో అనేక బోట్ల యావత్తు రాయలసీమలో కూడా మీకు తెలసిందే· తెలంగాణా ప్రాంతంలో ప్రజలంతా ప్రతి రాత్రి శివరాత్రిగా అన్ని బావుల దగ్గర, బోరింగుల దగ్గర రాత్రి ౯బోరింగ్‌లు కొట్టి, తప్ప, తప్ప, తెల్లవారేదాకా బోరింగులు మోగితే, ఒక్కొక్క చుక్క నీరు వస్తుంటే గ్రౌండు వాటర్ లెవెల్ పడిపోయి, ఇంత దౌర్భాగ్య పరిస్థితుల్లో, దుస్థితిలో రాష్ట్ర ప్రజానీకం చస్తున్నారు· వీటి దాహానికి చస్తుంటే, ముఖ్యమంత్రిగారు, రామిరెడ్డిగారు, సమరసింహారెడ్డిగారు ప్రకటనలు చేస్తున్నారు· ఈవాళ యివన్ని ఎలక్షన్ యియర్ కాబట్టి దాటవేయడానికి తప్ప వేరే కాదు· యుద్ధప్రాతిపదికపై ఈ ప్రజల గొంతు తడపడానికి - దాహం తీరుద్దామని లేదు· మాకు యిచ్చిన నోటులో, దీంట్లో యిచ్చిన కేటాయింపులు చూస్తే ఏడవాలో, నవ్వాలో అన్నట్లుగా వున్నది· ఈ 21 కోట్లు అడిగితే, 12 కోట్లు యిచ్చారు· 14 జిల్లాలు, మిగిలిన జిల్లాలలో కూడా పాక్షికంగా వున్నప్పటికి ఈ దాహాన్ని తీర్చడానికి కనీసం 100 కోట్లు అయినా కేటాయించాలి· లేకుంటే, దాహం తీర్చలేరు· యిక బోరింగులు మంజూరు చేశారంటున్నారు· మంజూరు అయిపోయిందని, శాంక్షన్ అయిందనిచెప్పి గ్రామప్రజానీకం ఎదురు చూస్తుంటారు· జియాలజిస్టు రాకముందే కాంట్రాక్టరు, ఇంజనీరింగు వారు ఏదో కొట్టుకుని వస్తారు· కొన్ని బోట్ల జియాలజిస్టు చూసినా కూడా ఫేల్ అయిపోతుంది· బోర్లు ఫేల్ అయినా ఈ అధికారులు చేతులు దులుపుకుని వెళ్లారు· కాంట్రాక్టరు ఏమో యిన్వీఫీట్లు డ్రిల్ చేశారు కాబట్టి, ఆ బిల్లు యిస్తారు· గ్రామ ప్రజలు అల్లాగే ఎదురు చూస్తుంటారు· ఫేల్ అయిన బోర్ల స్థానంలో లేదా ఉరు చుట్టు ప్రక్కల ఎక్కడైనా ఒక కిలోమీటరు, అర కిలోమీటరులో గాని సర్వేచేసి చూపించిన బోరు తిరిగి వేయాలి తప్ప వేశాము ఫేల్ అయింది అని చేతులు దులుపుకుంటూ వుండడం మంచిది కాదు· నా నియోజకవర్గంలో మా నల్లగొండ జిల్లాలో,, మెట్టప్రాంతాలలో పి·డబ్లు·ఎస్· స్కీమ్స్, వాటర్ స్కీమ్స్ 7-8 లక్షల స్కీమ్స్ 5, 6 ఏళ్ల నుంచి మంజూరు అయి యింతవరకు పూర్తి కానువంటివి అనేకం వున్నాయి· దిండి మండలం, శ్రీశైలం మార్గం మధ్యలో వున్నది· అక్కడ, అంత పెద్ద మండల కేంద్రంలో మంచినీటి సరఫరా లేక దాహానికి అక్కడ ప్రజలు చస్తున్నారు· దానిపై మేము రెండవ 304 యిచ్చాము· ప్రక్కనుంచి గోదావరి నీరు పోతున్నది· భద్రాచలంలో కూడా నీరుకు చస్తున్నారు· భద్రాచలం ప్రక్కనే గోదావరి పోతున్నది· అనేక గ్రామాలను తన వెంబడి పెట్టుకొని గోదావరి ఆ రకంగా ప్రవాహంలా పోతుంటే, భద్రాచలం పట్టణానికి నీరు లేదంటే యిది ఎంత, ప్రభుత్వంయొక్క అసమర్థత అనాలా? లేక ప్రభుత్వం చేయదలచుకోలేదా? అది భద్రాచలంకు సంబంధించింది· ఇక రెండవ 304 వున్నది· కాబట్టి, ఎక్కువ మాట్లాడదలచుకోలేదు· అది ఉదాహరణగా చెప్పాను· సమరసింహారెడ్డి గారు టీ·వో అంటే రూల్సు అంటే, పులిలాగా గర్జిస్తాడు· కానీ యిక్కడికే వచ్చేసరికి

పిల్లిలాగా కూర్చున్నాడు. ఇప్పుడు ఆ సీటులోనే లేడు సమరసింహుడు. గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు మూడల్సిన వారు యివాళ సభలో వుండాలి. ఆపోజిషన్ వారి నోరుమూయించడానికి ఏరకంగా గర్జిస్తారో మన డిపార్టుమెంటుకు కూడా న్యాయం చేయాలి. గ్రామీణ ప్రాంతాలలోని జనాభాకు దాహం తీర్చడానికి నీరు అందించడానికి ఆయన ఆ రకంగా విజృంభించాలని కోరుతున్నాను. న్యాయం చేయమనండి? యుద్ధప్రాతిపదికమీద కొత్త బోర్లు, మంజూరు అయిన వాటిని పూర్తిచేయించాలి. స్పేర్‌పార్ట్స్ వుండవు, మండలంలో ఒకేఒక మెకానిక్ వుండరు. అతన్ని తీసుకోవడానికి అధికారంలేదు. డ్రింకింగ్ వాటర్ లేదు. వీరిద్దరు కలిసి సరిగాచేయరు. ఈరకంగా వున్నది. ఎం.ఎస్.పి. అనేకమైన స్కీమ్స్ ఉన్నాయి. నా కాన్‌స్టిట్యూయెన్సీలో వేశారు. ఆ ఎన్.ఎం.పి.లో డ్యాబ్‌లో , ఈ పంచాయతీరాజ్ వారు ఏ రకంగా యిచ్చారంటే, శాశ్వతంగా గురిఅయ్యే ప్రాంతం అయిన దేవరకొండ తాలూకా యావత్తూ ముళుగోడు నియోజకవర్గం అలాంటి చోట్ల వాటర్ స్కీమ్ 50 పర్సెంటు షేర్ ఎమౌంటు ఎక్కడనుంచి తీసుకొచ్చి కడతారు? ఈనాడు వాళ్ల ఇళ్ల తలుపులు, దర్వాజాలు కూడా అప్పులు యిచ్చిన బ్యాంకులు వారు 12.20 తీసుకుపోతుంటే, తిండికి లేక అన్నమో రామచంద్రా అంటూ తిండికి ఎండుతూ, గుంటూరు మ్రు. వెన్నపు, రాయచూరు వెన్నపు ప్రతి ఏరడానికి పోతూ వుంటే, 50 శాతం ఎక్కడి నుండి కడతారు? గ్రామపంచాయతీల కలెక్షన్స్ ఏమీ లేవు. గ్రామ పంచాయతీలకు ఆ స్థాయి లేదు. అటువంటప్పుడు వాటర్ సప్లయ్ స్కీమ్స్‌కు 50 శాతం కట్టాలనే రూల్స్ సడలించి మన ప్రభుత్వ బాధ్యతగా భావించి, ఎక్కడయితే సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారో, అక్కడ ఎ.ఆర్.డబ్ల్యు. యస్. పి.డబ్ల్యు.యస్., మీని మీడబ్ల్యు.యస్. స్కీమ్స్ మంజూరు చేసిన వాటిని పంచాయతీరాజ్ శాఖ తప్పకుండా చేయాలని కోరుతున్నాను. వారు ఇప్పుడు సీటులో లేరు. సమరసింహారెడ్డిగారు వచ్చాక వారికి పాస్‌ఆన్ చేసి మీ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. మంచినీటి స్కీమ్స్‌ను యుద్ధప్రాతిపదిక మీద పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. నాది డిపిఎపి ఏరియా పర్మనెంట్ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియా, దేవరకొండ రాష్ట్ర ప్రభుత్వం కాగితల మీద కేంద్ర ప్రభుత్వం కాగితాల మీద పర్మనెంట్ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాగా వ్రాసి వున్న మాట. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఒక గ్రామ పంచాయతీకి 27 గిరిజన తాండాలు వున్నాయి. ఒక్క గ్రామ పంచాయతీకి 12 వున్నాయి. మరొక గ్రామ పంచాయతీకి 15 తాండాలు వున్నాయి. వారంతా భారతీయ ఓటర్స్. ఆ ప్రజానీకానికి ఒక బోర్‌వెల్ వేశామని అంటున్నారు. ఒక బోర్‌వెల్ ఫెయిల్ అయినా, హ్యాండ్ పంప్ పోయినా, చెయిన్ పోయినా, ఎండిపోయినా గత్యంతరం లేదు అధ్యక్షా, ఈయొక్క గిరిజన స్త్రీలందరూ కిలోమీటరు, యింకా ఎక్కువ దూరంలో గల వ్యవసాయ బావులలో దిగి కుండమీద కుండ, నెత్తిన రెండు కుండలు పెట్టుకొని మోసుకువచ్చి వారి దాహం తీర్చుకుంటున్నారు. 14 జిల్లాలలో తీవ్రంగాను, మిగతా జిల్లాలలో పాక్షికంగాను వున్న మంచి నీటి సమస్యను తీర్చడం కోసం రూ. 100 కోట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు, సమరసింహారెడ్డిగారు, రామిరెడ్డిగారు ప్రకటనలతో దాహం తీర్చలేరు. రాబోయే కాలంలో మంత్రులు గ్రామాలకు ఓపెనింగ్స్, శంఖుస్థాపనలు చేయడానికి వస్తే, ప్రజానీకం కుండలతో ప్రదర్శనలు చేసి మీ ముందే కుండలు బద్దలు

కొడతారు. ఆ పరిస్థితులు సృష్టించుకోకండి. మంచినీటి దాహం తీర్చండి. స్కీమ్స్ పూర్తి చేయండి. క్రొత్త బోర్‌వెల్స్ మంజూరు చేయడమే కాకుండా, మంజూరు చేసిన వాటిని యింప్లిమెంట్ చేయండి అని తమ ద్వారాకోరుతూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. ఆరోగ్యం:- అధ్యక్షా, మా ఘనాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలలో నీటి ఎద్దడి ఎక్కువగా వుంది. నా కాన్‌స్టిట్యుయెన్సీలో బోర్‌వెల్స్ చాలా తక్కువ. ఇంతకుముందు వేసినవి 70 ఫీట్స్, 100 ఫీట్స్, 150 ఫీట్స్, ఆ విధంగా వేశారు. గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల బోర్స్ పని చేయడం లేదు. ఈ యొక్క మూడు మండలాలలో క్రొత్తగా బోర్‌వెల్స్ వేయవలసిన అవసరం వుంది. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కొరకు ఎం.ఎల్.ఏ.లకు యిచ్చిన రూ. 50 లక్షల నుండి కొన్ని బోర్‌వెల్స్ వేయించడం జరిగింది. గ్రౌండ్ వాటర్ లెవల్ పడిపోవడం వల్ల గ్రామానికి కిలోమీటర్ దూరంలో పాయింట్స్ యిస్తే బోర్‌వెల్స్ వేశారు. అక్కడి నుండి గ్రామానికి నీరు రావడానికి మోటర్స్. పైప్ లైన్స్ వేయవలసిన అవసరం వుంది. పంచాయతీరాజ్ వారు డబ్బు లేదంటున్నారు. మా నియోజకవర్గంలోని మూడు మండలాలలో ఫాదర్ కొలంబోగారు 200 బోర్‌వెల్స్ వేయించడం జరిగింది. వాటికి హ్యాండ్ పంప్స్ ఎక్స్‌టెన్షన్ పైప్స్, కావలసిన మోటర్స్ యివ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ధర్మసాగరం నుండి వరంగల్ జిల్లాలో అంతటా నీరు వెడుతూ వుంటాయి. కానీ ధర్మసాగరం మండల ప్రజలు నీరు త్రాగడానికి నోచుకోలేదు. మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక అక్కడ బోర్‌వెల్స్ కూడా పడడం లేదు. ధర్మసాగరం మండల ప్రజల దాహం తీర్చడానికి ప్రభుత్వం, మునిసిపల్ శాఖా మంత్రిగారు పూనుకొని ఫిల్టర్ బెడ్ కట్టించాలని కోరుతున్నాను. అంతేకాకుండా ధర్మసాగరం చెరువు సిటీకి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో వుంది. అయినా ఫిల్టర్ బెడ్ కట్టలేదు. సముద్రాన్ని తలాపిన పెట్టుకొని వేప ధూప (దాహం)తో వుంటుంది అన్నట్లు అక్కడి ప్రజలు దాహానికి గురి అవుతున్నారు. వెంటనే ఫిల్టర్ బెడ్ కట్టించాలని మరీ మరీ కోరుతున్నాను. మా నియోజకవర్గంలో కనీసం 100 బోర్స్ అయినా శాంక్షన్ చేయాలని తమ ద్వారా కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రారావు:- అధ్యక్షా, కొస్తా తీరప్రాంతంలో రొయ్యల చెరువులు, చేపల చెరువులు త్రవ్వడంవల్ల తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఏర్పడిందని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. రొయ్యల చెరువులు, చేపల చెరువులు త్రవ్వడం వల్ల చెరువుల నీరే కాకుండా, కాలువల నీరు కూడా కలుషితం అవుతోంది. ఈ చేపల చేరువుల నీరు కాలువలకు వదలడం వల్ల, ఆ నీరు మంచి నీటి చెరువుల్లో కలవడం వల్ల మంచి నీటి ఎద్దడి తీవ్రంగా వున్న మాట ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు కనబడలేదు. ప్రభుత్వం యిచ్చిన నోట్‌లో ఎక్కడా కొస్తా ప్రాంతంలో మంచి నీటి ఎద్దడిని నివారించడానికి తీసుకున్న చర్యలను గురించి చెప్పలేదు. భూగర్భజలాలు కూడా లేనప్పుడు ఆయా ప్రాంతాలలో ఎండాకాలంలో మంచినీటి ఎద్దడి రావడం సహజం. సంవత్సరం షోడుగునా

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గూర్చి.

కొస్తాతీర ప్రాంతంలో మంచినీటిని ట్యాంకర్స్ ద్వారా యిస్తున్నారు. వారు యిచ్చే నీరు ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు. తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే, దక్షిణ మంచినీటి పథకం క్రింద పర్మనెంట్ స్కీమ్స్ యిచ్చేవరకు రాయలసీమ, చేపల చెరువుల వల్ల నీరు కలుషితమైన చోట మునిసిపల్ ట్యాంకర్స్ ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలి. మా తూర్పు గోదావరి జిల్లాలోని తాళ్లరేవు, మండలంలో రూ. 3 కోట్లతో కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ చేశారు. 25 శాతం డబ్బు కట్టాలని చెప్పారు. కాంప్రెహెన్సివ్ స్కీమ్, వరల్డ్ బ్యాంక్ స్కీము, శాంక్షన్ చేసి మంచినీటి సమస్య తీర్చవలసిన అవసరం వుంది. ముఖ్యంగా గాడిమొగ గ్రామం, తాళ్లరేవు, పడవలవారిపల్లి, కోరంగి గ్రామాలలో మంచినీటి సమస్య తీవ్రంగా వుంది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. మా జిల్లాకు వచ్చి, ఆయా ప్రాంతాలలో పర్యటించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. డెల్టా ప్రాంతంలో కూడా మంచినీటి సమస్య తీవ్రంగా వుంది. కొస్తాతీర మత్స్యకారులకు ఎంగిలిసారు లేదు. దీన్ని పట్టించుకుని వెంటనే చేయాలని కోరుతున్నాను. లేనట్లయితే వారు వలస పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. తూర్పుగోదావరి జిల్లాలో 20 మండలాలలో కరువు పరిస్థితులు వున్నాయి. ఆ ప్రాంతాలకు ట్యాంకర్స్ ద్వారా నీరు సరఫరా చేయాలి. కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ యిచ్చేవరకు ట్యాంకర్స్ ద్వారా నీటిని సరఫరా చేయాలి. కేవలం ఎండాకాలంలోనే కాకుండా సంవత్సరం పొడుగునా ఈ ప్రాంతంలో మంచినీటి సమస్యవుంది. మంచినీరు యిస్తారా, లేక మత్స్యకారులు వలసపోవాలా తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. సమరసింహారెడ్డిగారిని మానిటోరింగ కమిటీలో సభ్యులుగా వేయవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బొడ్డు:– అధ్యక్షా, మా ఖమ్మం జిల్లాలో 46 మండలాలున్నాయి వాటిలో 33 మండలాలు గిరిజన మండలాలు. మా జిల్లాలో వర్షపాతం తగ్గడం వల్ల రోజు రోజుకు మంచినీటి సమస్య తీవ్రమైంది. ఇదివరకు వేసిన బోర్స్ కూడా డ్రైయి అయి, నీరు లేక చాలా గ్రామాలలో నీటి ఎద్దడి పెరిగింది. ఈ మధ్య కాలంలో చాలా బోర్స్ డ్రైయి అయినాయి. గ్రామాలకు గ్రామాలే మంచినీరు కోసం రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. భద్రాచలం పట్టణం చరిత్ర గురించి మీకు తెలుసు గోదావరిని ఆనుకుని ఉంది. ఖమ్మం జిల్లాలో పుణ్యక్షేత్రం. ప్రక్కన గోదావరి పారుతూ ఉంటుంది. అయినా నీరు లేదు. ఈ మధ్యన ఐ.టి.డి.ఎ. ఆఫీసు పెట్టారు. సంతోషమే. కానీ క్వార్టర్స్ కట్టడానికి నీరు లేక ఎంత ఇబ్బంది పడుతున్నారో చెప్పతరం కాదు. వెంటనే భద్రాచలం పట్టణానికి నీటి ఏర్పాటు చెయ్యాలి. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వారు మొత్తం ఎస్టిమేషన్ మంచినీటి ట్యాంక్‌కు వేసి. రు. 1,46,70,000 ఉంటుందని స్థలం కూడా కేటాయించారు. మూడు సంవత్సరాల క్రితం ఎస్టిమేషన్ వేశారు. అది ఈ నాటికి

రూలు-344 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

మెటీరియల్ కాస్ట్ పెరగడం, కూలీ రేట్లు పెరగడం– దీని వల్ల రు. 1 కోటి 50 లక్షలు కేటాయించి. ఎప్రిల్ 20– శ్రీరామనవమి నాడు ముఖ్యమంత్రిగారు వస్తారు, ఏర్పాట్లు చేస్తున్నారు కనుక ఆ మంచినీటి ట్యాంకును శంఖుస్థాపన చేయ్యాలని కోరుతున్నాను. అక్కడికి వచ్చే ప్రజలు నీరు లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. నా నియోజకవర్గంలో వేసిన బోర్స్ కూడా ఎండిపోతున్నాయి. నా నియోజకవర్గంలో 1,50,000 జనాభా ఉంటే షా పట్టణంలోనే 50 వేల మంది ఉంటారు. పట్టణం రోజు రోజుకు పెరిగిపోతోంది. రాబోయే కరువును బట్టి గిరిజన ప్రాంతాల వారు వలస వచ్చి ఉంటున్నారు, మంచి నీరు కోసం రు. 1 కోటి 50 లక్షలు కేటాయించి, ట్యాంకు నిర్మాణానికిగాను శ్రీరామనవమినాడు ముఖ్యమంత్రిగారితో శంఖుస్థాపన చేయించాలని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ మేరకు హామీని ఈ సభలో ప్రకటించాలి. మునిసిపల్ శాఖ మంత్రిగారున్నారు. వారి సహకారం అవసరం. మునిసిపల్ మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారున్నారు. ఈ విషయంలో ముగ్గురూ హామీ ఇవ్వాలి. భద్రాచలం మండలంలో కొన్ని గ్రామాలకు మంచినీరు లేదు. ఎర్రగట్టు, బడ్రెవు, దేవపాలెం, పాలమడుగు, వీరగూడెం, పుట్టచీర, దాతంగొల్లపురం, బులకూట, నల్లకూట ప్రాంతాలలో బోర్స్ లేదు రెండు కిలోమీటర్లు దూరం నుంచి నీరు తెచ్చుకోవలసి వస్తోంది. పశువులు యూరిన్ పోసిన నీరు త్రాగడం వల్ల రకరకాల జబ్బులకు పిల్లలు గురి అవుతున్నారు. ఫలానా మడుగు నీరు త్రాగుతున్నారని తెలుస్తోంది. భద్రాచలంలోని 8 మండలాలో 7 మండలానికి 10 బోర్స్ చొప్పున మొత్తం 80 బోర్స్ వేయాలి. మొత్తం ఖర్చు రు. 1 కోటికిపైగా ఉంటుంది. బోర్స్ వేసి, నీటి వసతి కల్పించి, అక్కడే ప్రజలకు అనారోగ్యం పాలు కాకుండా చేయ్యాలని కోరుతున్నాను. కుంటలలో నీరు త్రాగి జబ్బులపాలవుతున్నారు. వారిని ఆదుకోవాలి. డబ్బు ఉందంటారు. మంచిదే. కానీ డి.ఇ. వద్దకు వెళ్లినా డబ్బు రాలేదంటారు. మంచినీటి కోసం ఇంత మొత్తానికి వ్యాసుకున్నాం కానీ డబ్బు రాలేదంటారు పంచాయతీరాజ్ మంత్రిగారిని అడిగినా, ఆ శాఖ వారిని అడిగినా నిధుల కొరత లేదంటారు. బోర్స్ వేస్తామంటారు. కలెక్టరు వద్ద కాగితాలు అట్లాగే పడి ఉంటున్నాయి. డి.ఓ. లెటర్ వ్రాసినా దిక్కు లేదు. అన్నం అడుగుతున్నారా? మంచినీళ్లు అడిగినా ఇవ్వలేని స్థితి అంటే ఎట్లా? నీటి సదుపాయం కల్పించి ఆదుకోవాలి.

(ఇంటరప్షన్)

నమ్ము చెప్పనివ్వండి. మంచి నీటి సమస్య గురించి చెబుతున్నాను. ఖమ్మం జిల్లాలో 33 గిరిజన మండలాలున్నాయి. గ్రామాలలో పరిస్థితి అధ్వాన్నంగాఉంది. గత సంవత్సరం మూడు రక్షిత మంచి నీటి పథకాలకు శంఖుస్థాపనచేశారు. కానీ మంచినీరు లేదంటున్నారు. ఈ పద్ధతిగా ఉంది. వి.ఆర్.పురం మండలంలో వాగు లేదు, చెరువు లేదు, బ్యాంక్ కట్టారు కానీ కరెంటు లేదు. రోజూ గోలే, కనుక మా భద్రాచలానికి రు. 2 కోట్లు

కేటాయించి, అదుకోవాలి, ఇది మరచిపోతే మంత్రిగారు వచ్చినప్పుడు ఉట్టి కుండలతో ప్రదర్శన ఎదుర్కోవలసి వస్తుంది. ఆ పద్ధతి రాకుండా నీటి సమస్య తీర్చండి. మంచి నీటి కోసం జనం పరితపించే పద్ధతి లేకుండా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో కరువు చాలా ఉంది. రాష్ట్రంలో తెలంగాణాలోని మెట్టప్రాంతాలలో వాటర్ టేబుల్ క్రిందకు పోయింది. ప్రతి సంవత్సరమూ బోర్స్ వేస్తున్నారు కానీ అవి ఎండిపోతున్నాయి. 250 మంది జనాభా వుంటే ఒక బోర్ ఇవ్వాలని ఉంది. ఒక్కొక్క గ్రామానికి వెడితే 9 బోర్స్ ఉన్నాయి కానీ 4 బోర్స్ ఎండిపోయాయి. మిగతా వాటిలో కూడా నీరు అంతగా రావడం లేదు. పాప్యులేషన్ ప్రకారంగా ఇంకా వెయ్యకూడదంటున్నారు. క్రొత్తగా వేసే పరిస్థితి లేదు. ఎక్కడయినా బోర్ వేస్తే, అరకిలో మీటరు దూరంలో పైప్స్ ద్వారా ఇవ్వాలని పెట్టాము. అది సక్రమంగా అమలు కావడం లేదు. దురదృష్టవశాత్తు డబ్బు లేదు. నియోజక వర్గం డెవలప్‌మెంట్ ఫండ్స్‌లో 50 శాతం ఇచ్చినా, మ్యాచింగ్ గ్రాంట్ లేదు. కార్యక్రమం ముందుకు సాగడం లేదు. ఇంజనీర్లు మిగతా పని చేసినట్లు, దీనిలో చెయ్యడం లేదు. డ్రింకింగ్ వాటర్ సమస్యను యుద్ధప్రాతిపదిక మీద చెయ్యాలని పై నుంచి ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చినా చెయ్యడం లేదు.

రెండవది. ఇక్కడ నాకు ఒక అనుమానం ఏమంటే - సబ్‌మర్జబుల్ మోటార్స్ కొంటున్నాము. ఇది రాష్ట్రం అంతటికి సంబంధించిన సమస్య దయచేసి మంత్రిగారు మినాలి. సబ్‌మర్జబుల్ మోటర్ కాస్ట్ యాజ్ రఘుమారెడ్డి కొటే రు. 26 వేలకు 5 హెచ్. పి. మోటారు వస్తుంది. పంచాయతీరాజ్ రిపార్టుమెంటు వారు కొంటే రు. 35 వేలంటున్నారు. ఈ రెంటి తేడా మూశాను. ఎందుకు ఈ తేడా వస్తుందో తెలియడం లేదు. అదే విధంగా పైప్ లైన్స్ విషయం. పి.వి.సి. పైపులు రు. 44 లు మీటరు ఉంటే ఏ.సి. పైపు లైను రు. 85 లకు పడుతోంది. డిఫరెన్సు ఈ విధంగా వస్తున్నది. ఒక దిక్కు డబ్బు లేదని బాధపడుతుంటే కొనుగోలు ఈ విధంగా ఉంది. 12.40 మ.

మూడవది. నల్గొండ జిల్లాలో నెదర్‌ల్యాండ్ స్కీమ్ క్రింద 228 గ్రామాలకు ఉంది. సంవత్సరాల తరబడి అలాగే నడుస్తున్నది. మా దగ్గర ఫ్లోరిన్ వాటర్ ఉంది. ప్రజలందరూ కాళ్లు వంకర, కన్ను వంకర పోయి బాధలు పడే పరిస్థితి ఉంది. దాని గురించి ఇంతవరకూ ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేదు, కేంద్రం ఎక్కడ ఉంది? నెదర్‌ల్యాండ్ నుంచి ఎప్పుడు శాంక్షన్ వస్తుంది? ఎప్పుడు ఈ స్కీమ్ టేకప్ చేస్తారో మంత్రిగారు చెప్పాలి. నల్గొండ టౌన్ ముప్పారం స్కీము రు. 5 కోట్లకు తీసుకున్నాము. నల్గొండ పట్టణానికి నీళ్లు వస్తున్నాయి కానీ పానగల్ అప్‌ల్యాండ్ ఏరియాకు ఎలక్ట్రిక్ బూస్టర్స్ పెట్టాలని

రూలు-304 క్రింద ప్రివిలేజ్ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి

నరసింహారెడ్డిగారు నల్గొండ వచ్చినప్పుడు రెండు సంవత్సరాల క్రితం చెప్పినా ఇప్పటి వరకూ గవర్నమెంటు నుంచి మాకు ఏమీ శాంక్షన్ రాలేదు. ఏదో కరువులో రు. 4, 5 లక్షలు ఇస్తే మామూలు బోర్లకే అయిపోతున్నది. కనుక ఈ బూస్టర్స్ స్కీమ్ తీసకుని ఫ్లెయిండ్ ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వడానికి ఏమి చేస్తారు? ఫ్లెల్స్ పెండింగ్‌లో ఉన్నాయి సెక్రటేరియట్ మట్టా తిరగడం తప్ప ఏమి కావడం లేదు. వారు ఇస్తామన్నారు. ఫ్లోరిన్ ఉన్న ప్రాంతంలో డి ఫ్లోరినేషన్ ప్లాంట్స్ పని చేయడం లేదు లక్షలాది రూపాయలు పెడుతున్నాము. పర్సెంటేజీకు కొన్న వస్తువులు అక్కడ వేస్తారు. అవి సక్రమంగా పని చేయడం లేదు. ఎక్కడి ప్లాంట్స్ అక్కడే ఉన్నాయి. ఫ్లోరిన్ వాటర్ అక్కడి ప్రజలు తాగుతున్నారు. గ్రామాలలో అసలు మంచి నీళ్ళు లేవు. ఫ్లోరిన్ వాటర్ ఉంది. మురికి కంపు. దానిని బాగు చేయడానికి కావలసిన పరికరాలు కొనే పరిస్థితి లేదు. గ్రామ పంచాయతీలో డబ్బు లేదు. డిపార్ట్‌మెంటు టేకప్ చేసి అటువంటి ప్లాంట్స్ సక్రమంగా నడిపించాలి కొనుగోలు విషయంలో మంత్రిగారు రివోర్టు ఇవ్వాలని సబ్‌మెర్షబుల్ మోటర్లకు, పైపుల విషయంలో రేట్లు తేడా ఎందుకు వస్తున్నదో కారణాలు ఏమిటో చెప్పాలని, నరసింహారెడ్డిగారు నల్గొండ టౌన్‌కు ఇచ్చిన ప్రామిస్ ఏమయిందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:-అధ్యక్షా.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- రిప్లయి అయ్యాక కదా, క్లారిఫికేషన్స్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రిప్లయ్‌కి వెళ్ళేముందు ఒక చిన్న విషయం. ఉదయం పేపర్స్ టు బి లెయిడ్ అన్ ది టేబుల్ అన్నారు కాని హౌస్‌లో పెట్టలేదు.

మిస్టర్ స్పీకర్:- ఉంటే పెట్టేద్దాము.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఎప్పుడు పెట్టేస్తారు? అడ్జర్న్ అయిపోతే అటూ ఇటూ కాకుండా అవుతుంది. పెట్టించండి, లేకపోతే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పిలిపించి పెట్టేద్దాము. రిప్లయి కానివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నోమెనీ రివోర్టులు ఉన్నాయి. చర్చించవలసిన అవసరం ఉంటే చర్చించాలి.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచి నీటి కొరతను గూర్చి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిప్లయి అయ్యాక ఉంటే పెట్టిద్దాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చివరిలో వెళ్లిపోతాము. సాధారణంగా ఈ చర్చ బేకప్ చేసే ముందు పెట్టాలి. పెట్టకపోతే ఇప్పుడయినా పెడితే మంచిది. ఎన్నో విషయాలు ఆన్ నోటీస్‌కు వెళ్లే పరిస్థితి ఉంది. జెస్టిస్ లక్ష్మినారాయణరెడ్డి రిపోర్టు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇందాక చెప్పారు, స్పీకర్‌గారు. ఆల్‌రెడీ పెట్టారట.

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, తమరు వినలేదు..

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ రిప్లయ్ ఇచ్చాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- జస్టిస్ డి. లక్ష్మినారాయణరెడ్డిగారు గులాం రసూల్ ఖాన్, ఉదయం విలేఖరి ఎన్‌కౌంటర్‌లో వంపిన దాని మీద చెప్పిన ఫైండింగ్స్ ఉన్నాయి. ఏమీ లేదు. పోలీసు వర్షన్‌ని ఫైండింగ్స్‌లో పెట్టారు. డిస్కషన్ కావాలని అగుగుదామనుకున్నాము కాని....

Mr. Speaker:- There cannot be any argument on the findings. It is already said., 'laid on the Table.'.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- తమరు చర్చకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- దీనికి ఉండదు. When once I have said 'deemed to have been placed' there should be no argument. అన్నాక ఇక ఆర్గ్యూమెంట్ ఉండదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఇదివరకు చాలా చర్చించాము. చాలా కమీషన్స్ రిపోర్టుల మీద ఆ మెరిట్స్‌లోకి పోకుండా చర్చించాము. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ మీద ఉండదు. It is already gone into the record.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గూర్చి·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– అధ్యక్షా·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– మంచినీళ్లు సమస్యకు సంబంధించింది· మాకు కూడా అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– దిసీజ్ అర్బన్ వాటర్ సప్లయీ· 12·45 అయింది· క్లారిఫికేషన్స్‌లో అడిగి తెలుసుకోండి·

<u>జంటనగరాలలో పరిస్థితి:</u>

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):– అధ్యక్షా, హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు ప్రధాన మంచినీటి వనరులు అయిన (ఎ) హిమాయత్‌సాగర్, (బి) ఉస్మాన్‌సాగర్, (సి) సింగూరు మంజీరా రిజర్వాయర్లలో 1992, 1993లో వర్షాభావం కారణంగా నీటినిల్వలు తగ్గిపోయిన కారణంగా జంటనగరాలలో 19–4–1993 నుండి రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్న విషయం గౌరవనీయులైన సభ్యులకు విదితమే· ఈ మూడు రిజర్వాయర్ల నుండి రోజుకు 120 మిలియను గ్యాలన్ల నీరు విడుదల చేయవచ్చు· అయితే, ప్రస్తుతం రోజుకు 73 మిలియన్ల గ్యాలన్ల చొప్పున మాత్రమే నీటిని వినియోగించు కోవడమవుతున్నది· హిమాయత్‌సాగర్ రిజర్వాయరులో నీరు అడుగంటిపోయింది· ఈ మూడు రిజర్వాయర్ల పూర్తి సామర్థ్యం 36·69 టి·ఎం·సిలు కాగా, ప్రస్తుతం 8·75 టి·ఎం·సి·ల నీరు మాత్రమే వుంది· 1993 ఏప్రిల్ రోజు విడిచి రోజు సరఫరాను అమలుపరచి, ప్రస్తుత నిల్వలను ఎంతో జాగ్రత్తగా పరిరక్షిస్తూ ఈ ప్రభుత్వం తేసుకున్న ముందు జాగ్రత్త చర్యలవల్ల మాత్రమే ఈ మాత్రం నీరు అభ్యంగావుంది· ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను బట్టి 1994, ఆగస్టు వరకు సరఫరాను కొనసాగించగలుగుతాము·

<u>వేసవి అవసరాలు:</u>

వేసవి కాలంలో మంచినీటి అవసరం 20 శాతం పెరుగుతుంది· పెరుగుతున్న అవసరాలకుగాను, ప్రస్తుతం సరఫరా చేస్తున్న 73 ఎం·జి·డి·లు రాబోయే మూడు నెలల్లో చాలకపోవచ్చని భావించడమయింది· భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడంవల్ల పరిస్థితి మరింత క్షీణిస్తున్నది··

హైదరాబాదు సహానగర మంచినీటి సరఫరా, ముదుగుపారుదల మండలి రికార్డు సమయంలో మంజీరా 4వ దశ ప్రాజెక్టును పూర్తిచేసింది· కొనసాగుతున్న ప్రపంచ

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచి నీటి కొరతను గూర్చి.

బ్యాంకు ప్రాజెక్టులో ఒక భాగమైన ఈ ప్రాజెక్టువల్ల జంటనగరాలకు అదనంగా రోజుకు 30 మిలియను గ్యాలన్ల నీటిని సరఫరా చేయవచ్చు. ఫైపులైన్లు, పంపింగు షేషన్లు, వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంటులు పనిచేయడానికి సిద్ధంగా వున్నాయి. జంటనగరాలలో మంచినీటి సరఫరా స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం 120 ఎం.జి.డి.ల నుండి 150 ఎం.జి.డి.లకు పెరిగింది. గత రెండేళ్లలో నీటిసరఫరా స్థాపిత సామర్థ్యాన్ని 40 ఎం.జి.డి.లకు పెంచడమయింది. (అంటే 1993, జూలైలో సింగాపూర్ -జపానుమా లైను ప్రారంభించడంవల్ల 10 ఎం.జి.డి.లు, మంజీరా 4వ దశవల్ల ఇప్పుడు 30 ఎ.జి.డి.లను పెంచడమయింది.

మంజీరా 4వ దశలో, జంటనగరాలకు నీటి సరఫరాను రోజుకు 30 మిలియను గ్యాలన్లకు పెంచవచ్చును. ఈ విధంగా మొత్తం నీటి సరఫరా రోజుకు 103 మిలియన్ల గ్యాలన్లకు తీసుకురావడానికి వీలవుతుంది. ఆ విధంగా పెరిగిన నీటి సరఫరాలు వేసవి అవసరాలు తీర్చడానికి దోహదపడతాయి. అయితే, వచ్చే సంవత్సరం కోసం నిల్వలు ఏమీ మిగలవు. రుతుపవనాల ఆగమనంలోగాని, ప్రవాహాలు వచ్చి చేరడంలోగాని ఏ మాత్రం ఆలస్యం జరిగినా, ఎంతో కొంత కనీసపు నిల్వలను పుంజగలిగితేతప్ప, అనూహ్యమైన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. ఈ లక్ష్యానికి అనుగుణంగా, 31-3-1994 నుండి మంజీరా 4వ దశక్రింద నీటిని సరఫరా చేయడమవుతుంది. అయితే, దీని 30 ఎం.జి.డి. పూర్తి సామర్థ్యానికి గాను 10 ఎం.జి.డి.లకు మాత్రమే పరిమితం చేయడమవుతుంది. ప్రస్తుతమున్న నిల్వతో ఈ విధంగా మర్చి 31వ తేదీనుండి సమగ్ర సరఫరాలను 73 ఎం.జి.డి.ల నుండి 83 ఎం.జి.డి.లకు పెంచడం జరుగుతుంది. ఈ మేరకు నీటి సరఫరాను ఆగస్టు మాసం రెండవ పక్షం వరకు కొనసాగించవచ్చు.

<u>వేసవికోసం కార్యావరణ ప్రణాళిక:</u>

నీటి సరఫరా 10 ఎం.జి.డి.లకు పెంచడంతోపాటు, హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలిని ఈ క్రింది చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించడ మయింది.

(1) నీటిసరఫరా జరగని/సరఫరా తిగినంతగా లేని ప్రాంతాలలో అదనంగా బోరు బావులు త్రవ్వడానికి ఆదేశాలను జారీచేయడమయింది. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో సంబంధిత శాసన సభ్యులు గుర్తించిన ప్రాంతాలలో 10 బోరుబావుల చొప్పున తొలివిడతగా 130 బోరుబావులు త్రవ్వవలసిందిగా ఉత్తరువులు జారీ అయ్యాయి.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొన్నియున్న మంచినీటి కొరతను గూర్చి·

(2) నీరు అవసరమయినా ప్రాంతాలకు, ప్రస్తుతం వున్న 151 మొబైలు వాటర్ ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న నీటి సరఫరా కొనసాగుతుంది· బోరుబావులు ఎండిపోయిన చోట్లలోను, నీటి అవసరాలు బాగా పెరిగి, నీటి సరఫరాను విస్తరింపచేయని ప్రాంతాలలోను అదనపు ట్యాంకర్లను ప్రవేశపెట్టడమవుతుంది·

(3) కనీస స్థాయి కన్నా నీటి మట్టం పడిపోయినప్పుడు, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుంచి నీటిని వినియోగించుకోవడానికి పంపింగు ఏర్పాట్లు చేయడమవుతుంది·

(4) ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నీటి ఉపరితలంపై ప్రత్యేక రసాయనాలను చల్లి, ఆవిరిమూలంగా అయ్యే నష్టాన్ని కనీస స్థాయికి తగ్గించి, ఈ రిజర్వాయర్ల నుండి నీటి సరఫరా దీర్ఘకాలంపాటు కొనసాగేటట్లు చూడడమవుతుంది·

<u>పట్టణ ప్రాంతాలు:</u>

రాష్ట్రంలో 112 మునిసిపాలిటీలు, 3 మునిసిపలు కార్పొరేషన్లు ఉన్నాయి· ఈ 112 మునిసిపాలిటీలలోను, 2 మునిసిపలు కార్పొరేషన్లలోను నీటిసరఫరా పథకాలను ఇంజనీరు-ఇన్-ఛీఫ్ ప్రజారోగ్యం అమలు జరుపుతారు· (హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగుపారుదల మండలి అధ్వర్యంలో ఉన్న హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో మినహా) అయితే, నీటి సరఫరా నిర్వహణ పనులను అయా మునిసిపాలిటీలు, మునిసిపలు కార్పొరేషన్లు చేస్తున్నాయి·

మునిసిపాలిటీలలో నీటిసరఫరాను పెంపొందించే పథకాలను చేపట్టేందుకు ప్రణాళిక క్రింద 1993-94లో రు· 11·88 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది· 20 పథకాలు ప్రణాళిక నిధులతో అమలు జరుగుతున్నాయి· ఈ 20 పథకాలకుతోడు, ప్రభుత్వ గ్యారంటుతోను, మునిసిపాలిటీ విరాళంతోను మాస్టర్‌ప్లాన్ ఆధ్వర దశ కార్యక్రమం క్రింద 55 మునిసిపాలిటీలలో నీటి సరఫరా అభివృద్ధి పనులను అమలు చేయడమయింది· ఈ పథకాలు దాదాపు పూర్తి కావస్తున్నాయి· వాటిని ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకోవడమవుతున్నది· 1994-95 సంవత్సరానికి కేటాయింపును రూ· 19·65 మొత్తానికి పెంచడమయింది· రు· 11·88 కోట్లు లాస్ట్‌యియర్ వుంటే ఈసంవత్సరం రు· 19·65 కోట్లకు పెంచడం అయింది·

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- హైదరాబదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతలలోను నెలకొన్నియున్న మంచి నీటి కొరతను గూర్చి.

మొ . మొత్తానికితోడు మునిసిపాలిటీలలో నీటిసరఫరా పరిస్థితిని మెరుగుపరచడానికి అనావృష్టి సహాయ నిధులలోనుంచి 1993-94లో రూ. 5/2.81 లక్షల మొత్తాన్ని సమకూర్చడమయింది. ఈ మొత్తాలతో, అవకాశమున్న చోట్ల బోరుబావులను త్రవ్వడం, నీటి సరఫరా మెయిన్ లైన్లను పొడిగించడం, మంచినీటిని రవాణా చేయడం ద్వారా నీటి సరఫరాలేని ప్రాంతాలకు మంచినీటిని సమకూర్చడానికి చర్యలు తీసుకోపడమయింది.

రాష్ట్రంలోని అనేక జిల్లాలో నెలకొనివున్న అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా, వేసవిలో నీరునిల్వ చేసే చెరువులను నింపడం, అవసరమయినచోట బోరు బావులను మరమ్మత్తు చేయడం, వాటర్ ట్యాంకర్లను, జనరేటర్లను బాగా పనిచేసే స్థితిలో ఉంచడం, అగసపు వాటర్ ట్యాంకర్లను అద్దెకు తీసుకోవడంవంటి పనులను చేపట్టడానికి, ముందుగానే చర్యలు తీసుకోవలసిందిగా. అన్ని మునిసిపాలిటీలకు తగు ఆదేశాలను జారీచేయడమయింది. అనావృష్టి సహాయ కార్యక్రమం క్రింద మరో రూ. 1046.85 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు మునిసిపాలిటీలలో యుద్ధప్రాతిపదికపై జరుగుతున్నాయి. పరిస్థితి క్లిష్టంగా వున్న మునిసిపాలిటీలలో నీటి సరఫరాను గమనిస్తూ, పరిస్థితిని మెరుగుపరచే చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకంగా అధికారులను పంపడం జరుగుతున్నది.

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):- అధ్యక్షా, భద్రాచలం ఒక గ్రామపంచాయతీ, ఖమ్మం జిల్లాలో ఇది ఒక ప్రఖ్యాతిగాంచిన మహా పుణ్యక్షేత్రం. గోదావరి పుణ్యనదీ తీరాన నెలకొనివుంది.

గోదావరి నదీజలాలు వనరులుగా 1962 సంవత్సరంలో ఈ గ్రామ పంచాయతీకి ఒక రక్షిత నీటిసరఫరా పథకాన్ని ఏర్పాటు చేయడమయింది. రోజుకు 2.50 లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తూండేవారు. 1971లో, స్వల్పమైన నీటి పంపులు, పంపు హౌస్, డిస్ట్రిబ్యూషన్ మెయిన్ వేసి, 5.00 లక్షల గ్యాలన్ల సామర్థ్యంగల ఆర్.సి.సి., జి.ఎల్.ఎస్.ఆర్.లను నిర్మించి ఈ సరఫరాను అధికం చేయడమయింది. ప్రస్తుతంవున్న 35,000 జనాభాకుగాను 3.5 లక్షల గ్యాలన్ల నీటిని పంచాయతీకి సరఫరా చేయడం జరుగుతున్నది. దీనిని 10 జి.పి.సి.డి. (45 ఎల్.పి.సి.డి) లుగా లెక్కకట్టడమయింది. జాతీయ ప్రమాణాల ప్రకారం, సరఫరాలు 20 జి.పి.సి.డి. (100 ఎల్.పి.సి.డి)లుగా ఉండాలి.

ఈ పథకాన్ని నిర్వహించడంలో గ్రామ పంచాయతీ తమ అశక్తతను తెలియ పరచినందుకు ప్రజారోగ్యం, మునిసిపలు ఇంజనీరింగు శాఖ ఈ మంచినీటి సరఫరా పథకాన్ని నిర్వహిస్తున్నది.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

1. జనాభా పెరుగుదల, 2. తక్కువగా సరఫరా అవుతున్న, అసలు సరఫరా కాని ప్రాంతాలు. 3. పంచాయతీ లోపల ముంపుముందు జనాభా పెరుగుదలను, వచ్చిపోయే యాత్రికుల జనాభా పెరగగలదని అశించి, రూ. 1.46.70 లక్షల వ్యయంతో రోజుకు 4 లక్షల గ్యాలన్ల అదనపు పరిమాణం నీటిని సరఫరా చేయడానికి సవివరమైన ఇన్వెస్టిగేషను రిపోర్టును తయారు చేయడమయింది. ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

నీటిసరఫరా పెంచే కార్యక్రమం పూర్తియని పిదప రోజుకు మొత్తం నీటి సరఫరా 7.5 లక్షల గ్యాలన్లు కాగలదు. 35,000 జనాభాకు తలసిరి రేటు 20 జి.పి.సి.డి.లుగా ఉండగలదు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, మంత్రిగారు రు. 146.70 లక్షల వ్యయంతో అదనంగా నీటి సరఫరా చేయడానికి రిపోర్టు తయారు చేసి ప్రతిపాదన పరిశీలనలో వున్నడని అన్నారు. చివరిలో ప్రారంభించబడుతుంది అన్నారు. పరిశీలన పూర్తి అయిందా? ఈ సంవత్సరం పని మొదలు పెడతారా? మంత్రిగారు అంగీకరించారు. భద్రాచలం గోదావరి ప్రక్కన వుండి కూడ మంచి నీరుకు ఇబ్బంది పడుతున్నారు. ఇది దారుణమైన విషయం చాలా రోజుల నుంచీ అందోళన వున్నది. పరిశీలన పూర్తి అయి ఈ సంవత్సరం పని మొదలు పెడతారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, పరిశీలనలో వున్నది. త్వరలోనే పరిశీలన అయిపోతుంది. ఆ పనీ కూడా ఈ సంవత్సరం మొదలు పెడతాము, అని నేను ఘంటాపదంగా చెబుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- సర్, నల్గొండ జిల్లా ముప్పాల మండలం గురించి చెప్పారు. మంచి నీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు.

Sri N. Narasimha Reddy:- Instead of answering the queries of all the Members, I would like to say I have noted everything, Nalgonda, Karimnagar, Narsapur, I have noted down. I can give the details.

Mr. Speaker:- Let him reply first.

పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖమంత్రి (శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి):- అధ్యక్షా, ఈ 304కు జవాబుగా శాసనసభలో గౌరవ సభ్యుల ముందు రిప్లయ్

పెట్టాను. అయినా ఇంకా కొందరు సభ్యులు చదవలేదనే అభిప్రాయం కలిగినందున ఈ రిప్లయ్ ముందుగా చదివి వినిపించి తదుపరి ఇంకా కొన్ని అంశాలు చెప్పవలసినవి వున్నాయని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

గత రెండు సంవత్సరాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగాను, చాలినంత వర్షపాతం లేనికారణంగాను రాష్ట్రంలోని పెక్కు ప్రదేశాలలో భూగర్భ జల మట్టం తగ్గిపోతున్నది. కొన్ని మంచినీటి బోరు బావులలో నీరు కొంత కాలం మాత్రమే వచ్చి ఆగిపోతున్నది. దీనికి తోడు, మంచినీటి వనరులకు అతి సమీపంలో భూగర్భ జలాన్ని బాగా ఎక్కువగా వినియోగించుకోవడంవలన కూడా నీటిమట్టం తగ్గిపోతున్నది.

వర్తమాన సంవత్సరంలో కూడా ఎన్నాలు అవసరమైన మేరకు కురవలేదు. మంచినీటి కొరతను పరిష్కరించడానికి వీలుగా, మంచి నీటి ఏర్పాటుకు ముందు చర్యతీసుకోవడానికి, రాబోయే వేసవికాలంలో ఉత్పన్నంకాగల మంచినీటి కొరత పరిస్థితిని పరిష్కరించడానికై కార్యచరణ ప్రణాళికను తయారుచేయడానికి కూడా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు సవివరమైన ఆదేశాలను జారిచేసింది ఇప్పుడున్న బోరుబావులకు మరమ్మత్తులు చేయించి, మంచినీటిని పొందడానికి వీలుగాను వారిని పనిచేసేస్థితిలో వుంచడానికి, మంచి కొరత పరిస్థితి ఎదుర్కోవడానికి కూడా, వైపరీత్యాల సహాయనిధినుండి 1994, జూన్‌లో రు. 2158.7 లక్షల మొత్తాన్ని మంజూరుచేయడానికై పంచాయతీరాజ్ ఇంజనీర్-ఇన్-చీఫ్ గారు ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించారు. ఈ మొత్తంలోంది బోరుబావుల మరమ్మత్తుల కోసం రు. 380.00 లక్షలు, అడ్వాన్సు కార్యచరణ ప్రణాళిక క్రింద రు. 900.00 లక్షలు మొత్తం రూ. 1280.00 లక్షలను 31-3-1994 తేదీలోగా విడుదల చేయాలని, మిగతా రూ. 878.35 లక్షలను 1994, ఏప్రిల్, జూన్ మాసాల మధ్యలో విడుదల చేయాలని కోరడమయింది.

ప్రభుత్వం, తదనుసారంగా 15-2-1994 తేదీన, గ్రామీణ ప్రాంతాలలో బోరుబావులకు మరమ్మత్తులను చేపట్టడానికి, బోరుబావులకు సి.ఐ. పైపులను వినియోగించ జేయడానికి కూడా హైదరాబాదు జిల్లా తప్ప అన్ని జిల్లాలకు వైపరీత్యాల సహాయ నిధినుండి రూ. 380.00 లక్షల మొత్తాన్ని విడుదలచేసింది.

ఈ పనులను చేపట్టవలసిందిగాను, బోరుబావుల మరమ్మత్తులకు ముమ్మర కార్యక్రమాన్ని ప్రారంభించవలసిందిగాను కూడా జిల్లా కలెక్టర్లను ఇప్పటికే కోరడమయింది. 1994, ఫిబ్రవరి మాసం ఆఖరుకల్లా అన్ని బోరుబావులను పనిచేసే స్థితిలో వుంచేటట్లు చూడాలని కూడ కోరడమయింది.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

దీనికి తోడు, రాబోయే వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాలు మంచినీటి సరఫరాను అడ్డుకు చేయడానికై జిల్లా కలెక్టర్లందరి నుంచి అందిన అడ్వాన్సు కార్యాచరణ ప్రణాళికలను పురస్కరించుకొని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్-ఇన్-ఛీఫ్ పంపిన సంచిత ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత, రుయపవనాలు పరిస్థితులను తిరిగి నిర్ధారించడానికై జిల్లాలను సందర్శించినట్టి చాలామంది సీనియరు అధికార్లు చేసిన సూచనలు/సిఫారసులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 22 జిల్లాలకు రూ. 900.00 లక్షల తదుపరి మొత్తాన్ని విడుదల చేస్తూ 23-2-1994 తేదీన ఉత్తరువులను జారీచేసింది.

కనీస అవసరాల కార్యక్రమం, శీఘ్రగతిన గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమానికి సంబంధించిన వరకు కేటాయింపుల వివరాలు క్రింద విధంగా వున్నాయి:

<u>కనీస అవసరాల కార్యక్రమం:</u>

ఈ కార్యక్రమం క్రింద 1993-1994 సంవత్సరానికి రూ. 4098.00 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది. 1994, జనవరి వరకు రూ. 3080.95 లక్షలను విడుదల చేయడమయింది. ఇంతవరకు రూ. 2637.92 లక్షలను ఖర్చుచేయడం జరిగింది. 86 సమస్యాత్మక గ్రామాలకు మంచినీటి వనరులేని 300 నివాస ప్రదేశాలకు 1993-94లో మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది. మొదాన, ప్రాంతాలలో రూ. 5502.78 లక్షల అంచనా వ్యయంతో 2023 పనులను మంజూరు చేయడం జరిగింది. వీటిలో 416 పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన 1607 పనులు జరుగుతున్నాయి. వీటిని పూర్తిచేయడానికి రు. 3032.15 లక్షల మొత్తం అవసరమవుతుంది. ఇదే మోస్తరుగా, ఎస్.సి.పి. క్రింద రూ. 1116.31 లక్షల అంచనా వ్యయంతో 925 పనులు మంజూర్నాయి. వీటిలో 198 పనులు పూర్తిఅయ్యాయి. మిగిలిన 727 కొనసాగుతున్న పనులను పూర్తిచేయడానికి రూ. 653.61 లక్షల మొత్తం అవసరమవుతుంది. పై పనులను పూర్తి చేయడానికి అవసరమైన ఆర్థిక అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది 1994, జనవరి వరకు వాస్తవంగా సాధించిన లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1.	వర్గీంచజేసిన సమస్యాత్మక గ్రామాలు	66
2.	పూర్తిచేసిన రక్షిత నీటి సరఫరా/మీనీ రక్షిత నీటి సరఫరా పథకాలు	416
3.	షెడ్యూలు కులాల ప్రాంతాలకు విస్తరణలు	198
4.	త్రవ్విన బోరు బావులు	154

<u>శేషగత గ్రామీణ నీటిసరఫరా కార్యక్రమం:</u>

1993-94 సంవత్సరానికి రూ. 4124.00 లక్షల మొత్తాన్ని కేటాయించి, ఆ మొత్తాన్ని విడుదల చేయడమయింది. 1994, జనవరి వరకు రూ. 2907.89 లక్షల మొత్తాన్ని ఖర్చుచేయడమయింది. 1993-94 సంవత్సరంలో 214 సమస్యాత్మక గ్రామాలు, మంచినీటి వనరు లేని 458 నివాస ప్రాంతాలకు ఈ పథకాన్ని వర్తింపచేయాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది. మ్రొదాన ప్రాంతాలలో రూ. 9130.47 లక్షల అంచనా వ్యయంతో 3,222 పనులను మంజూరు చేయడమయింది. 465 పనులు పూర్తిచేయడమ్రొనది. కొనసాగుతున్న 2757 పనులను పూర్తిచేయడానికి ఇంకా రూ. 5814.94 లక్షలు అవసరమవుతాయి. ఇదేమోస్తరుగా, ఎస్.సి.పి. క్రింద, రూ. 1206, 94 లక్షల అంచనా వ్యయంతో 2314 పనులను మంజూరు చేయడమయింది. వీటిలో 433 పనులు పూర్తి అయినాయి. కొనసాగుతున్న 1881 పనులను పూర్తిచేయడానికి రూ. 1206.94 లక్షలు అవసరమవుతాయి. 1994, జనవరి వరకు భౌతికంగా సాధించిన లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1.	వర్తింపజేసిన సమస్యాత్మక గ్రామాలు	246
2.	పూర్తిచేసిన రక్షిత నీటిసరఫరా/మినీ రక్షిత నీటి సరఫరా పథకాలు	465
3.	షెడ్యూలు కూలాల ప్రాంతాలకు విస్తరణలు	433
4.	త్రవ్విన బోరుబావులు	146

1994, జనవరి వరకు మంచినీటి వనరులేని 88 నివాస ప్రాంతాలను కనీస అవసరాల కార్యక్రమం, శేషగతి గ్రామీణ నీటి సరఫరాలు – ఈ రెండు పథకాలు వర్తింపు క్రిందికి తీసుకురావడమయింది.

గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తూ, నీటి ఎద్దడి పరిస్థితులను తట్టుకోవడానికి తక్షణ చర్యలను తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లను, పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను కోరడం

మంచినీటి వనరులకు అతి సమీపంలో భూగర్భ జలాలను మితిమీరి వెలికితీయడాన్ని పరిమిత ం చేస్తూ ఒక చట్టాన్ని తీసుకురావడానికి కూడా చర్య తీసుకోవడమవుతున్నది.

అధ్యక్షా, గ్రామాల్లో ఉన్న మంచి నీటి సమస్య గురించి వారు వ్యక్తపరచిన 1.00
అభిప్రాయంతో, వారి యొక్క అవేదనతో నేను కూడ పాలు పంచుకొంటున్నాను. వారు మ.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

చెప్పిన విషయాలు చాలవరకు అవాస్తవాలు అని చెప్పే స్థితిలో నేను లేను అనే విషయం గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. నిజమే, పూర్తి చేయాలని మాకు ఉంది. ఈ సమస్య "వెరేనియస్ ప్రాబ్లమ్"గా పరిణమించరాదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తసుకోంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అండ్ ఇట్ షుడ్ నాట్ బికమ్ యూన్ ఎటర్నల్ ప్రాబ్లమ్ ఆల్సో, అధ్యక్షా తమరికి తెలుసు. This is a struggle between limited means and unlimited ends. ఈ పరిస్థితుల్లో ఉన్న వనరులతో ఇంక అదనంగా వనరులను సంపాదించుకోవాలి, మన రాష్ట్ర ప్రభుత్వపు బడ్జెట్ ఎక్కువ కేటాయింపులు చేయాలి. చేయడంతోబాటు, అదనంగా కొన్ని నిధులను ప్రత్యేకించి అవసరమయితే ఏర్పాటు చేస్తాం. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో ఇబ్బందికరంగా ఉన్న గ్రామాల్లో మంచి నీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు విధంగా ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వాటితో బాటు, ఎక్సటర్నల్ అసిస్టెన్స్ ప్రాజెక్టు క్రింద ఏ.పి-I మరియ ఏ.పి. -II ప్రాజెక్టులను రూపొందించాం. త్వరలోను ఏ.పి.-III ప్రాజెక్టును కూడా రూపొందించబోతున్నాం. రాఘవరెడ్డిగారినీ చూసినప్పుడుల్లా నాకు బాధ కల్గుతుంది. నల్గొండ జిల్లాలో ఉన్న ఫ్లోరిన్ ప్రభావం యొక్క ప్రతిబింబం రాఘవరెడ్డిగారినే చూడగానే మనకు అర్థం అయిపోతుంది. 30 ఏళ్లకే 60 ఏళ్లవాడిగా తయ్యారయ్యే పరిస్థితులు నల్గొండ జిల్లాలో ఉన్నాయి. నేను కూడా స్వయంగా చూశాను. చాలా చోట్ల నుండి వివరాలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయి. ఈ మధ్యనే దీనికి సంబంధించి, నెదర్లాండ్స్‌కు చెందిన సంబంధిత శాఖ మంత్రి ఇక్కడకు రావడం జరిగింది. వారితోబాటు వచ్చిన ఫస్ట్ సెక్రటరీ, మొన్ననే వచ్చి వెళ్లిన అంబాసిడర్ వారితో జరిపిన చర్చలు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నెదర్లాండ్ సహాయంతో పెద్ద ఖర్చుతో నల్గొండ జిల్లాలో ఏ.పి. -III ప్రాజెక్టు క్రింద 273.86 కోట్ల రూపాయలతో ఒక కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. దీని క్రింద, 263 గ్రామాల్లోను, 397 హేమీ ఫెట్‌సలోనూ నీటి సమస్యను పరిష్కరించడానికి తగు విధంగా శీఘ్రగతిన చర్యలు తీసుకోవడం జరగుతుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఈనాడు దేశం మొత్తం మీద ఉన్న రాష్ట్రాలలో కంటె ఎక్కువగా గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించిన అంశం మీద మన రాష్ట్రంలోనే డబ్బు ఖర్చు చేస్తున్నాం. ఈ సంవత్సరం గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి 150 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడ తమ బడ్జెట్‌లో ఇంత సొమ్మును ఖర్చు చేసింది ఎక్కడా లేదని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను.

మొన్ననే కేంద్ర ప్రభుత్వం నుండి, మామూలుగా తీసుకొనేది కాక, 1994-95 సంవత్సరం బడ్జెట్‌లో ఏది అయితే 150 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయించు

కొన్నామో, దానికి అదనంగా ఇంకొక 100 కోట్ల రూపాయల వరకు తీసుకొని ఖర్చు చేసే, సమస్యను శీఘ్రగతిన పరిష్కారం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు విధంగా పురోగతిలో ఉందని కూడా నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకా కొన్ని వివరాలు గౌరవ సభ్యులకు ఇస్తాను. రాష్ట్రంలో మొత్తం 87,379 గ్రామాలున్నాయి. 1985 రిపోర్టు ప్రకారం 22,860 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించడం జరిగింది. త్రాగునీటి సౌకర్యం గల గ్రామాలు 20.483, 1990-91 సర్వే ప్రకారం "నో నోర్మెస్ హాబిటేషన్స్"గా, గుర్తించిన గ్రామాలు 7833. నో నోర్మెస్ ఎస్.సి. అండ్ ఎస్.టి. హాబిటేషన్స్"గా 1990-91 సర్వే ప్రకారం, 4254. గ్రామాలు. నో నోర్మెస్ హాబిటేషన్ కవర్ అప్టు 31-1-1994, 2285 గ్రామాలని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను. అలాగే, ఎస్.సి., ఎస్.టి., "నో నోర్మెస్ హాబిటేషన్స్" క్రింద 1372 గ్రామాలు కవర్ అయ్యాయని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను అధ్యక్షా, 1980లో సర్వే ప్రకారం ఫోర్లార్డ్ ఎఫెక్టెడ్ గ్రామాలు, మన రాష్ట్రంలో 1090 వున్నాయి. అందులో 922 యిప్పటికే కవరయ్యాయి. తర్వాత మరల 1991లో సర్వే కండక్టు చేస్తే కొన్ని జిల్లాలలో ఫోర్లార్డు ఎఫెక్టెడ్ గ్రామాలు, 1.5 లీమిట్ కంటెంట్ ఫోర్లార్డు దాటినవి 7,228 గ్రామాలనుట్లు నిర్ణయించడం జరిగింది. Number of projects cleared by the Government of India under submission - already qccquired and in progress..9. దానిలో ఎస్మేజెడ్ కాస్టు. 22.54 కోట్లు అయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా' UNICEF. షేరు కలిపి 16.46 గా యిది క్లియర్ అయినాయని మనవి చేస్తున్నాను. Now, new project under Government of India's approval - under submission are 10 districts. ఇవి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్రింద వున్నాయి. ఈ ప్రాజెక్టుల వ్యయం 100.64 కోట్లు. వీటి క్రింద 898 గ్రామాలు, 185 హాంలెట్లు కవర్ అవుతాయి. 15.30 లక్షల జనాభాకు దీనికింగ లాభం కలుగుతుందని మనవి చేస్తున్నాను. ఈనాడు బ్లేట్రల్ అసిస్టెన్సు ప్రాజెక్టుల క్రింద ప్రకాశం జిల్లాలో దర్శి ప్రాంతంలో నెదర్లాండ్సు సహకారంతో రక్షిత మంచినీటి పథకం చేపడుతున్నాం. అలాగే మహబూబునగర్ జిల్లా, కర్నూలు జిల్లా, అనంతపురం జిల్లాలలో జరుగుతున్నాయి. ఇప్పుడు ఒంగోలు జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నంభోట్లవారి పాలెం చాలా గ్రామాలకు సంబంధించిన రక్షిత మంచినీటి పథకం నెదర్లాండ్సు సహకారంతో ఈ మధ్యనే ప్రారంభించడం జరిగింది. అది శంకుస్థాపన కాదు. ప్రారంభోత్సవం చేసి మంచినీళ్లివ్వడం జరిగింది. తర్వాత, ఎ.పి.1 పథకం క్రింద 18.26 కోట్లు ఖర్చుతో 201 గ్రామాలు పూర్తి చేసి రక్షిత మంచినీళ్లు యివ్వడం జరిగింది. ఎ.పి. 2 క్రింద 50,48 కోట్లు ఖర్చుతో 277 గ్రామాలలో 137 గ్రామాలకు

మ. 1.20

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతలలోను నెలకొన్నియున్న మంచినీటి కొరతను గూర్చి·

యిప్పటికే పూర్తి చేసి నీళ్గివడం జరిగింది· మిగిలినవి శీఘ్రగతిన పూర్తి చేయడం జరుగుతుంది· It is under process of completion. వీటితోబాటు ఎ·పి· 2 ప్రాజెక్టులో ఉన్న ప్రత్యేకత, 10 వేల ఎకరాలకు ఇరిగేషను యిచ్చే కార్యక్రమం గ్రామీణ నీటిసరఫరాకు లింకు చేసి యివ్వడం జరిగింది· ఆప్రాంత పురోభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమం అది· వాటితోబాటు ఎ·పి· 3 లో చెప్పేదేమంటే, నల్గొండ జిల్లాను ప్రధానంగా దృష్టిలో వుంచుకుని ఆ ప్రాజెక్టు రూపొందించడం జరిగింది· 273·86 కోట్ల రూపాయలతో 263 గ్రామాలు, 397 హామ్లెట్లు కవర్ అయినాయి· ఇప్పటివరకూ, రాష్ట్రంలో· Right from 1968 onwards upto 31st are 1993, total amount invested since inception is Rs. 699.23 crores - ఈ ఒక్క సంవత్సరం 1993-94లో 150 కోట్ల ఖర్చు చేయడం అంటే, దీనిలో రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థం అవుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను· ఇన్ని సంవత్సరాలుగా 699 కోట్ల రూపాయలు అయితే ఈ ఒక్క సంవత్సరంలో 150 కోట్ల కేటాయింపు జరిగింది· అంతేకాక ఈ సంవత్సరం అదనంగా ఇంకో 100 కోట్ల రూపాయలు మంజూర్నెన ఉత్తర్వులు నా వద్ద వున్నాయని సంతోషంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· I am sure the Members will definitely appreciate for this action from the Government of India. The Number of PWS and MPWS schemes are 12,259 total number of bore-wells filled with hand-pumps 2.20 lakhs. ఇక శాసన సభ్యులకు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ పేరిట ఈనాడు రాష్ట్రంలో 50 లక్షలు యిచ్చాం· అందులో 25 లక్షలు పేదవర్గాలకు యిళ్ల కట్టించే కార్యక్రమానికి పోగా మిగిలిన 25 లక్షలతో శాసనసభ్యులు తమకు యిష్టం వచ్చిన విధంగా నిర్దేశిక సూత్రాల ప్రకారం కమీటి ద్వారా చేపడుతున్నారు· ఈ డబ్బులో ఒక పథకం ప్రవేశపెట్టాం· మీరు ఎంత డబ్బు యిస్తే అంతా అదనంగా ప్రభుత్వం యిచ్చి పూర్తి చేస్తామని అన్నాం· చాలా మంది శాసన సభ్యులు దీనిని చక్కగా ఉపయోగించుకుని స్పందించారు· ఇంతవరకూ శాసనసభ్యులు అందరూ కలిసి 19·13 కోట్ల రూపాయలు రాష్ట్రం మొత్తం మీద యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను· అందులో యిప్పటికే 11 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి రిలీజ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను· ప్రభుత్వం తన వంతు షేర్ యివ్వడం జరిగింది· ఇక యివ్వవలసిన మిగిలిన 8·13 కోట్లు 1994-95లో ఏప్రిల్ 1వ తేదీ తర్వాత రిలీజు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను· చాలామంది గౌరవ శాసన సభ్యులు తమ తమ నియోజకవర్గాల్లో తమ తమ ప్రాంతాలలో, ముఖ్యంగా కొస్తా ప్రాంతాలలో చెరువులు తవ్వుకుని, చేపలు, రొయ్యలు పెంచుతున్న ప్రాంతాలలో నీటి యిబ్బంది గురించి చెప్పారు· నేను స్వయంగా చూశాను కొల్లేరు ప్రాంతంలో అక్కడ వున్న యిబ్బందులు స్వయంగా అడిగి కనుక్కున్నాను· సమస్య పరిష్కరించాలని మాకూ వుంది· కొంత

స్థానికంగా కో-ఆపరేట్ చేయమాన్నం. లోకల్‌గా కంట్రిబ్యూషను యివ్వమని కోరాం. ఎక్కడ్నైతే కోట్లాది రూపాయల ఆదాయాన్ని చెరువులు, చేపలు, రొయ్యల ఉత్పత్తి ద్వారా సంపాదిస్తున్నారో అటువంటి చోట్ల కూడా కంట్రిబ్యూషను యివ్వడానికి రాకపోతే, ఎక్కడో వెనుకబడిన ప్రాంతాలలో వున్నవాళ్ల సంగతి ఏమిటి?

శ్రీ కె. విద్యాధర రావు:- వాళ్లు చెరువులు తవ్వుకుని కోట్ల రూపాయల ఆదాయం తెచ్చుకుంటున్నారు. సమస్య అనుభవిస్తున్నది స్థానిక వడ్డెరలు, హరిజనులు. స్థానికంగా ఉండేవాళ్లకు మంచినీళ్లు లేవు. సంపాదిస్తున్నవాళ్లను వదలిపెట్టి వెనుకబడినవాళ్లు వడ్డెరలు, హరిజనులు దొరికారా?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- దీనిలో వున్న సమస్య విద్యాధరరావుగారికి తెలుసు. తెలుసుండి మళ్లీ ప్రశ్నకోరకే ప్రశ్నిస్తున్నారు వారు. బయటివాళ్లు. వచ్చి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని యిబ్బందిపడుతున్నది స్థానిక ప్రజలు అని, కాబట్టి యిబ్బంది పడుతున్నవారే యిస్తారన్నది కాదు. మీరు యిస్తారా, లేక వాళ్లతో యిప్పిస్తారా? కొంత కంట్రిబ్యూషను మాత్రమే ఖచ్చితంగా అడగటం జరుగుతోంది. కరవు ప్రాంతాలలో పెద్దగా 50 శాతం కంట్రిబ్యూషను కొరకు వత్తిడి చేయడం లేదు. ఇంతకు ముందు విద్యాధరరావుగారు జీల్లా పరిషత్తులకు ఫండ్సు గురించి ప్రస్తావించారు. రూపాయి కూడా ఖర్చు పెట్టవద్దని బ్లాంకెట్‌గా ఆర్డరున్ యిచ్చాం అన్నారు. My submission is - that it is not correct. Sir, already instructions are given that 10% general funds can be spent for the drinking water issues. Already instructions were given to all Z.Ps., ఇక పైపులు, మెటీరియల్సు కొనడానికి సంబంధించి. పంపులు ఎలక్ట్రిక్ మెటీరియల్ కొనుగోలుకు సంబంధించి కొన్ని సింప్లిఫైడ్ నారము, గైడులైన్సు వున్నాయి. వాటి ప్రకారం ఎక్కడా డీవియేట్ కాకుండా Quality is the first creteria. అన్నదానిని దృష్టిలో వుంచుకుని చక్కని వేటి సరఫరా అందించడానికి, నాణ్యత గలిగిన మెటీరియల్, పంపులు పైపులు యివ్వవలసిందిగా ఇంజనీరింగు అధికార్లకు యిప్పటికే ఆదేశాలున్నాయి. ఆ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎక్కడ్నైనా ఏద్నైనా పోరబాటు జరిగితే గౌరవ సభ్యులు ఫలానా ప్రాంతంలో, ఫలానా పొరపాటు జరిగిందని చెబితే ఎవరినీ ఉపేక్షించకుండా కఠినమ్మైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఇంతే కాక పైపుల కొనుగోలు విషయంలో, మెటీరియల్ కొనుగోలు విషయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్లకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు స్వాతంత్ర్యం యివ్వాలని గౌరవ సభ్యులు కొందరు ప్రస్తావించారు. Sir, I regreat - I cannot accede to this because our experiences are different.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొన్నియున్న మంచినీటి కొరతను గూర్చి.

ఎందుకంటే నేను ఎక్కువ చెప్పడం లేదు భావ్యం కాదు. ఎక్కడైనా సమస్య వుందంటే అక్కడ జిల్లాలో జిల్లా పరిషత్తులో డి.డి.ఓ. వుంటాడు. సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్ వుంటారు. As nodal agency, the district Collector will Co-operative the things. There is no question of non co-ordination things. There are number of schemes, started like Employment Assurance Scheme - JRY schemes non- JRY schemes... ఈ స్కీమ్ క్రింద కూడా సంబంధిత నిధులను రక్షిత మంచినీటి సరఫరా పథకాలను ఏవిధంగా ఉపయోగించుకోవాలి అనే విషయంలో ప్రభుత్వం సర్కులర్ ఇవ్వడం జరిగింది. రాబోయే ఏప్రిల్, మే మాసాల గడ్డు పరిస్థితి. ఇబ్బంది కరమియినదే. డబ్బు విషయంలో ఆలోచించవలసిన అవశ్యకత లేదు. 'బెగ్ బార్ ఆర్ స్టీల్' ఏ పద్ధతిలో అయినా డబ్బు తెస్తాము. రక్షిత మంచినీటి సరఫరా విషయంలో ఎంతువంటి ఇబ్బంది ఉండదని తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- నిర్సిరెడ్డిగారు చెప్పాలి. మా జిల్లాలో మీరు ఎదుర్కొంటున్న సమస్య చెప్పాలి.

Mr. Speaker:- Better, resume your seats please.

శ్రీ కె. విద్యాధర రావు:- అరచేతిలో వైకుంఠం తప్పితే వాస్తవం ఏదీ లేదు. (బేకప్ ఇవ్వమనడి. మేము అడిగిన మేజర్ ఇస్యూలు ఒక్కదానికి సమాధానం ఇవ్వలేదు.

(కొంతమంది గౌరవ సభ్యులు లేచి మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

మిస్టర్ స్పీకర్:- అందరికీ ఛాన్స్ ఇస్తాను. కూర్చోండి. ఇవ్వనిదానికి ఇవ్వనుగానీ, ఇచ్చేదానికి తప్పకుండా ఇస్తాను.

ANNOUNCEMENT

Re-Election of Members to fill the casual Vacancy in the Committee on Estimates.

Mr. Speaker:- I am to announce to this House that the members of this House do proceed to elect in the manner

required by Rule 228 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, two Members of the House to serve on the Committee on Estimates to fill the vacancies caused due to resignation of Sri E. Vedavyas and Smt. V. Ratnakumari, Members to the Committee on Estimates with effect from 28-12-1993 and 23-2-1994 respectively.

The last date for the nomination of names: 3.00 p.m., on 24-3-1994.

The last date for scrutiny of the names: 11.00 a.m., 25-3-1994.

Last date for withdrawal of candidature 5.00 p.m., on 28-3-1994.

Date on which the poll shall, if necessary be held

(Between 9.00 a.m., to 2.00 p.m., on 29-3-1994 in the Committee hall No. 1.)

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- చంద్రబాబునాయుడూ, వినండి. మీరు కూర్చుంటే కదా నేను క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి.

శ్రీ కె. పి. కొండారెడ్డి:- * * *.

Mr. Speaker:- I am not concerned for it. He has started from this place. I am not concerned with the Judges Recruitment I am not concerned for it. I am expunging it. I don't mind for it also - I do not like Judges name to come here.

(అంతరాయం)

---

* * * Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని. యున్న మంచినీటి కొరతను గూర్చి.

శ్రీ కె. విద్యాధర రావు:- కొండారెడ్డి చెప్పింది ఎక్స్‌పంజ్ చేశారా? లేదా?

Mr. Speaker:- I am expunging them. మీరంతా ఈవిధంగా మాట్లాడుతుంటే, ఎవరు ఏది మట్లాడుతున్నారు అనేది వినపడదు. సభ్యత, సభను గౌరవించడం, చెప్పింది వినడం, అలకించడం, బయటకు వెళ్లి మనం నడిచే ప్రయత్నం ఇక్కడ చేయవద్దు.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- సమరసింహారెడ్డిగారిని రెండు క్వశ్చన్స్ అడిగాను. సబ్ మెర్జబుల్ మోటార్లు సేమ్ కంపెనీ సేమ్ క్వాలిటీ డిపార్ట్‌మెంట్ కొంటే 38 వేలు ఉంటుంది మేము డైరెక్ట్‌గా సికింద్రాబాద్‌లో కొంటే 26 వేలు ఉంది. ఈ తేడా ఎందుకు వచ్చింది? ఎ.సి. పైపులు బదులు పి.వి.సి. పైపులు వేయడానికి పర్మిషన్ ఇవ్వాలి. దానికి దీనికి రేటులో తేడా డబుల్‌ఉంది కాబట్టి మనం ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదు. మునిసిపల్ మంత్రిగారికి ముప్పారం స్కీమ్ గురించి వారికి తెలుసు. పానగల్ ఏరియాలోగానీ, మిగతా నల్గొండ ప్రాంతంలోగానీ ఎలక్ట్రికల్ బూస్టర్లు కొనడానికి డబ్బులు ఇస్తామని రెండు సంవత్సరాల నుండి ఇవ్వడంలేదు. ఈ మూడు పాయింట్స్‌కు ఆన్సర్ కావాలి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- మంత్రిగారు బాగా ఎసర్ట్ చేసుకొని అవసరమయినా డబ్బులు ఇస్తాము. పూర్తిచేస్తాము అన్నారు సంతోషం. సమరసింహారెడ్డిగారు మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా పనిచేశారు. తరువాత జగన్నాయక్‌గారు వచ్చారు. ఆ తరువాత వెంకారావుగారు వచ్చారు. సమరసింహారెడ్డిగారు పాండవులు అడిగినట్లు ఐదు వూళ్లు ఇమ్మన్నట్లుగా మండలానికి 6 బోర్లు ఇవ్వమన్నాము. ముగ్గురు మంత్రులు మారారు. రెండు బోర్లు కూడా రాలేదు. ఇంతవరకు ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్:- అమాన్ అల్లా ఖాన్ హర్ ఏక్ కో వక్త్ దే రహా హూం జమ్హూరియత్ కో బచానా హై సబర్ హర్ ఏక్ కో హోనా చాహియే.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- సమస్యాత్మక గ్రామాలుగా భారత ప్రభుత్వం మన రాష్ట్రంలో గుర్తించిన గ్రామాలు ఎన్ని? 85 లో మూడవసారి గుర్తించారు. ఈ యాక్షన్ ప్లాన్ మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకటించింది. దశలవారీగా ఈ కార్యక్రమాలు చూడాలని, అనేక గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు ప్రారంభం చేసి వందల కోట్లు ఖర్చుపెట్టి పైపులైన్ వేసి నీరు ఇవ్వకుండా ఉన్న గ్రామాలు ఎన్ని? ఇక హరిజన వాడల విషయానికి వస్తే కావలసినన్ని నిధులు వున్నాయని చెబుతారు. ఈ మంచినీటి పథకాలు ప్రారంభం చేసి పైపులు వేసి కూడా హరిజనవాడలలో పైపులు వేయకుండా ఉన్న గ్రామాలు చాలా వున్నాయి. ఒక ఉదాహరణ చెబుతాను.

నానియోజకవర్గంలోనిఎర్రుపాలెంలో 86లో శంకుస్థాపన జరిగింది. చప్పి చెడి చేయగల విన్నములు చేస్తే' నీరుడు అయింది. అటు ఎస్.సి.లకు లేదు. ఇటు ఎ.సి.లకు లేదు. అంతా పూర్తి అయి కేవలం రెండు లక్షలు ఖర్చుపెడితే పూర్తయ్యే దానికి కూడా ఆపివేశారు. మంత్రిగారు ఛాలెంజ్ చేశారు నేను చెప్పినవాటిని ఎట్లా పూర్తి చేస్తారు? కమలాపురం పంచాయతీ ముదిగొండ మండలంలోని హరిజనవాడకు పైపులు వేయలేదు. మొత్తం పథకం పూర్తి అయింది. హరిజనవాడలో పైపులైను వేయమని కోరారు. కరంటు మోటరు లేదు. ప్రారంభం చేయలేదు. ఇదే మండలంలో ఇంకొక వూరు చెబుతాను. మూడు సంవత్సరాల క్రితం ఒక మీటింగు పెట్టి, మూడు వంతు పూర్తి అయిన రక్షిత మంచి నీటి పరఫరా పథకాన్ని తక్షణమే చేపట్టి పూర్తి చేస్తామని చెప్పినారు. ఇది చెప్పి మూడేళ్లు అయింది. ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ఎన్ని పూర్తి చేశారు? మీ దగ్గర డబ్బులు ఉన్నట్లయితే, వాటిని వెంటనే పూర్తి చేయండి. ఇప్పటికే జనం మంచి నీరు మంచి నీరు అని కలవరిస్తున్నారు మా ఖమ్మం జిల్లానే ఉదాహరణగా చెప్పాను. మీరు మండలానికి ఆరు ఇస్తామని చెప్పి, మూడేళ్లు అయింది. ఇప్పటికి రెండు పేర్లు ఇవ్వమన్నారు. ఇప్పటివరకూ ఇంప్లిమెంటు చేయలేదు. అట్లాంటి గ్రామాలు చాలా ఉన్నాయి. అందుకని నేను ఎక్కువ వివరాలలోకి పోకుండా సూటిగా అడుగుతున్నాను. ఈ రాష్ట్రం మొత్తం మీద సమస్యాత్మక గ్రామాలు ఎన్ని? ఎన్ని గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు మూడు వంతులు పూర్తి చేసి ఆగిపోయి ఉన్నాయి? ఎస్.సి. కంపోనెంట్ క్రింద కావలసినన్ని డబ్బులు, ఉంది, వాటికి కేటాయించకుండా ఉన్న గ్రామాలు ఎన్ని? దయచేసి వీటి వివరాలు ఇవ్వాలి. వీటిని వెంటనే పూర్తి చేయడానికి పూనుకుంటారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. నిర్దిష్టంగా కావాలంటే నేను నిర్దిష్టంగా కూడా చెబుతాను. 1.30 ము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు రఘుమారెడ్డిగారు ఈ పంపుల పర్చేజ్ విషయం గురించి చెప్పారు. నేను తమ ద్వారా వారికి మనవి చేసేదేమంటే, రేట్ కాంట్రాక్టు పద్ధతి ఒకటి ఉందనేది గౌరవ సభ్యులందరికీ తెలుసు. Tenders are called for purchase of the submersible pumpsets. But they are supplied by the APSSIDC. It is approved by a high-level central purchase committee which consists of the members of all the user Departments like APSSIDC, Panchayathi Raj, Public Health and Ground Water. Quality Contrl checks are insisted by these departments. According to 1985 survey problem villages identified are 22,860. Villages already covered with drinking water are 20,468.

(Interruptions)

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి·

I will come to that also. Have patience, my friend, Vidyadhar. ఇవి అన్నిటినీ మూసి పిమ్మటనే అభ్యూహ్య రేటు ప్రకారమే తీసుకోవడం జరిగింది తప్ప, వేరే ఏదీ లేదని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను· తదుపరి, గౌరవనీయులు బోడేపూటి వెంకటేశ్వరరావుగారు మొత్తం రాష్ట్రంలో ఉన్న సమస్యాత్మక గ్రామాలు ఎన్ని అనివారు నన్ను అడిగారు· నేను మొదటనే మనవి చేశాను, మళ్లీ వారి కన్వీనియన్స్ కోసం చెబుతాను· 1985 సర్వే ప్రకారం గుర్తించబడిన సమస్యాత్మక గ్రామాలు 22,860· వీటిలో డ్రింకింగ్ వాటర్ ప్రొవైడ్ చేయబడిన గ్రామాలు 20,468· ఇకపోతే, మీరు కమలాపురం, ముదినేపల్లి మండలం అని స్పెసిఫిక్‌గా ఒక కేసు చెప్పారు, నేను విచారణ చేస్తాను· ఈ విషయం లోపలవారు చెప్పిన ప్రకారం హరిజనవాడల ఎక్స్‌టెన్షన్ విషయంలో ఎడ్డెనా ఇబ్బంది ఉంటే, సమస్యను పరిష్కరించి, దానిని పూర్తి చేయించడానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను· ఇకపోతే, మీకు తెలుసు, ఈనాడు వారు అడిగిన ప్రశ్నలకు – రాష్ట్ర ప్రభుత్వానికి కూడా పూర్తి చేయాలనే ఉద్దేశ్యం· అందుకే నేను మీకు ఆ వివరాలన్ని ఇచ్చాను· ఇన్‌సెప్షన్ నుంచి ఎంత ఖర్చు పెట్టారు? ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టాము, రాబోయే సంవత్సరం నుంచి ఎంత ఖర్చు పెడతాము· వీటి అన్నిటితోపాటు ఈ సంవత్సరం అదనంగా ఇంకొక రు· 100 కోట్లు భారత ప్రభుత్వం నుంచి రెండు రోజుల క్రితమే తెచ్చామని గౌరవ సభ్యులతో మనవి చేసుకుంటున్నాను·

(డా· టి· వెంకయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అంటే ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు రు· 250 కోట్లు దాకా గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం క్రింద ఖర్చు పెట్టుకోబోతున్నాము అని మనవి చేస్తున్నాను· నేను అనుకున్నాను· రు· 150 కోట్లు అంటే చాలా పెద్ద మొత్తం, దేశం మొత్తం మీద అంత పెద్ద మొత్తంలో మన రాష్ట్రంలోనే ఖర్చు పెడుతున్నాము, ఇంకొక రు· 100 కోట్లు అదనంగా తెచ్చామంటే గౌరవ సభ్యులందరూ ఇంకా సంతోషపడతారని అనుకున్నాను· కానీ, నాకు ఆ సూచనలేమీ కనిపించడం లేదు· ఈ రోజు రాష్ట్రంలో మొత్తం సమస్యను పరిష్కరించడానికి ఎంత డబ్బు కావాలి అనే విషయాన్ని కూడా లెక్క వేశాను· మొత్తం స్పిల్ ఓవర్ స్కీములు పూర్తి చేసేందుకు కూడా ఖర్చు పెట్టాలంటే, ఎం·ఎస్·పి· క్రింద, ఇన్‌కంప్లీట్ క్రింద 2166 స్కీములు, ఎ·ఆర్·డబ్ల్యు·ఎస్· స్కీములు క్రింద 3093 స్కీములు, అంటే టోటల్‌గా 5259 స్కీములు· వీటిని పూర్తి చేయడానికి రు· 10,567 కోట్లు కావాలని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను· ఇకపోతే డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉన్నటువంటి విలేజెస్‌లో ఒరిజినల్‌గా ఐడెంటిఫై చేసినవి 2350· వాటి కొరకు రు· 210 కోట్లు అవసరం ఉంటుందని కూడా గౌరవ సభ్యులతో మనవి

చేస్తున్నాను. ఇంక ఫ్లోరైడ్ విలేజెస్‌కు 895 గ్రామాలకు రు. 100 కోట్లు 226 గ్రామాలకు రు. 275 కోట్లు, బ్యాలెన్స్ హాబిటేషన్స్‌కు రు. 100 కోట్లు, బ్యాలెన్స్ ఆఫ్ నోర్మ్ హాబిటేషన్స్ విలేజెస్ 5,500కు ఇంకొక రు. 55 కోట్లు. మొత్తం మీద శాశ్వతంగా ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులలో రాష్ట్రంలో మంచి నీటి కొరకు కావాలంటే రు. 845 కోట్లు ఖర్చు పెడితే, అంత డబ్బు సంపాదించగలిగితే, ఖర్చు పెట్టగలిగితే, ఈ సమస్య పరిష్కారం అవుతుంది. మనకు ఉన్న ఆర్థిక ఇబ్బందులలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రక్షిత మంచినీటి సరఫరా పథకాల పట్ల ఉన్న ప్రత్యేక శ్రద్ధ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రు. 250 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు పెట్టడానికి నిర్ణయించింది. దాంట్లోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి కనిపిస్తుందని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను. ఇంత డబ్బు ఖర్చుపెట్టి పూర్తి చేస్తున్నాము. అదనంగా నిధులు ఈ రు. 100 కోట్లు, ఏ పద్ధతిలో తీసుకురావాలని చేస్తూన్నామో ఆ అబ్జెక్ట్ ఫిగర్స్ ఏమిటని అడిగారు. అవి కూడా చెబుతాను. కడప జిల్లా పులివెందుల మరియు 182 గ్రామాలలో కాంప్రహెన్సివ్ వాటర్ సప్లై కొరకు రు. 2236.30 లక్షలు, కాంప్రహెన్సివ్ పి.డబ్ల్యు. ఎస్ పోందునూరు మరియు 55 ఇతర గ్రామాలలో ఏర్పాటుకు రు. 207.90 లక్షలు అని మనవి చేస్తున్నాను. ఒంటిమిట్ట ప్రాంతంలో కాంప్రహెన్సివ్ డ్రింకింగ్ వాటర్ సప్లై కొరకు రు. 83.40 లక్షలని, తూర్పు గోదావరి జిల్లాలోని తాళ్లరేవు, కోరంగి, కాకినాడ మోగి పంచాయతీ, ఇంకా 14 హాబిటేషన్స్‌కు రు. 169.20 లక్షల మంజూరు లభించిందని మనవి చేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో సి.పి.డబ్ల్యు. ఎస్. క్రింద 75 గ్రామాలు 6 హాబిటేషన్స్ మొత్తం 81కు రు. 1306.25 లక్షలని మనవి చేస్తున్నాను. గుంటూరు జిల్లాలో బెల్లంకొండ మరియు 16 ఇతర గ్రామాలకు, 17 హాబిటేషన్స్‌కు కాంప్రహెన్సివ్ వాటర్ (ఫ్లోరైడ్) సప్లై స్కీములకు రు. 253.75 లక్షలు, నెల్లూరు జిల్లాలో 129 గ్రామాలలో, 59 హాబిటేషన్స్‌కు కలిపి రు. 21.32.65 లక్షలు, డ్రింకింగ్ వాటర్‌కు 75 ఫ్లోరైడ్ అఫెక్టెడ్ విలేజెస్, ప్రకాశం జిల్లాలో ఉన్న వాటికి ఇంత వరకూ సెంట్రల్ అసిస్టెన్స్ కాక, భారత ప్రభుత్వ సహాయం క్రింద చేపట్టిన కార్యక్రమానికి రు. 224.75 లక్షలు ఖర్చు పెడుతున్నామని మనవిచేస్తున్నాము. రూరల్ వాటర్ సరఫరా క్రింద మహబూబ్‌నగర్ జిల్లాలోని 68 గ్రామాల కొరకు రు. 1023.95 లక్షలు ఖర్చు పెట్టబోతున్నామని మనవిచేస్తుననను. రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోని 97 గ్రామాలకు రు. 375.60 లక్షలు ఖర్చు చేయబోతున్నామని మనవి చేస్తున్నాను. అలాగే సి.పి.డబ్ల్యు.ఎస్. స్కీములు, ఇండివిడ్యుయల్ స్కీములు, కర్నూలు జిల్లాలో 126 గ్రామాలలో చేపట్టడానికి రు. 1388.40 లక్షలు ఖర్చు పెట్టబోతున్నాము. ఆత్మకూరు నియోజకవర్గంలో, నెల్లూరు జిల్లాలో 11 సి.పి.డబ్ల్యు.ఎస్. స్కీములు, 95 ఇండివిడ్యుయల్ స్కీముల కొరకు రు. 660.25 లక్షలు 97 గ్రామాలకు లబ్ధి కలిగే పద్ధతిలో ఖర్చు పెట్ట

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకొని వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

బోతున్నాము. ఇది అంతా ఈ రు. 100.64 కోట్ల ఖర్చుతో, మామూలుగా చేసే రు. 150 కోట్ల కార్యక్రమం కాక, నేను మెన్షన్ చేసిన ఈ స్కీములు క్రింద ఈ ప్రాంతాలకు ఈ సంవత్సరం లబ్ది క్రింద చేపట్టే కార్యక్రమాలని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:– మీ మాటలకు చేతలకు పొంతన కుదరడంలేదు. దయచేసి మీటింగు పెడతారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవ సభ్యులకు తెలుసు. నేను ఇంతకు పూర్వమే డేట్ ఇచ్చి మీటింగు పెట్టాను. ఆరోజు శాసన సభలో ఉన్న సరిస్థితిని బట్టి పోస్ట్‌పోన్ చేసుకుని నిన్న పెట్టుకున్నాము. నిన్న కూడా కొంత ఇబ్బందికరమైన పరిస్థితి రావడంతో, పోస్ట్‌పోన్ చేసి, డ్రింకింగ్ వాటర్ మీద మనం ఇక్కడనే చర్చిస్తాము, అని గౌరవ సభ్యులు కోరడంతో, దానిని ఇంకొక తేదీకి పెట్టుకుందామని అనుకున్నాము. త్వరలో నేను తేది నిర్ణయించి మీకు తెలియజేస్తాను.

1.40 శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మంత్రిగారి మాటలు చూస్తే, కోటలు మ. దాటుతున్నాయి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:– ఇది మాటలు కాదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్డర్ చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– రెండు మూడు ఇష్యూస్ మావాళ్లు క్లియర్‌గా చెప్పారు. కమిటీ వేశారు, మాకు సంబంధం లేదు. సేమ్ బ్యాండ్ ఈచ్ మోటార్ రు. 35.000 కోట్ చేస్తే, రు. 26.000 లకు ఇస్తున్నారంటే రు. 12,000 అంటే 25 నుండి 30 శాతం కమీషన్ పోతుంది. నేను మళ్లీ అవసరమయితే సమాచారం తెప్పించుకొని....

Sri D.K. Samarasimha Reddy:- They have brought it to my notice now. Mr. Naidu, kindly wait and see what action I am going to take. What is that you want? Wait and see. We will check up. Whatever you said whether it is correct or not we will check up.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మీరామాట చెబితే ఈ క్వశ్చన్ రాదు. చెప్పలేదు కాబట్టి అన్నాము.

(అంతరాయం)

మొత్తం బోర్స్, స్పేర్ పార్ట్స్ ఫిబ్రవరి అంతానికి రెడీ అన్నారు. ఏమీ లేదు. ఏమి చెప్పినా వినడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఫిబ్రవరీ, మార్చికూడా అయిపోతోంది. ఏదో ఆఫీసర్ చెప్పిన సమాచారం బట్టి వారికి తెలిపివుందని బ్రహ్మాండంగా డిఫెండ్ చేయడం కాదు, వీరు చిత్తూరుకి ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్. చిత్తూరు డివిజన్ మొత్తం స్పేర్‌పార్ట్స్ లేకుండా కలెక్టర్ ఏమిచేయలేని స్థితిలో ఉన్నారు. ఇది వాస్తవంకాదా అని అడుగుతున్నాను. వీరికే కనుక్కోమనండి. ఎన్నో రిపేర్స్‌లో ఉన్నాయి. స్పేర్‌పార్ట్స్ ఏమీ లేవు అన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నాకు గుర్తు ఉన్నంత వరకూ ఇది సత్య దూరమని నా అభిప్రాయం. నేను Already, instructions from the Government to the District Collectors and S.Es and E.Es are there. There is no question of dearth of money there. జిల్లా పరిషత్ డివల్ ఫండ్ నుండికాని, మిగతా స్కీమ్స్ నుండికానీ ఈ విషయమై ఇంకా ఖర్చు పెట్టి చేయమని ఇదివరకే ఇచ్చాము. మొదటే మనవిచేశాము. District Collector is the nodal agency. He will co-ordinate and regulate everything within the district. మనవిచేశాను. డ్వాబ్ నుండి కొంత ఫండ్ ఇచ్చాము. పంచాయితీరాజ్ నుండి కొంత ఇచ్చాము, అదనంగా స్కీమ్స్ నుండి కొంత ఇచ్చాము. డబ్బులు లేవనే ప్రస్తావనలేదని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు చంద్రబాబునాయుడు పెట్టులు షార్టేజ్ ఉందనీ, అదనంగా కొనలేకపోతున్నారని అన్నారు. మాకు కొన్ని జిల్లాలలో కొన్ని ఇబ్బందికరమయినా పరిస్థితులు వచ్చాయి. ఏ జిల్లాఅని చెప్పను. అవసరం వచ్చినప్పుడు చెప్తాను. అనవసరమయిన మెటీరియల్ కొని, మెటీరియల్ అంతా స్టాక్ పెట్టి, అవసరమయిన దానికి డబ్బులు లేకుండా చేసినవి కొన్ని దృష్టిలో వచ్చినప్పుడు కొందరు ఉద్యోగస్తులను సస్పెండ్ చేసే అవశ్యకత ఏర్పడింది. అలా చేయడంకూడా జరిగిందని మనవి చేస్తున్నాను. అటువంటి పరిస్థితి రాకుండా కొంత రెగ్యులేట్ చేసేప్పుడు అడ్మినిస్ట్రేషన్‌లో ఈ సమస్యలు ఉంటాయి. అది మిత్రులు విద్యాధరరావు ఎప్పుడు మంత్రిగా ఉండలేదు కాబట్టి వారికి తెలియకపోవచ్చు కానీ చంద్రబాబునాయుడు కొంత కాలం ఇక్కడ మంత్రిగా పని చేశారు కాబట్టి వారికి అడ్మినిస్ట్రేటివ్ ప్రాబ్లమ్స్ ఏమి అనేది తెలుసు.

(Interruptions)

Mr. Vidyadhar Rao, I am telling you the fact, I say. You do not know the problems. He (Sri N. Chandrababu Naidu) Knows the problems.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- పొందరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గూర్చి.

Sri K. Vidyadhara Rao:- We were also in the Government.

(అంతరాయం)

శ్రీ వి. జగపతిరావు:- కోర్టుకి వెళ్లినా కాదు. మళ్లీ రాజకీయాలా?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు:- ఏమిటి రాజకీయాలా? వీరిదా, మాదా?

(అంతరాయం)

రాష్ట్రాన్ని తాకట్టుపెట్టారు. రాష్ట్రాలను తాకట్టుపెడ్తున్నారు.

ఛైర్మన్:- తాకట్టు అందరూ పెట్టారు, మీరు కూర్చోండి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నేను ఎక్కడా తాకట్టు పెట్టలేదు. ప్రాబట్లీ వారికి తాకట్టు అలవాటయిపోయిందేమోకానీ మాకు ఇంకా అటువంటిది లేదని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్:- వాట్ డూయూ వాంట్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నాకు సొల్యూషన్ కావాలి. వాటర్ ఫర్ ఆల్ ఇంకేమీ అక్కరలేదు. విజయనగరం, కడప జిల్లాల్లో స్పేర్‌పార్ట్స్ కొనడంలో సర్‌ప్లస్ అయ్యింది, ఎక్సెస్ కోవడం జరిగింది. చిత్తూరులో రెవిన్యూ డివిజన్‌లో ఈ మాదిరిగా కంప్లెంట్స్ ఉన్నాయి. నేను మొన్ననే వెళ్లి వచ్చాను. డైరెక్టర్‌గా ఆఫీసర్లతో మాట్లాడాను. మా వద్ద స్పేర్‌పార్ట్స్ లేవుకాబట్టి మేము చేయలేమని అన్నారు. కలెక్టర్‌కి చెప్పిన ఇంకా కాలేదు. ఎన్ని రోజుల లోపల యాక్షన్ తీసుకుంటారో చెప్పమనండి. వారి ప్రకారం ఫిబ్రవరి ఎండ్ అని అన్నారు. ఈ రోజున ఎలోకేషన్ రు. 100 కోట్లని అన్నారు. 10, 15 ప్రాజెక్టులనీ అన్నారు. దీనితో రాష్ట్రమంతా త్రాగునీటి సమస్య పరిష్కారం కాలేదు. అయితే మంచిదే. కానీ ఈ రోజు డ్రౌట్ సిచ్యుయేషన్ ఉంది. మేము జిల్లాల్లో పోతే ప్రతీ ఒక్కరూ అడుగుతున్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలు బోర్స్ వేయకుండా ఉంటే కేంద్రప్రభుత్వాన్ని నమ్మకుండా వాలెంటరీ ఆర్గనైజేషన్స్‌ని అడిగి కొన్ని బోర్స్ వేయించాము.

ఈ సంవత్సరం స్పెసిఫిక్‌గా జిల్లాకు ఎన్ని బోర్స్ వేయగలుగుతారు. చిత్తూరు జిల్లాలో 76 వాటర్ స్కీమ్స్ తెస్తే, కావాలని అడ్డం పెట్టారు. ఎటూ పోయే రోజులు వస్తున్నాయి కాబట్టి ఇప్పుడయినా క్లియర్ చేస్తాడేమోనని వారిని అడుగుతున్నాను. వీరు చేయలేకపోయినా మేము చేస్తాము. వీరు చేస్తారా లేదాని అడుగుతున్నాను. ఈ వాటర్ స్కీమ్స్ కోసం ఇంజి నియోజకవర్గ అభివృద్ధి కమిటీలకు రు. 50 లక్షలు ఇచ్చారు చిత్తూరు జిల్లాకి 5 మంది ఎం.ఎల్.ఏలకు ఇంతవరకూ ఆ డబ్బు ఇవ్వలేదు. కనీసం అది ఇస్తే, కొన్ని స్కీమ్స్ అయిన టేకప్ అయ్యేవి. మంత్రిగారు చిత్తూరు జిల్లా ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్. అభివృద్ధి సాధించేందిపోయి అభివృద్ధి నిరోధకాలుగా తయారయినారు. కలా చరిత్రలో పర్మినెంట్‌గా మిగిలిపోతారు. దయచేసి జిల్లాకు అన్యాయం చేయవద్దని మనవి చేస్తున్నాను. అది వీరి పిరియర్‌లో జరిగితే రాబోయే రోజులలో చెప్పుకుంటారు అందుకే అన్నారు. నర్సింహారెడ్డిగార్ని సాక్ష్యగా పెట్టుకున్నారని ఆయనను అడిగితే క్లియరుగా చెప్తారని అన్నారు. ఆ విధంగా జిల్లా అబ్జర్వర్ ఆయన క్లియర్ చేస్తున్నారు, ఎన్ని రోజుల్లో లోపల కమిటీ చేస్తారో చెప్పమనండి. అసలు వేస్తారా, వేయరా?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:– ఆఖరికి నీటి సమస్య కోసం జిల్లాలో మొదటి వర్గాల అభివృద్ధి కమిటీలు వేయకపోతే, అభివృద్ధి నిరోధమని అంటే ఇది ఎవరి సమస్య?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు:– జిల్లాలో 5 గురు తెలుగుదేశం పార్టీకి చెందినవారు ఉన్నారు. నియోజక అభివృద్ధి కమిటీలో ఈ మంత్రిగారు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఎంపి ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికి ఇంతవరకూ నియామకం చేయలేదు. దానివల్ల మందెనోకి కేటాయించిన నిధుల కొరత ఏర్పడిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నాకు ఎవరి మీద కోపం లేదు. అందులోనూ నా మిత్రులు చంద్రబాబునాయుడు మీదా, గోపాలకృష్ణారెడ్డి మీద, సుబ్బారాయుడుమీద, గాలిముద్దుకృష్ణమ నాయుడిమీద, రామకృష్ణారెడ్డి మీద కక్షనా? రామకృష్ణారెడ్డి బుర్రమీసాలు చేస్తే... నాకు ఎవరి మీద కక్ష లేదు. అధ్యక్షా, నాకు ఎవరిమీద కక్ష లేదండీ, ఆ వివరాలు వచ్చిన వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. వాటితోబాటు శ్రీ చంద్రబాబునాయుడుగారు కొన్ని 75 స్కీమ్స్ గురించి చెప్పారు, నిజమే అధ్యక్షా, జిల్లాలో ఉన్నటువంటి అందరు శాసన సభ్యుల నోర్లు కొట్టి ఒకే ఒక నియోజకవర్గానికి డైరెక్ట్‌గా

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

మేమక్కడ నుంచి ఈ స్కీమ్స్ సాంక్షన్ చేయించుకొంటున్నాము అంటే డబ్బు ఇవ్వండి మాకు అభ్యంతరం లేదు ఆ స్కీమ్ స్పెసిఫిక్‌గా సాంక్షన్ తెచ్చుకొంటున్నాము అంటే వేరే సంగతి, అదీ ఏమీ లేకుండా మేము ఏదో తెచ్చుకొంటాము మీరు చేసి వెళ్లండి అంటే మేము సిద్ధంగా లేమని ఈ సందర్భంగా ఈ వేదిక నుంచి గౌరవ సభ్యులతో సవినయముగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు, జీల్లాలో అందరి నోర్లు కొట్టి ఒక నియోజకవర్గంలో 75 ఇచ్చారు అన్నారు, అది వాస్తవం కాదు. ఎందుకంటే మొత్తము 126 వచ్చాయి దీంట్లో కుప్పం నియోజక వర్గం చాలా బ్యాక్ వర్డ్. జీల్లాలో అంతా కలిసి 1000 స్కీమ్స్‌లో ఉంటే కుప్పంలో 10 స్కీమ్స్ లేవు కాబట్టి స్పెషల్ కన్సిడరేషన్ లో ఇచ్చారు. ఆయన చెప్పిన మాట వాస్తవమా అడుగుతున్నాను. ఈ రోజు 150 కోట్లు చెప్పారు మొత్తం కలిపి 10 కాన్‌స్టిట్యుఎన్సీలు ఉన్నాయి. ఈ సభ వారిని అడుగుతున్నాను. ఒక్కొక్క నియోజకవర్గంకి 5 కోట్లు ఖర్చు పెడుతున్నారు ఒక నియోజక వర్గంలో కోటి రూపాయలకే మీరు ఇన్ని మాట్లాడుతున్నారే ఇది ఎవడబ్బనొమ్మండి. ఇది ఎవడబ్బనొమ్మని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి.- ఇది మీ అబ్బ నొమ్ము కాదు, అది మా అబ్బ నొమ్ము కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాజకీయం చేయకపోతే ఒకటి చెపుతాను మీరు అంత అన్యాయం చేస్తే ప్రజలు అంతా రెచ్చిపోతారు. నా మీద కక్షతో నా నియోజక వర్గంలో ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఇలా చేస్తుంటే రాబోయే రోజులలో ఆ ప్రజలే మీకు బుద్ధి చెపుతారు. ఆరోజు తమరు చూడబోతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- మళ్లీ అయన ఏదో కక్ష అంటున్నారు మాకు అలాంటి కక్షలు మళ్లీ ఒక సారి లేవని చెపుతున్నాను. ఏదైనా ఉంటే ఈ నాలుగు గోడల మధ్య మట్లాడుకోవడం తప్ప బయటకు పోయిన తరువాత నా బుర్రలో ఉండవని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఇంకా సమర సింహారెడ్డి గారు రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ గారు ఏమన్నా డెవలప్‌మెంట్ కోసం 50 లక్షల రూపాయలు ఎం.ఎల్.ఏ. గారి నియోజకవర్గానికి ఇచ్చారు. వాటర్ సప్లై కోసం 19 కోట్ల రూపాయలు ఇచ్చారు. అవి ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలి. ఎందుకంటే ఆ నియోజకవర్గంలో ఎక్కడా ఖర్చు పెట్టలేదు. ఆ డబ్బు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలి

ఉన్నారు కాబట్టి వారు ఏమీ అనలేదు. ఇంకా ఎవరైనా ఉంటే వారు కూడా ఏమీ అనరు. ఎందుకంటే వారు కూడా ఆ పార్టీ వారే కాబట్టి. ఇది ఎంత వరకు సమంజసం? ఇది ఎంత వరకు న్యాయం? ఇది ఎంత వరకు ధర్మం? ఇది ఎంత వరకు సబబు?

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

బోర్‌వెల్స్ ఇస్తున్నాము. ఎక్కడైతే అన్ సర్వ్‌డ్ ఏరియాస్, అప్ ల్యాండ్స్‌లో ఎక్కడ నీరు సరిగా చేరడం లేదో అక్కడ కూడా ట్యాంకర్స్ 151 నడుస్తున్నాయి, ఇంకా అదనంగా ట్యాంకర్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

హైదరాబాదు, సికింద్రాబాద్ గురించి ప్రామినెన్స్ క్రింద మట్లాడారు కృష్ణా నదీ జలాల గురించి మాట్లాడారు, దానిసంగతి మీకు చెప్పదలచుకొన్నాను. ఇది మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ డెవలప్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, వారు ఆగస్టు 1993లో క్లియరెన్స్ ఇచ్చారు, ప్లానింగ్ కమీషన్ సెప్టెంబర్ 1993లో క్లియరెన్స్ ఇచ్చారు, డిసెంబరు 1993లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ పోస్డ్ ది ప్రాజక్ట్ టు ది వరల్డ్ బ్యాంక్ ఫర్ పండింగ్ వారు వచ్చారు వారు కొన్ని సమాధానాలు మమ్ములను అడిగారు, ఏమంటే A study on availability of Water అడిగారు A Study of Quality on Water అడిగారు Sector strategy paper. అడిగారు. ఇవి ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు వారితో మేము సమాధానాలు పంపించుతాము అవి పంపించిన తరువాత 640 కోట్ల ఏదైతే ఉందో వరల్డ్ బ్యాంకు నుంచి సాంక్షన్ అవుతుంది. ఇప్పుడు వితల్‌రెడ్డిగారు పెద్దలు అడిగారు ఇంకా ఇతర పర్యలు ఏమంటే. అయ్యా, మీరు 10 కోట్లు, 15 కోట్లు, 20 కోట్ల బడ్జెటులో పెడితే ఏమౌతుంది.? ఎన్ని ఏళ్లలో కంప్లీట్ చేస్తారు అని బడ్జెటులో పెట్టింది పనులు పూర్తి చేయడానికి, ఎద్దైతే వాటర్ కొరకు పెట్టామో అది ప్రిలిమినరీ ఫండ్స్, ల్యాండ్ అక్విజేషన్స్ వాటికోసం. ప్రపంచ బ్యాంకు శాంక్షన్ యిప్పుడు 2, 3 మాసాలలో మాకు దొరకవచ్చు, గిరిజన వాటర్ ప్రాజెక్టును ఈ సంవత్సరం తప్పనిసరిగా మేము అమలు పెడతామని చెపుతున్నాను.

శ్రీ వి. జగపతి రావు:- అధ్యక్షా, గ్రామీణ మంచినీటి గూర్చి కేటాయింపులు చాలా తక్కువగా వున్నాయి. దాదాపు 23 వేల 24 వేల 25 వేల గ్రామాలు సమస్యాత్మకంగా వున్నవి, వాటికి 130 కోట్ల రూపాయలు, 150 కోట్ల రూపాయలు సరిపోతుందా? అందులోనూ యిందులో స్పిల్ ఓవర్ పని, కొత్తగా చేపట్టిన పనులు, పాతవి చెడిపోయిన వాటి రిపేర్స్ పనులు అన్నిటిమీద ఎంత శ్రద్ధ మాపితే కూడా అన్ని పనులకు 130 కోట్ల రూపాయలు 25 వేల గ్రామాల కార్యక్రమాలకు సరిపోతాయా? కనుక కనీసం యింకో 100 కోట్ల రూపాయలయినా బడ్జెట్‌లో వార్షికంగా కేటాయించాలి. రెండోది డ్రాట్. సీజనల్ కండిషన్స్ ఫేయిల్ అవడం మూలంగా మూడుమాసాల కొరకు రిలీఫ్ కోసం కనీసం 50 కోట్ల రూపాయలు కేటాయించి, బోర్స్ అవీ రిపేర్ చేయించాలి. సి.డి.ఆర్. ప్రోగ్రాం, యితర ప్రోగ్రామ్స్ క్రింద బెడ్జెట్ కేటాయింపులు జరిగాయి. వాటి మీద పనులు జరగడం లేదు. అది ఖర్చు కాకపోవడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేకపోవడం, జిల్లా పరిషత్ సిబ్బందికి యితర పనులు, కార్యక్రమాల చేత వాటర్ ప్రోగ్రాం పనులు ప్రత్యేకంగా

శ్రద్ధతో చేపట్టం లేదు. రిజర్వాయర్‌లు, ఓవర్ హెడ్ ట్యాంక్స్ లేకుండా, సోర్స్ లేక పనులు జరగడం లేదు, మేంటెనెన్స్ కోసం, మోటార్స్ కొనుగోలు, వస్తుసామాగ్రి కొనుగోలు, పైపులు కొనుగోలు కావలసిన సమయంలో నెలల తరబడి కొనుగోలు చేయకుండా వుండడంలో కార్యక్రమాల అమలు కుంటుపడుతున్నది. ఈ విషయమై మాకు వారి నుండి సరైన సమాధానం రాలేదు. ఈ విషయమై బడ్జెటు కేటాంపులు ఎక్కువ చేయవలసిందిగా కోరుతున్నాను. మీకు తెలుసు 8వ పంచవర్షప్రణాళికలో7వ పంచవర్ష ప్రణాళికలో పెట్టిన దానికి రెండితలు బెడ్జట్ పెట్టారు. దాదాపు 750 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయినా వార్షిక కేటాయింపు తక్కువ చేయబడింది. ఇక మునిసిపాలిటీల విషయానికి వస్తే, వారికి వుండే 112 మునిసిపాలిటీల మీద సామాన్యంగా వుండవలసిన దానికన్నా చాలా తక్కువ పెట్టారు. 13,14 లక్షల బడ్జెట్ పెట్టారు, ఇది చాలా సిగ్గుచేటు. కనీసం 112 మునిసిపాలిటీలలో పనిచేసే వారి జీతభత్యాలు యిచ్చే స్థోమత కూడా లేదు. వాళ్లకు స్కీముల కొరకు మార్చిను మనీ కూడా లేదు. అలాంటప్పుడు పాత స్కీములు ఎలా పూర్తి చేస్తారు? కొత్త స్కీములనేవిధంగా మొదలు పెడతారు? పాత స్కీముల రిపేరు ఎలా చేస్తారు? 58 మునిసిపాలిటీలలో వాటర్ సప్లయ్ పూర్తిగా ఫెయిల్ అయిపోయింది. ఈ 112 మునిసిపాలిటీల కొరకు దయచేసి మీరు అవసరమైన కేటాయింపులు చేయవలసిందిగా కోరుతున్నాను. కొరత కొరకు 6 కోట్ల రూపాయలు పెట్టారు. దానిని 30 కోట్ల రూపాయలుగా చేయవలసిందిగా కొరుతున్నాను. కరీంనగర్ పట్టణ పరిస్థితి. స్వయంగా వివరించాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. కనుక తప్పకుండా మేజర్ స్కీమ్స్ గూర్చి కాకపోయినా ఈ సమ్మర్‌లో రిలీఫ్ కోసం అయినా 50 లక్షల రూపాయలు యివ్వవలసిందిగానూ, సరైన క్లారిఫికేషను యివ్వవలసిందిగానూ తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం. నరసింహా రెడ్డి:– జగపతి రావుగారు అడిగిన ప్రశ్నకు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాగేశ్వర రావుగారూ వారు ప్రశ్నవేశారు. క్లారిఫై చేయనివ్వండి. Let him clarify.. Let us not disturb him..

శ్రీ వి. నాగేశ్వర రావు:– సమరసింహా రెడ్డిగారు 100 కోట్ల రూపాయలు తెచ్చారు. వారికి చాలా థ్యాంక్స్. మరి వాటిని అన్ గోయింగ్ స్కీమ్స్‌కు పెట్టి. Whether it is Chandrababu Naidu's scheme or Nageswara Rao's scheme or somebody else's scheme... అది పువ్వాడ నాగేశ్వర రావు స్కీముగానీ, చంద్రబాబునాయుడు స్కీముగానీ లేక ఎవరిదైనా కానీయండి. 100 కోట్ల రూపాయలు అన్‌గోయింగ్ స్కీమ్స్ మీద పెట్టమనండి.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తేసుకొని వచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాల లోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి·

శ్రీ ఎం· నరసింహా రెడ్డి:- జగపతి రావుగారు అడిగిన ప్రశ్నకు 6 కోట్ల రూపాయలు కాదు మునిసిపాలిటీలకు యిచ్చింది· ప్రభుత్వం మొదటి విడత రిలీజ్ చేసింది· 542 కోట్ల రూపాయలు· రెండవ విడత 1046 లను రిలీజ్ చేశాము· మొత్తం 1046 లక్షలు డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ క్రింద· దీనికి 2 కోట్ల రూపాయలు ఎక్స్ గ్రేషియా కూడా హైదరాబాదు కొరకు 90 లక్షలు, వెజిటేబుల్ మార్కెట్ కట్టడానికి రిలీజ్ చేశాము· దీనితోబాటు యిప్పుడు జగపతిరావు అడిగిన గత సంవత్సరం 11 కోట్ల రూపాయలు నుంచి ప్లాన్ ఫండ్స్ ఈ సంవత్సరం 19 కోట్ల రూపాయలకు పెంచాము· అయినా కానీ ప్లాన్ ఫండ్స్‌తో మన మొత్తం స్కీమ్స్ పూర్తికావు· ఇప్పుడు అన్ గోయింగ్ స్కీమ్స్ మాదగ్గర 17 వున్నాయి· 14 యింతవరకూ తీసుకున్నాము· ఈ సంవత్సరం ధర్మవరం, కరీంనగర్, వాటిలో ఇన్‌క్లూడ్ చేశాము· ప్లాన్ ఫండ్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి కొంత డబ్బు తీసుకు వస్తున్నాం· ఇంకా దీనితోబాటు మునిసిపల్ ఫండ్స్ సేకరించి అన్‌గోయింగ్ స్కీమ్స్ నడుపుతున్నాం· Schemes under finalisation, proposed to be concluded. అవి కూడా 7 స్కీమ్స్ తీసుకుంటున్నాము· ఇప్పుడు హూడా ప్రపోజల్స్ వాళ్ల హడ్కో వాళ్లతో లోను అసిస్టెన్స్‌తో దాదాపు ఈ సంవత్సరం 15 ప్రాంతాలకు, అంటే విజయనగరం, రాజమండ్రి, మచిలీపట్టణం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, కడప కర్నూలు, ఖమ్మం, పాల్వంచ, నిజామాబాద్, మంచిర్యాల జీరాల· ఈ స్కీమ్స్· యివన్నీ దాదాపు హడ్కో తో అగ్రిమెంటు కూడా కంప్లీటు చేసుకున్నాయి· ఇదిగాక 24 స్కీమ్స్ యింకా తీసుకుంటున్నాము· The following further 24 Municipalities' water supply schemes are proposed to be posted to HUDCO for financial assistance... ఇవన్నీ ప్లాన్ ఫండ్స్‌తో కాకుండా ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌తో ప్రతి సంవత్సరం 70, 80 కోట్ల రూపాయలు ఆర్యుమెంట్‌షన్ ప్రపోజల్స్ రెగ్యులర్ కానివ్వండి· కరీంనగరానికి యిప్పుడు· The following works are taken up at Karimnagar. తప్పనిసరిగా రిలీజ్ చేయడం జరుగుతుంది· ఇప్పుడు మన చీఫ్ మినిష్టరుగారు వచ్చినప్పుడు అక్కడ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ 4 రిజర్వాయర్స్ మరియు డిస్ట్రిబ్యూషన్ లైన్స్ కొరకు దాదాపు 10·29 కోట్ల రూపాయలు యివ్వడం· వారు ఫౌండేషను వేయడం జరిగింది·

(అంతరాయం)

రెండు కోట్ల రూపాయలు తప్పనిసరిగా ఖర్చు పెట్టడమూ, ఈ సంవత్సరం పనులు పూర్తి చేయడం జరుగుతుంది· ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌తో పనులు ఆగకుండా ప్రయత్నం చేస్తాము·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we want definite answer to certain things. First, there is inadequacy of drinking water and this fact has been accepted by everybody. What is the number of bore wells you are going to drill in each district of the State to supplement drinking water? Secondly, what is the action you have taken, because no action is visible in the field, to repair the existing bore wells which have gone defunct throughout the State? What is the concrete action you have taken? Thirdly, Central Schemes which has to be taken up in certain areas have not been taken up, for example Kuppam Constituency is there. Chittoor District was also an exampole where political vendetta seems to be over-riding the development, What is this Government clearly going to do, that is one thing. Then Sir, in urban areas, in a large number of municipalities, the human factor will come into existence. Water is there... population is there.., but supplying water to the population is concerned- Sir, my Vizianagaram Dist., for instance, is a very classical thing, where we have a capacity of 26 to 27 lakh gallons brought in daily, we are not even able to push in 6.00 lakh gallons. Not all municipalities are like that. What is this Government going to do to see that where optimuns are available, implementable, that will be implemented. Now Sir, I want a categorical assurance and lastly, my constituency also. This month 11th a Committee was formed there. Sir, in large number of constituencies even that committees were not formed, For some, odd reason, what we are saying is unpalatable to the Government. Therefore, our people are being penalised. This is unfair Sir. People should not be penalised on these types of scores Sir. This Government - what steps it is going to take, particularly, in Chittoor District in 5 constituencies. In Hindupur, even in Sri N.T. Rama Rao Garu' constituency, no Committee has been formed.

So, this is totally unfair, unfair to the people. What is this Government going to do to see that these constituency Development Committees are activised, as envisaged by the Government, or announced by the Government, so that it can solve the drinking water problem. Sir, I want a categorical assurance, otherwise, I want to walk out in protest.

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, శ్రీ జగపతిరావు ఒక అంశాన్ని ప్రస్తావించారు· ఈ యొక్క వర్కును ఎగ్జిక్యూషన్ విషయంలో తగు విధంగా ఇంజనీరింగు సిబ్బంది సక్రమంగా తొందరగా కంప్లీట్ చేయడానికి ఉన్న లోపాలు సరిచేయాలి దానికి కొంత మార్పు అవసరం ఉంది· మెకానిక్ ఇస్యూ వారు ప్రస్తావించారు· During the course of the review...ఏవిధంగా నెల, నెల, రెవ్యూ చేసుకొంటున్నామో, Sir, we are going to change the structure of the Engineering Wing. A separate committee will be constituted to deal with this Drinking Water Problem. This Committee will be headed bu a Chief Engineer. ఎటువంటి ప్రాబ్లమ్స్ ఏమీ ఉన్నా గెట్ ఓవర్ ఏవిధంగా కాపాడడానికి తీసుకొంటాము·Any way the Chief Engineer will be there to regulate and also to give him suitable directions wherever it is necessary. రెండవ అంశం అశోక్‌గారు ప్రస్తావించారు నెండరు ఆప్ బోరు వెల్సు ఎన్నీ డ్రిల్ చేస్తారో చెప్పండి అని అడిగారు· ఎన్ని బోరు వెల్సు డ్రిల్ చేస్తారో నేను ఎట్లా చెప్పగలను· ఎందుకంటే ఏ జీల్లాలో ఎంత అవశ్యకత ఉందో ఎక్కడెక్కడ ఏ పరిస్థితి ఉందో ఎప్పటికప్పుడు ఫిగర్ వేరియేషన్ అవుతుపోతుంది· దానిని దృష్టిలో ఉంచుకొని నీడ బేసేడు జీల్లా కలక్టరుకు ఇంతవరకు అధికారం ఇవ్వడం జరిగింది· దానికి కావలసినటువంటి నిధుల విషయంలోపల· The Government already issued instructions to the district administration, not to hesitate for sanction of any required amount for meeting the scarcity situation. ప్రిస్క్రైబ్‌డ్‌గా ఇన్ని బోరువెల్సు చెప్పడం అది అయ్యే పనికాదు· It i difficult. One thing, I share his feelings. Where there is scarcity of drinking Water problem that will be tackled with. For that there no question of any scarcity of money. ఇది వరకే చెప్పాను నెంబరు ఆఫ్ స్కీమ్స్ క్రింద పద్ధతిలో ఎడ్జస్టు చేసుకోవాలి· ఆ ఇస్యూ కూడా చెప్పాను కాబట్టి ఎర్నెస్ట్ కాదు· జీల్లా యంత్రాగం సమోక్ష స్వదించినటువంటి పరిస్థితి ఏదైనా ఉంటే, You write, definitely I will write to the

concerned district administration as well as give instructions to the concerned to see that the problems is solved.వారు నియోజకవర్గం డెవలప్‌మెంటు కమిటీల విషయంలో పొలిటికల్ వెండెట్టా అని చెప్పి అన్నారు. Ashok knows very well that I am a person who do not nurse any political vendatta. He knows it very well. But probably...

(Interrupted by Telugudesam Party Members)

Sri P. Ashoka Gajapathi Raju:- Constitute a Committee..

Sri D.K. Samarasimha Reddy:- Why should there be a Committee for it. The point is constituting a Committee. For that you want anotner Committee. What is this? Sir, my friend has not followed what I said. Here the point is to constitute a Constituency Development Committee. My friend wants another Committee t be constituted. Why?

My answer is already there. I had called for some more particulars. Sir I had called for...

(Interruptions)

We have to function as per certain stipulated norms. For that I require some particulars. The file has not come to me. I had asked for further particulars. The moment I got the particulars whatever is to be done will be done. దానితో బాటు కుప్పం నియోజకవర్గం గురించి ప్రస్తావించారు కుప్పం నియోజకవర్గంలో స్పెసిఫిక్‌గా స్కీమ్స్ ప్లానింగు బోర్డు లోపల అక్కడ ప్రస్తావించారు. ప్లానింగు బోర్డు ఛెర్మన్‌గా I had given my ruling already. But that ruling will not bind this House. I also agree with you. You have every right to raise it here. ప్రధానంగా ఈ స్కీమ్స్ ఏవి అయితే ఉన్నాయో మేము ఎక్కడా కూడా ఎవరి మీద పొలిటికల్ వెండిట్టా లేదు ప్రజల మీద ఎట్టి పరిస్థితులలోnose are the people who are going to throw you out tomorrow. That is the reason why you are not going to people. We are prepared

to do it. You have no face to go to them. That is the reason why you want to take alibi under the score. Though you will not succeed in this alibi... స్కీమ్స్ విషయంలో నేను చెప్పాను· మళ్ళా ఫర్దర్‌గా చూసిన డబ్బులు విషయంలో ఏదన్నా ఎడ్జస్టు చేసే దానికి చూడమని అన్నారు· తప్పకుండా ఎగ్జామ్స్ చేస్తాము· నేను అట్లాగే వోర్స్ లీడర్సుతో మీటింగ్ కన్వీన్ చేస్తున్నానని మనవి చేస్తున్నాను వోర్స్ లీడర్సు మీటింగు విషయంలో వాళ్లకి సంబంధించి నటువంటి విషయాలకు ఇంకా ఏమైనా ఉంటే అక్కడ చర్చించాము· రెస్పక్టివ్ పార్టీలు మొత్తం విషయాలను అక్కడ తప్పకుండా పరిష్కరిద్దాము· ఒక పద్ధతిలో సానుకూల వాతావరణంలో తప్పకుండా చర్యలు తీసుకోందాము· జగపతిరావుగారు అడిగినటువంటి విషయాలను కరీంనగర్ జిల్లాలో ప్రత్యేకంగా ఈ సంవత్సరం 100 కోట్ల రూపాయలు ప్రాజెక్టు క్రింద 75 గ్రామాలు 6 యూమ్‌లెట్సు మొత్తం 81, దానికి 13,06,25,000 రూపాయలతో ఈ సంవత్సరం స్కీమ్స్ టేక్ అప్ చేస్తున్నాము· ఈ సందర్భంగా మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను·

మ· శ్రీ టి· వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, కాన్‌స్టిట్యూయన్సీస్ డెవలప్‌మెంటు కమిటీల
2·20 విషయంలో ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఎనౌన్సు చేసారు· రెండవసారి కూడా చెప్పారు· అన్ని జిల్లాలు పూర్తిచేసి ఆ ఒక్క జిల్లాకు వేయకపోవడం ఏమి న్యాయం? అది చెప్పండి·

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి:- నేను మనవిచేసాను· The file has come to me.. I had called for certain further particulars about the members. అది వచ్చిన తరువాత తప్పకుండా ఏది చేయాలో అది చేస్తాము· It will be done.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మీరు నామీద కోపంతో 5 కమిటీలు వేయకుండా ఉండటం కరెక్టు కాదు· కనీసం ఆ 4 అయినా వేయండి ముందు· నేను వారిని టాకిల్ చేసుకుంటాను· నేను ఫేస్ చేస్తాను·

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి:- నేను మర్యాదగా ఐదుకు 5 వేస్తానని చెబుతూ ఉంటే నాలుగు వేయండి, నాది అవసరం లేదని అంటే నేను ఏమి చెప్పలేను· అందరిని కాదని తనోక్కడే స్కీములు పెట్టుకున్నపుడు పాపం వారెవరూ గుర్తుకు రాలేదు· నేను ఏమీ అనుకోలేదు· వారి విజ్ఞతకె వదిలివేస్తున్నాను· అంతకన్నా ఎక్కువ చెప్పడం లేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- నా విషయం నేను తేల్చుకుంటాను·

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మినిస్టరుగారు వారు. అక్కడ ప్రతిపక్ష పార్టీలవారి కాన్‌స్టిట్యూయన్సీలలో డెవలప్‌మెంటు కమిటీలు వేయని కారణం ఏమిటి? ఎందుకు వేయలేదు. ఇప్పటికైనా వేస్తామని అంటున్నారు. ఆ డబ్బు డ్రింకింగు వాటరుకు ఉపయోగపడే అవకాశం ఉంది కదా. అది పక్షపాతం అవునా, కాదా? మీరు ప్రజాస్వామ్యాన్ని నమ్మేవారు. మీకు ప్రజాస్వామ్యంమీద విశ్వాసం ఉంటే మీరు ఇంతవరకు ఎందుకు వేయలేదు? ఎప్పుడు వేస్తారు? ఎప్పుడు ఆదేశాలు ఇస్తారు? ఆ డబ్బు ఎప్పుడు ఖర్చు చేస్తారు?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, కాలం, ముహూర్తం, లఘ్నం నేను ఇప్పుడయితే చెప్పలేను కాని వీల్లైనంత త్వరలో ఈ విషయం లోపల నేను అడిగిన పర్టిక్యులర్ సభ్యుల గురించి జిల్లా యంత్రాంగం నుంచి వచ్చిన తక్షణమే ఏ నిర్ణయం తీసుకోవాలో ఆ నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I want to register my protest.

Chairman:- Let him complete.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we want to protest on behalf of the Party.

Chairman:- You have a right to protest. You have got every right to protest. But వాళ్ళు చెప్పినది విన్నతరువాత వాక్‌అవుట్ చేసి. You can walk out.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I have to walk out. I have not yet received an answer from the Municipal Administration Minister also.

Sri M. Narasimha Reddy:- Before listening to my reply, you want to protest. You have asked me one question...

Sri P. Ashoka Gajapathi Raju:- Yes, I had asked you a question, but you are not answering to that. What do I do?

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావచ్చిన విషయం:- హైదరాబాదు - సికింద్రాబాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొనియున్న మంచినీటి కొరతను గూర్చి.

Sri M. Narasimha Reddy:- No, No, you are not allowing me to answer....

Sri P. Ashoka Gajapathi Raju:- Ok, you answer, then I will protest.

(Interruptions)

Chairman:- Let the doctor complete, first. Ravindranath Reddy Garu....

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ ہم بھی بات نہیں کرنے تھے ہمکو بھی پوچھنے کا حق حاصل ہے۔

مسٹر چیرمن:۔ آپ کو بھی پوچھنے کیلئے وقت دونگا۔

డాక్టరు ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, ఈ సప్లిమెంటరీస్ వన్ వే డిబేట్ క్రింద మారుతున్నది. ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క సప్లిమెంటరీ ఇచ్చిన తరువాత మీరు ఎవరికి కావాలని అంటే వారికి నంబరు ఆఫ్ సప్లిమెంటరీస్ ఇవ్వవచ్చు. పంచాయతీ రాజ్ మినిస్టరుగారు మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినవారు. ముందు ప్రత్యేక అభిమానం చూపిస్తారని అనుకున్నాము కాని చూపించలేదు. వారికి కొన్ని విషయాలు చక్కగా తెలుసు. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా, తుంగభద్ర మధ్య నా నియోజక వర్గం, వారి నియోజక వర్గం ఉంది. అక్కడ బ్లాక్ సాయిలు ఉంది. క్రింద షీట్ రాక్ ఉంది. ఎంత లోతు బోరు వేసినా గ్యారంటు వాటరు లేదు. ఏదైతే మీద వాటరు ఉందో అది సూపర్‌ఫిషియల్ వాటరు. ఎక్కడైనా పొరపాటున బోరు పడితే అక్కడ బ్లాకిష్ వాటరు వస్తుంది. ఈమధ్య కెమికల్ ఎనాలసిస్ చేస్తే మొత్తం ఫ్లోరైడ్ కంటెంటు వచ్చింది. అక్కడ సోర్సెస్ ఉన్నాయి. తుంగభద్ర ఉంది, కృష్ణా ఉంది. అక్కడ నుంచి కాంప్రెహెన్సీస్ వాటరు స్కీమ్స్ తీసుకొనడానికి, దానిని నిర్మాణం చేయడానికి అవకాశం ఉంది. ఎస్టిమేట్సు వచ్చాయి అన్నీ వచ్చాయి. వాటిని ఏమైనా స్పెషల్ ఫండ్సులో తీసుకొనడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారా? రెండవది - ఈ కాన్స్టిట్యుయన్సీ డివలప్‌మెంటు కమిటీల ఫండ్సు ఏవైతే ఉన్నాయో అవి మార్చి 31 లోగా ఖర్చు చేయాలి. మీరు ఇంకొక ఒకటి, రెండు మాసాలు ఎక్స్టెన్షను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఎప్పుడో కాన్స్టిట్యూట్ అయిన కొన్ని కమిటీలలో ఇంతవరకు డబ్బు ఖర్చు కాని పరిస్థితి ఉంది. సంవత్సరం తరువాత ఇంకా

నిధులు మిగిలిపోయే పరిస్థితి ఉంది. కొన్ని కమిటీలు ఇప్పటికి కూడా చేయకపోతే వారు ఎప్పటికి ఖర్చు చేయాలి. ఎప్పటికి ఎస్టిమేట్సు చేయాలి, ఎప్పటికి ప్రపోజల్సు పంపించాలి, ఎప్పటికి పనులు ఎగ్జిక్యూట్ చేయాలి. ఈ అసెంబ్లీ ముగిసేలోపల కాన్స్టిట్యుయన్సీ డెవలప్ మెంటు కమిటీలు వేస్తారా? ఇంకొక ముఖ్యమైన విషయం ఉంది. ఎ.సి. పైపులు, పి.వి.సి. పైపులు అని రెండు రకాలు ఉన్నాయి. ఎ.సి పైపులకు మీరు ఆర్డరు ఇచ్చి వారు సప్లయి చేసే లోపల వారు ఇంకొకరికి ఇచ్చి వేస్తున్నారు. నాశిరకం సప్లయి చేస్తున్నారు. వీటితో పని ప్రారంభించిన తరువాత అది పూర్తి కావడానికి ఎక్కువ టైము పడుతున్నది. పి.వి.సి. పైపులు అయితే వెంటనే పూర్తి అవుతున్నాయి. అటువంటప్పుడు మీరు ఎందుకు పి.వి.సి. పైపులకు పోవడం లేదు? అవి డ్యూరబుల్‌గా ఉన్నాయి. అందుచే నేను మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఎ.సి. పైపులకు బదులు పి.వి.సి పైపులు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, ఈ పైపుల విషయంలో నేను మనవి చేస్తున్నాను. There is no objection to use any type pipes either PVC or RCC or ACC. అని నేను గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను. Already such instructions were issued... అని కూడా గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను. వారు ప్రధానంగా వారి ప్రక్కన ఉన్న నా నియోజక వర్గం గురించి, వారి నియోజక వర్గం గురించి ప్రస్తావించారు. తప్పకుండా వారు ఇచ్చిన సూచనను దృష్టిలో ఉంచుకుంటాను. కాన్సిట్యుయన్సీ డెవలప్‌మెంటు కమిటీల విషయంలో వారు చెప్పారు. నేను ఇదివరకే చెప్పాను. తప్పకుండా వారు ఇచ్చిన సలహాలను నేను పరిగణనలోకి తీసుకుంటానని మనవిచేస్తున్నాను. 100 కోట్ల స్కీములో మహాబూబ్‌నగర్ జిల్లాలో 10 కోట్ల 23 లక్షల 95 వేల అంటే 10 కోట్ల 24 లక్షల రూపాయల ఖర్చుతో 68 గ్రామాలకు తీసుకునే కార్యక్రమం కూడా ఈ సంవత్సరం చెపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I wish to register my protest.

شری ڈی کے سمر سمہا ریڈی :۔ میرے قابل دوست جو سوال پوچھے ہیں اسکی نسبت میں یہ عرض کرنا چاہتا ہوں کہ ۹۷ گاؤں جو ابراہیم پٹنم کے علاقے میں ہیں وہاں پر ۳ کروڑ ۷۷ لاکھ روپئے سے کام شروع کئے ہیں۔
شری ابراہیم بن عبداللہ مسقطی :۔ ابراہیم پٹنم نہیں۔۔۔۔
شری ڈی کے سمر سمہا ریڈی :۔ کامپرو شیو اسکیم کے تحت یہ کام چل رہا ہے۔

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొ వచ్చిన విషయం: హైదరాబాదు – సికింద్ బాద్ జంట నగరాలతో సహా పట్టణ ప్రాంత లోను, గ్రామీణ ప్రాంతాలలోను నెలకొని యున్న మంచినీటి కొరతను గూర్చి.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి :– రంగారెడ్డి లో ప్రత్యేకత వకార్ ఆబాద్ చేవెళ్ళలో తెలుగుదేశం కే ఎం పి ఎల్ ఎల్ ఏ లు వారి కే ఎం పి సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ సాహెబ్ ఉన్నారు. ఈ ప్రాంతాలలో నీటి కొరత చాలా ఉంది.

శ్రీ డి. సమర సింహా రెడ్డి :– ఇబ్రాహీం పట్నం లో సి పి ఐ కే ఎం పి ఎల్ ఏ లు ఉన్నారు.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి :– సి పి ఐ తో మీ కు ఏ విధమైన సంబంధాలు ఉన్నాయో మాకు తెలియదు. తెలుగుదేశం మరియు కాంగ్రెస్ వారి దుష్మనీ లో మేము చాలా ఇబ్బందులు పడుతున్నాము. వకార్ ఆబాద్ లో ముస్లిం జనాభా ఎక్కువ. ఈ ప్రాంతాలలో త్రాగు నీటి కొరత చాలా ఉంది. ఈ కారణం వల్ల ఇక్కడి ప్రజలు తెలుగుదేశం మరియు కాంగ్రెస్ వారి దుష్మనీ లో చిక్కుకున్నారు.

శ్రీ డి. సమర సింహా రెడ్డి :– మేము ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి :– హైదరాబాదు నగరానికి రెండు వందల కోట్ల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ నగరానికి ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలి. ఈ నగరానికి ఇచ్చే నిధులలో కొంత భాగాన్ని వకార్ ఆబాద్ ప్రాంతానికి ఇవ్వాలి.

శ్రీ డి. సమర సింహా రెడ్డి :– మేము ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి :– హైదరాబాదు నగరానికి త్రాగు నీటి కొరకు రెండు వందల కోట్ల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ నగరానికి ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలి. ఈ నగరానికి ఇచ్చే నిధులలో కొంత భాగాన్ని వకార్ ఆబాద్ ప్రాంతానికి ఇవ్వాలి.

శ్రీ డి. సమర సింహా రెడ్డి :– మేము ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

Chairman:- The House is adjourned to meet again at 8.30 a.m. on 23-03-1994.

(The House is adjourned at 2.33 p.m., on 22-03-1994 to meet again on 23-03-1994 at 8.30 a.m.)

—S—X—